తాంత్రికశక్తి - సాధన

సిద్ధులు, యోగులు సాధించిన తాంత్రిక శక్తి సాధనలు

శ్రీ చిదానంద యోగి

తాంత్రిక శక్తి

తంత్ర సాధన హిందువులు, బౌద్ధులు, జైనులు చేసేవారు. ఆత్మ పరమాత్మల కలయికే తాంత్రికశక్తికి మూలము. పురుషుడు శివుని, సృష్టికర్త ప్రతినిధిగా, స్త్రీని ప్రకృతిగా అభివర్ణిస్తారు. ఇందులో నిగ్రహశక్తి, ఆత్మ పరిశుద్ధం, క్రమశిక్షణ, విశ్వాసము, అలవరచుకోడానికి మంచితనము, విశాల భావము, ఉదారత్వము, సంతోషము, సాధించడము తాంత్రికశక్తిలో ముఖ్యాంశాలు.

స్త్రీ శక్తి స్వరూపిణి, లక్ష్యానికి గురి. ఆమే స్వర్గం. ఆమెను సంతృప్తిపరిస్తే ప్రపంచమంతటా సంతృప్తి చెందినట్లే అని తంత్ర మంత్రం చెబుతుంది. నగ్నంగా ఆభరణాలు ధరించి ఘల్లుఘల్లుమనే గజ్జెలు ధరించి సుగంధ పరిమళ ద్రవ్యాలు రాసుకుని కన్నెపిల్లలు వర్తులాకారంలో తిరుగుతూ నృత్యం చేస్తారు. తొడలు, పిరుదులను కదిలిస్తూ అమ్మాయిలు నృత్యం చేస్తూంటే తంత్రోపాసకులు యోని పూజా, కుంకుమార్చన చేస్తారు.

కుంకుమతో యోని భాగం నుంచి శక్తి రేఖను గీస్తారు. ఉదారంగు వెలుతురు మాత్రమే వుంటుంది. గురువు మంత్రాలు చదువుతూ వుంటాడు. వంగి కన్నెపిల్ల యోనిని గౌరవప్రదంగా గురువు చుంబిస్తాడు. మిగతా పురుషులందరూ కూడా గురువు ననుసరిస్తారు. మంత్రోచ్చారణ జరుగుతూండగా కన్నెపిల్లను కౌగిలించుకుంటారు. స్త్రీని కామరూపిణిగా గాక శక్తి స్వరూపిణిగా ఈ సాధకులు గౌరవిస్తారు. భైరవి, తారా, కాళీ రూపాలుగా స్త్రీలను మంత్రాలు అభివర్ణిస్తాయి.

ఈ విధంగా సాధన చేయడం ద్వారా మానసికంగానూ, హృదయ పూర్వకంగా నిగ్రహశక్తిని అలవరించుకోవడం జరుగుతుంది. అదే తంత్రశక్తికి మూలము. ముఖ్యముగా సరైన స్త్రీ భాగస్వామి కావాలి. కామాన్ని త్యజించి నిగ్రహించుకోగల శక్తిని అలవరచుకోవాలి. మనిషి శరీరంలో మంచిచెడు శక్తులు ఇమిడి ఉన్నాయి. ఈ శక్తులను సాధించడము, ప్రయోగించడము ప్రార్థన ద్వారా యోగవిద్య ద్వారా సాధించవచ్చు.

చక్రపూజ అనే సాధనలో స్త్రీ చక్ర, భైరవిచక్ర, కళాచక్ర, సిద్ధచక్ర, శ్రీకారచక్ర అనే పూజలు వున్నాయి. ఇందులో తేలికయినది చక్రపూజ. సమాన సంఖ్యలో స్త్రీ పురుషులు రాత్రి 12 గంటల వేళ గురువుగారి ముందు నాట్యం చేయడం, పూజ చేయడంతో ప్రారంభమవుతుంది. చక్రపూజ స్మశానంలో కూడా చేయవలసివస్తుంది ! శవాన్ని లేపి విశేషాలు, రహస్యాలు రాబట్టడం కోసం ఈ విధంగా చేస్తారు. కొంతమంది గురువులు ఎముకలను హారంగా వేసుకుని ఆసనాలు వేస్తారు. ఎముకల గూళ్ళతో సంభోగాన్ని కూడా చేస్తారు. ఇందులో పంచముండి అనే సాధనలో అయిదు పుర్రెలు కావాలి. మిగతా పూజలలో కూడా స్త్రీని శక్తి స్వరూపిణిగా భావిస్తారు. స్త్రీ లేనిదే పురుషుని శక్తి పనిచేయదని కాళికా శక్తి అపూర్వమయినదని మనదేశంలో చాలామంది నమ్ముతారు. అందుచేతే స్త్రీతో కలిస్తేకాని పురుషుడు పూర్ణత్వాన్ని పొందలేడు.

మంచికయినా, చెడుకయినా యోని, లింగము ప్రముఖ పాత్ర వహిస్తుందని తంత్రలో

చెబుతారు. కాళీశక్తిమాతగా ప్రేమ స్వరూపిణిగా భక్తునికి వరప్రసాదినిగా వుంటుంది. అందుకే పవిత్రమయిన కన్నెను పూజార్థంగా చేశారు. ఇక్కడ కామానికి, వుద్రేక సుఖాలకు తావులేదు. యోనిపూజలో నైవేద్యాలు కూడా యోని రూపంలోనే వుంటాయి. నైవేద్యము పెట్టిన ప్రసాదం పూజ తరువాత అందరికీ పంచిపెట్టబడుతుంది. ఈ పూజ జరుగుతున్నంతసేపూ స్త్రీ అందమును, గ్రంథులు చైతన్యవంతంగా వుండడంకోసం ఊదారంగు వెలుతురును ఏర్పాటు చేస్తారు. ఈ వెలుతురు స్త్రీ పురుషులలో విద్యుతు అయస్కాంత కిరణాలను సృష్టిస్తాయట.

పురుషులు పూజానంతరం నృత్యం చేస్తారు. ఈ పూజలో పాల్గొనడానికి భార్యను, దేవదాసీలను కూడా వాడుకోవచ్చు. తంత్ర సాధనలో అనుభవం వున్న వ్యభిచారులను కూడా ఈ పూజలో వాడవచ్చు. దేవదాసీలు దత్త, విక్రిత, భక్త, హ్రిత, అలంకార అయిదు రకాలు. ఇందులో అలంకార అనే తెగకు చెందిన దేవదాసి తాంత్రికాయోగం నాట్యం బాగా తెలిసింది. అవిడనే భైరవి అని కూడా అంటారు. పురుషుడు శివుడుగానూ, స్త్రీ మహాకాళిగానూ నాట్యం చేస్తారు.

కొన్ని సందర్భాలలో కన్నెపిల్లను తెచ్చి మంత్రోచ్చారణతో ఆ కన్నెపిల్లకు పురుష సుఖాన్నిచ్చి పూజిస్తారు. వీర్యాన్ని కొంతమంది తాగుతారు. పూజ చేయడానికి చంద్రుడు కనిపించని రోజు కావాలి. అయిదు, ఎనిమిది, పదిహేనవరోజు పూజ చేయవచ్చు. యోని పూజనే స్త్రీ పూజ, చక్రపూజ అని పిలుస్తారు. పూజకు ముందే సుగంధ పరిమళ ద్రవ్యాలు పూసుకుని వుంటారు. ఇవి లైంగిక చైతన్యాన్ని కలిగించేవి.

ఉద్రేకము, నిగ్రహము అలవరచుకోడానికి ఈ పూజ చేస్తారు. ఈ విధంగా చేయడం వల్ల మానసికంగా స్త్రీ పురుషులిద్దరూ పవిత్రులౌతారు. స్త్రీ నిలుచుని వుండగా పురుషుడు సాష్టాంగ ప్రణామం చేస్తాడు. ఇక్కడ సిగ్గు, బిడియము, అసహ్యమునకు తావులేదు. నమస్కరించిన తరువాత స్పర్శిస్తాడు. సన్నిహితంగా వుంటాడు. కాని కామోద్రేకము కాని, రతికి కాని స్థానం లేదు. ఆ విధంగా నిగ్రహించుకోలేకపోతే మరల మంత్రాలు చెప్పి సాధన చేస్తారు.

బహిష్టు కాలంలో స్త్రీ ఎక్కువగా శక్తి కలిగి వుంటుందని అందుచేత ఆ కాలంలో కూడా పూజ చెయ్యవచ్చు అన్నారు. బుతురక్తము బలమయినదే కాక, చైతన్య వంతమయినది. ఆరక్తంలో శక్తి ఉంటుందని వైద్యశాస్త్రం కూడా ఒప్పుకుంది. పూజ సందర్భంలో వీర్యం వెలువడితే ఎర్రటి బుతురక్తం, తెల్లటి వీర్యం కలయిక చాలా గొప్పది. తంత్రం సాధనలో శరీరంలో వున్న శక్తిని ఉపయోగించుకోడానికి అవకాశం వుంది. ఎక్కడి నుంచో శక్తి వచ్చిపడుతుందని ఈ సాధకులు నమ్మరు. ఆసనాల ద్వారా, కదలికల ద్వారా నిగ్రహశక్తి ద్వారా, మానసిక శక్తి ద్వారా, మనిషి తన శక్తిని బహిర్గతం చేసుకోగల్గుతాడు. సాధనలో ఎటువంటి చెడు కార్యాలకు అవకాశంలేదు. మంత్రాలతో, జపాలతో శుద్ధి చేసుకోవాలి.

వాచిక (వినబడేటట్టు) పుపంగస (పెదిమల కదిలికలు కనబడతాయే కాని శబ్దం

వినబడదు) మానసిక (మనస్సులో జపించడం) ఈ మూడు రకాల పద్ధతులలో దేనినయినా అనుసరించవచ్చు.

ఇదికాక "న్యాస" విధానంలో ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూస్తూ మంత్రాలు చదువుతూ శరీరంలో చైతన్యవంతమయిన భాగాన్ని ముట్టుకోవడం, కళ్ళకు మర్మాంగాలకు చైతన్యానికి సంబంధం వుందని, నాసికా పుటాలనుంచి గుదం వరకు చూపుద్వారా చైతన్యం కలిగిస్తుందని తంత్ర ప్రభోదిస్తుంది. నోరు పెదవులుకూడా చైతన్య మయినవే.

న్యాసా సాధనలో తేనె, పన్నీరు, నెయ్యి మొధలయినవి శరీర భాగాలమీద చిలకరిస్తారు. గట్టిగా మంత్రాలు చదువుతా వేయిసార్లు జపం చేస్తారు. ఈ విధంగా ఒక తన్మయత్వ సాధన సాధిస్తారు. పరస్పరం చందనం కుంకుమలతో శరీరంమీద గుర్తులు వేసుకుంటారు. మంత్రోచ్ఛారణ సందర్భంలో బీజమంత్రం చెబుతున్నప్పుడు సర్ప నృత్యం చేస్తారు.

పురుషుని శివుడుగాను, స్త్రీని దేవిగాను జపిస్తారు. కొన్ని సందర్భాలలో తంత్రశక్తిని శత్రువులమీద ప్రయోగంగాను చెడుపనులు, స్వార్ధానికి కూడా వినియోగిస్తారు. ఈ విధంగా చేయడము దుష్ఫలితాలను దారి తీస్తుంది.

మొదటి రోజుల్లో తంత్రసాధనలో కామవాంఛలవల్ల కొందరు సాధనను సాగించలేరు. సాధన పరిపక్వస్థితికి రాకముందే ప్రయోగించడం వల్ల అనేక దుష్టపరిణామాలకు దారితీస్తుంది. కొందరు సుగంధ పరిమళ ద్రవ్యాలకు బదులు మేక, కోడి, పిల్లి, పావురము రక్తములను శరీరానికి పులుముకుంటారు. ఈ రక్తాన్ని స్త్రీ, పురుషులిద్దరూ రాసుకొని నాట్యం చేస్తారు. ఇది కూడా తప్పే.

పురుషులు స్త్రీల అవయవాలను పెదిమలతో చుంబిస్తారు. శ్లోకాలు పూజామంత్రాలు పఠిస్తారు. అందరూ కలిసి నాట్యం చేస్తున్నప్పుడు బిగ్గరగా మంత్రోచ్ఛారణ చేస్తారు. ఈ శక్తిని సమాజక్షేమానికి వినియోగించడము కోసమే సాధనచేస్తే మానసిక శక్తిని, శాంతిని సాధించవచ్చు.

తంత్రసాధనలో తొలి లక్ష్యం చేరినట్టు గుర్తు స్త్రీ, పురుషులు నిగ్రహశక్తితో ఉద్రిక్తస్థాయిలో గంటల తరబడి నిలపగలగడం. కాళిక అనగా నల్లరంగు శరీరం కలది. శివుడు చిహ్నం తెలుపు. ఈ రెండింటి సమ్మేళనము శక్తి ఉత్పత్తికి కారణం.

దేవీ దుర్గశక్తి వాడుకోవలసి వచ్చినప్పుడు దున్నపోతునుకాని, పశువునుగాని బలి ఇచ్చేవారు. దానికి బదులు ఈ జంతువులను శక్తిమాతకు అర్పిస్తే చాలని పండితులు సూత్రీకరించారు.

కాళికాదేవి మంచీ చెడు కూడా చూస్తుంది. భవానీదేవిగా బలికోరుతుంది. దుర్గాదేవి పవిత్రంగా వున్నవారి ప్రార్ధనను తప్పనిసరిగా ఆలకిస్తుంది. ఆగమశాస్త్రం ప్రకారం స్త్రీ పురుషులు సమానులే. వ్యభిచారిణియయినా, మర్యాదగల స్త్రీయయినా శక్తి స్వరూపిణిగానే గుర్తించబడుతుంది. స్త్రీని అవమానిస్తే అది నేరం. కాళికా ప్రార్థన పదహారు రోజులు చేయాలి.

నేను కాళికకు చెందినవాణ్ణి. ఆమెతో కలిసిపోతాను. నేనేమయినా పాపాలు చేసివుంటే ఆమె వాటిని ప్రక్షాళనం చేస్తుంది అని విశ్వసిస్తూ కాళికోపాసన చేయాలి. సూర్యోదయ అస్తమయ సమయల్లో కనీసం ఒక గంట పూజ చేయాలి. ఈ పూజ చేయడానికి పైన చెప్పిన విధంగా ఒక స్త్రీని నగ్నంగా నిలుచోబెట్టి ఆమెచేత మంత్రాలు నేర్చుకోవాలి. పూజ చేసేవాడి శరీరంమీత గోచీ తప్ప ఏమీ వుండరాదు. పూజ సమయంలో ఉద్రిక్తత పొందడం ఆవేశపడడం పూర్తిగా తగ్గాలి. ఈ విధంగా ఆరు ఏడు నెలలు సాధన చేసిన తరువాత ఆ స్త్రీ సాయంతో చక్రపూజ చేయాలి. సక్రమంగా పూజ చేసినప్పుడు వచ్చే మార్పులు తేలికగా కనిపిస్తాయి. చిత్తశుద్ధిగా చేసినప్పుడు మూడు నెలలో అంతకంటే తక్కువ కాలంలోనూ సత్ఫలితాలు ఇచ్చును.

కాళికా తల్లి తన భక్తులను, దాసులను తప్పక కరుణిస్తుంది. నీ కరుణకు నిదర్శనం చూపించు అని ఓంకార నాదాన్ని చేయాలి. ప్రార్థన అంగీకరించినట్టు మనకు కొన్న సూచనలు కనిపిస్తాయి. మొదటి రోజుల్లో పిల్లులు పోట్లాడినట్లు కనిపించినా అవి ఎగురుతున్నట్లు కనిపించినా మంచిది కాదు. గుర్రము కుడి ఎడమ నడిస్తే శుభం. ఎడమ నుండి కుడికి నడిస్తే అశుభం. కలలో కాళిక కనబడితే అది శుభం.

ఈ విధంగా ఉపాసన ద్వారా కాళాకామాతకు అభిప్రాయలను అందచేయవచ్చు. ఉపాసకుడు మగవాడయితే స్త్రీలు అతని ఒళ్ళు రుద్ది స్నానం చేయించాలి. ఉపాసకురాలయితే గురుతుల్యుడయిన వ్యక్తిచేత ఆమెకు స్నానం చేయించాలి. స్నానం చేసేటప్పుడు కాళికే జీవితం, కాళికే మరణం సర్వస్వం ఆమేఅని జపించాలి. నాలుగు రోజుల తరువాత పసుపు ఎరుపురంగు ఝవులను ఉపాసకుడు స్వీకరించాలి. ఈ రెండు రంగులు కాళికాదేవికి ఇష్టం. ఇంతవరకు జరిగేక ఆ వ్యక్తి శరీరంపైన పన్నీరు సుగంధ పరిమళాలు చల్లి, అది దైవశక్తికి సోపానం, అప్పుడే చంపబడిన మేక, నల్లకోడి రక్తాలను ఒంటికి రాసుకుంటే చేతబడిలాంటి శక్తులు వస్తాయి.

ఈ స్థితిలో నగ్నంగా వున్న పడుచుపిల్లలు అతని చుట్టూ దగ్గరగా తిరుగుతారు. కామవాంఛకు లొంగిపోవద్దని గురువు హెచ్చరిస్తాడు. ఇక్కడ చలించకుండా వుంటే పలుచని తెల్లని లుంగీ కట్టుకోడానికి గురువు అందిస్తాడు.

సామాన్యంగా చక్రపూజ సామూహికంగా చెయ్యడము మంచిది. ఇది ఒక ఇంటిలోకాని దేవాలయములోకాని జరగాలి. యోని ఆకారంలో చిత్రీకరించి ఆ పరిధిలో పూజ చేయాలి. ఆ చిత్ర మధ్య భాగం మీత చూపు కేంద్రీకరించి చుట్టు సాధకులు కూర్చుంటారు. ఒక మగ, ఒక ఆడ ఈ విధంగా వరుసక్రమములో కూర్చోవాలి. భార్యలు కాని, కన్నెపిల్లలు కాని దొరకనప్పుడు దేవదాసినికాని, వ్యభిచారిణిని కాని తెచ్చుకోవచ్చు.

మరొకరి భార్య అంగీకరించే పక్షంలో తెచ్చుకోవచ్చు. ఒక్కొక్కప్పుడు అందుబాటులో వున్న స్త్రీతో ఈ చక్రపూజ చేస్తారు. ఒక బంగారు కుండలో కాళిక బంగారు విగ్రహాన్ని పెడతారు. దానినే మనం బంగారు కలశం అనవచ్చు. ఈ కలశం యోని ఆకారంలో వుండాలి. స్వతంత్రం కావాలంటే వెండిపాత్ర, సంతోషానికి రాగిపాత్ర, ఆహారానికి స్టీలు

పాత్ర, ప్రేమకు స్పటిక పాత్ర, అధికారానికి రాతిపాత్ర, శత్రువుపై ప్రయోగము చేసినప్పుడుకూడ శారీరక శక్తికి ఇనుపపాత్ర వాడాలి.

ఈ లోహాలతో యోని ఆకారంలో చేయబడి లోహపాత్రలో కాళికా విగ్రహాన్ని పెట్టి కలశముగా దిద్ది, యోని ఆకారములో ఒక చక్రముగా గీచి, పైన చెప్పిన విధముగా స్త్రీ పురుషులు కూర్చుని జపం చేసేటప్పుడు సోమరసం లేదా మద్యము నైవేద్యముగా పెట్టాలి. ఈ పాత్ర గురువు ముందుపెట్టి జపం పూర్తి అయిన తరువాత గురువుగారి చేత్తో మధువునందరికీ అందిస్తాడు.

మధువు, మాంసము, చేప, అటుకులు లైంగిక అనుభవము చక్రపూజలో ముఖ్యము. పూజ తరువాత స్త్రీని శరీరమంతటా చుంబించి ఆలింగనము చేసుకోవాలి. ఇప్పుడు రతి జరుపగా పాపం కాజాలదు.

ఈ కార్యక్రమం పూర్తి అయిన తరువాత సాధకులందరూ ప్రమాణము తీసుకోవాలి.

మానవులందరినీ సమదృష్టితో చూస్తామని, గురువును గౌరవిస్తామని గురువుకు మాల ఇవ్వాలి. ప్రమాణం అయిన తరువాత పక్కనున్న స్త్రీ కలశములోని కాళికబొమ్మను అందిస్తుంది. ఆ బొమ్మను నఖశిఖ పర్యంతము ముద్దుపెట్టుకోవాలి. ఐదు పూరేకులను గురువు అందిస్తాడు. వాటిని కూడా భక్తితో ముద్దుపెట్టుకోవాలి.

ఆ సాయంత్రము పూజా సమయములో తన కుడిచేతిని గాయపరచుకొని ఆ రక్తాన్ని కాళిక ప్రతిమకు రాసి కొంత రక్తాన్ని త్రాగుతాడు. తిరిగి గజ్జలు కట్టుకున్న స్త్రీలు నాట్యం చేయుదురు. సాధకులను ఆకర్షించడానికి తమ అవయవ ప్రదర్శనను ఆ స్త్రీలు ఎంతగా ప్రయత్నించినా సాధకుడు నిగ్రహంగా మంత్రోచ్చారణ చేయును. క్రమంగా ఆ జపంలో తన్మయత్వం చెందుతాడు.

తన్మయత్వంలో గురువును కాళికగా, కాళికను గురువుగా సాధకులు చూడగలుగుతారు. బుధవారంనాడు ఈ పూజ చెయ్యడం మంచిదని పెద్దలు అంటారు. ప్రాణాయామం పద్ధతిలో కూర్చుని తలమీత ప్రమిదను పెట్టుకుంటాడు. ప్రమిదలో నెయ్యిపోసి వత్తి పెట్టి జ్యోతి వెలిగిస్తారు. పన్నెండు గంటలసేపు ఆ విధంగా వుంటే అతడు రెండో స్థాయికి చేరినట్టు లెక్క.

ఇప్పుడు నాలుగు నుంచి పదిరోజుల దాకా ఉపవాసం చేయాల్సివుంటుంది. రోజు ఒక గ్లాసుడు పాలు మాత్రం తాగాలి. అంతకు మించి ఏ ఆహారము తీసుకోకూడదు. ఈ ఉపాసన అప్పుడు కాళికాదేవిని మననం చేస్తూ జపించాలి. ఉపవాసదీక్ష అయిన తరువాత కొబ్బరినీళ్ళు కాని, పాలుగాని గురువు అందివ్వగా అవి త్రాగి ఉపవాస దీక్ష విరమించుతాడు.

గురువును తేలికగా శిరసావహించే స్థితికి సాధకుడు వస్తే అతడు మూడవ మెట్టుమీద వున్నట్టు లెక్క. ఇప్పుడు గురువు ఒకవైపు మంత్రాలను బోధిస్తూ మరొకవైపు కాళికపై అతడికి గల విశ్వాసాన్ని పరీక్షించుతాడు. కాళిక చిత్రణ కుడిచేతిమీద జరిగితే అది మంచిది. ఎడమ చేతిమీద జరిగితే అది మంచిదికాదు. అలాగే మర్మావయవాలమీద

కూడా కాళిక ముద్ర వేయుదురు.

ఈ లాంచనాలలో ఒక్కొక్కప్పుడు సాధకుడు బాధతో మూర్ఛిల్లడము, స్పృహతప్పి పడిపోవడము జరుగుతూ వుంటాయి. కాళికా, మాం, మోం, అం, క్లింగ్ అని జపించాలి. దుష్టశక్తి కోరినప్పుడు ఆ ఉపాసకుడు శక్తికోసం బలి ఇవ్వాలి. లోక కళ్యాణం కోసం శక్తి సాధించినప్పుడు ఎటువంటి బలి అవసరం లేదు. ఇప్పుడు నాలుగా మెట్టుకు సాధకుడు చేరినట్లు లెక్క

జపంతో తన్మయత్వం చెందగల స్థితికి రాగలిగితే కాళిక విగ్రహం, లాంచనాలు ఏమీ అక్కరలేదు. చక్రాలు గీచుకోవడం, ఆడవాళ్ళు నగ్నంగా నాట్యము చేయడము ఇలాంటివి కూడా అక్కరలేదు. కాని రాగలిగితే శారీరకశక్తి అద్భుతశక్తి ఉపాసకుడికి వస్తుంది.

తప్పు, ఒప్పు, బలము, బలహీనత అన్నది కేవలము భ్రాంతి మాత్రమే. ఈ స్థితికి చేరిన సాధకుడు భగవంతునిలో భాగంగా పరిగణించవచ్చు. శారీరక ఆసక్తులు, ఐహికవాంఛలు చంపుకొని మనసును లోబరచుకొని కామాన్ని పూర్తిగా త్రుంచివేసి మధ్యము, మాంసములాంటి వాటిపైన ఆపేక్ష నశించి శక్తివంతుడయిన మహాత్ముడిగా తయారవుతాడు.

విగ్రహంతోగాని, విగ్రహం లేకుండాగాని మూడు నెలలపాటు కాళిక పూజ చేసి తన స్థాయికి ఇతరులను తీసుకురావడానికి ప్రయత్నించాలి. కొందరు దేశసంచారానికి, కొందరు అన్వేషణకు పూనుకుంటారు. మరి కొందరు ప్రశాంతంగా చుట్టుపక్కల వాతావరణాన్ని వదులుకుని దూరంగా వుండడానికి ప్రయత్నిస్తారు. ఏది చేసినా మంచిదే.

కామం, మోక్షం

కామం ద్వారా మోక్షాన్ని సాధించవచ్చని తంత్ర రహస్యం మానవ జీవితంలో కోరిక వుద్రేకము, కామానికి వున్న ప్రాముఖ్యత మరొకదానికి లేదు. కామిగానివాడు మోక్షగామి కాలేడని వేమన చెప్పాడు.

సిద్ధులు, యోగులు, సాధువులు పురుషశక్తిని ప్రాముఖ్యత కలదిగా నిర్వచించినారు. ప్రేమ, కామం మనిషిలో పరిపూర్ణత్వానికి దారి తీస్తుందని సాహసానికి సత్యాన్వేషణకు మార్గదర్శి అని అంటారు. అంచెలంచెలుగా మనిషి తనలో దాగివున్న శక్తిని ఉపయోగించి మంచిని, చెడును తీర్చిదిద్దుకోగలుగుతాడు. కామం నుంచి మానసిక వికాసానికి అవకాశం వుంది. తంత్రకు ముఖ్యం ప్రేమ. ప్రేమకు ఏదో ఒక ఆకారం వుండాలి. ఎందుకంటే మనిషి శూన్యాన్ని ప్రేమించలేడు. ప్రేమంటే జాగ్రత్త. సాంఘిక బాధ్యత.

దయ, దాక్షిణ్యము, శుభ్రత, ఆకర్షణ, తంత్ర ప్రభోధిస్తుంది. యంత్రము, జ్యోతిష్యము రంగుల కదలిక ద్వారా మనిషి మానసిక లైంగిక ఆనందానికి మార్గం అని తంత్ర నిరూపిస్తుంది. స్థూలంగా చెప్పాలంటే యోగాభ్యాసము, ఆసనము, నిగ్రహము, ఇతరులపై ప్రభావం కలిగివుండడము సాధన ద్వారా సాధ్యమని తంత్ర చెబుతుంది.

మానసిక శక్తితో కార్యసాధన విజయాన్ని సాధించవచ్చు. కామాన్ని సృష్టికార్యంగా,

దైవకార్యంగా భావించాలి. మనిషి తన శక్తిని ఇనుమడింప చేసుకోడానికి స్త్రీతో కలిసి ప్రయత్నిస్తాడు. కామప్రవృత్తి తాత్కాలిక సుఖము నుంచి జీవితాంతము సుఖపడడానికి సాధన చేస్తారు. చైతన్యము భావోద్రేకము మానవుడి శక్తికి తార్కాణము. వాటిని ఉ పయోగించుకోడానికి లక్ష్యసాధనకు ప్రయత్నించాలేకాని మనిషి ఆలోచనలను వృధా కానివ్వకూడదు.

కుటుంబానికి దేశానికి ఆలోచనలు ఉపయోగపడాలి. వాంఛ కలిగినప్పుడు అది కేవలం ఆనందానికే కాక శాశ్వత అనుభూతి కోసం ప్రయత్నించాలి. సంభోగానందం ఇచ్చే ఉత్తేజం శక్తిని సవ్యంగా వినియోగించుకోవాలి.

సంభోగము ఒక యోగంగా మార్చుకోవాలి. శక్తి సంగమము, కులార్నవము, మహానిర్యాణ, మంత్రరాజ అని తంత్రసాధనలు నేర్చుకోవాలి. వీటిద్వారా శక్తి బుద్ధి వికాసము కలుగుతుంది. శక్తి సంగమం అనేది కేవలం సంభోగాన్ని గురించే సూచిస్తుంది. కళారత్న తంత్రము స్త్రీ, పురుష సంబంధాలను పటిష్టం చేస్తుంది. శారదా తిలక తంత్రం ఇంద్రజాలిక శక్తి నిలుస్తుంది.

ఈ సాధనలన్నిటిలో ఆకర్షణ శక్తి, కామశక్తి, విశ్వాసము తప్పక పని సాధించగలమన్న దృక్పధము మనిషిలో కలిగించడమే ధ్యేయం. తల, మెడ, వీపు ఇవన్నీ సరిగ్గా ఒక పద్ధతిలో కూర్చుని జపతపాలు సాగించాలి. కూర్చున్నా, నిలుచున్నా, నిటారుగా వంకరటింకరలు లేకుండా కూర్చోవాలి. ముందువెనుకలు వంగడం అక్రమంగా కూర్చోవడం పనికి రాదు. శరీరాన్ని క్రమపద్ధతిలో సాగిస్తే శ్రమ, బడలిక వుండదు. అంటే శరీరాన్ని పూర్తిగా అదుపులోకి తెచ్చుకోవడం అన్నమాట.

ఇది సాధించినపుడు శరీరాన్ని తేలికగా కదిలించవచ్చు. వ్యాయామము ద్వారా, ఆసనాల ద్వారా శరీరాన్ని శక్తివంతంగానూ, తంత్రసాధన కనుగుణంగానూ చేసుకోవచ్చు.

కామం మోక్షానికి మార్గంగా సత్యాన్వేషణకు అవకాశం ఇస్తుందని మన పూర్వులు నమ్మతారు. శక్తులు కూడా సాధించడానికి కామమే కారణము. తంత్రసాధన ఏ కొద్ది రోజులలో పరిమితం కాక జీవితమంతా తంత్ర పద్ధతిలో నడపగలిగితే ఆ వ్యక్తి సర్వసుఖాలతో వుంటాడు. ఈ విద్య మహర్షులు, యోగులు మనకు ప్రసాదించారు.

అధర్వణ వేదంలో తంత్ర వివరించబడినది. స్త్రీని మాతృమూర్తిగా మనదేశంలో అనాదికాలం నుండి గౌరవిస్తున్నారు. సృష్టికి మూలమయిన యోనిని పరమ పవిత్రమయినదిగా భావిస్తున్నారు. యోనిపూజ చేయడము అంటే శక్తిపూజ చేసినట్టు. పువ్వులు, విగ్రహములు, అలంకరణలు అన్ని కూడా యోని రూపంలో అలవాటు చేశారు. శంకు, తదితర యోని స్వరూపముగల వస్తువులు పూజార్హంగా చేశారు. మనిషిలో వాంఛలను చంపుకోకుండా తీర్చుకోగలిగిన శక్తిసాధనే తంత్ర లక్ష్యం. అయితే అది తాత్కాలిక విజయం మాత్రం కోరదు. శాశ్వత ఆనందాన్ని సాధించడమే లక్ష్యం.

ప్రపంచములో ఏ ప్రాంతమయినా చీకటి పగలు సమానకాలము వుంటుంది. అందుచేత వెలుగు చీకట్ల ప్రభావము మనిషిమీద సమానంగానే వుంటుంది. మంచీ

చెడు ప్రభావము మనిషి మీద వుండడానికి మంచి దైవత్వం, చెడు పైశాచికము అని విశ్వాసము. సృష్టిలో మర్మాలు కనుక్కొని ఈ ప్రపంచ పోకడను మహర్షులు ఏనాడో ఊహించగలిగారు.

ప్రతీ మనిషి వెలుగులో వుండడమో (బుద్ధి వికాసము కలిగి) చీకటి (తెలివి తక్కువ తనము, చెడు) జరుగుతుంది. చెడు ఎక్కువయినప్పుడు కాళీమాత దానిని అణచివేస్తుంది. కాళీమాత కన్ను తెరిస్తే ప్రపంచం చైతన్యవంతంగా వుంటుంది. కన్నుమూస్తే సర్వనాశన మవుతుంది. సృష్టి ఎంత అవసరమో విధ్వంసశక్తి కూడా అంత అవసరము. చెడును నశింపచేయడం తప్పనిసరి.

తంత్ర సాధన పద్ధతులు చిత్రంగానూ, అనూహ్యంగానూ వుండడము ఒక విశేషం. సాధించిన శక్తిని మంచిగా ఉపయోగిస్తే జీవితాంతం వుంటుంది. స్వార్థానికి చెడుగా ఉపయోగిస్తే ఆ శక్తి కోల్పోవడము తథ్యం.

స్త్రీ పురుష సంబంధాల ఆవశ్యకత అన్ని మతాలవారు గుర్తించారు. జనవరి 6 వ తారీకునాడు, క్రిస్‌మస్‌నాడు త్రాగడం స్త్రీ సుఖం యదేచ్ఛగా అనుభవించడానికి స్వేచ్ఛ ఇవ్వబడింది. స్త్రీ పురుష సంగమం దైవకార్యముగా చెప్పబడింది. అయితే తంత్రలో ఒక పద్ధతి అపూర్వమయిన ఆనందము కలిగించే పద్ధతిని సూచిస్తుంది.

ఈ పద్ధతి అనుసరించడం వల్ల నిగ్రహశక్తి వస్తుంది. అంటే ఆనందాన్ని ఎక్కువకాలం అనుభవించడానికి కూడా పనికివస్తుంది. రతికాలం పొడిగించడానికి మరల మరల ఆనందించడానికి శక్తి తంత్ర సాధన ద్వారా సాధించవచ్చు. వజ్రాసనం ద్వారా సంభోగశక్తిని పెంచుకోవచ్చు. ప్రార్థించేటప్పుడు ముస్లిమ్‌లు మోకాళ్ళమీద కూర్చుంటారు. జపానువారు కూర్చోవడము మోకాళ్ళమీద అలవాటు చేస్తారు. ఆ పద్ధతి మంచిది.

వజ్రాసనం ఈ విధంగా చేయవచ్చు. మోకాళ్ళమీద పై చెప్పిన విధంగా కూర్చుని తొడల పక్కగా రెండు చేతులను రెండువైపుల ఆధారంగా పెట్టుకోవచ్చు. కొంచెం సాధనతో కుడికాలు కుడి పిరుదు క్రిందకి తెచ్చుకోవాలి. మానసికంగా ఇతర విషయాలు ఆలోచించడం మాని ఒక లక్ష్యాన్ని గురించి ఆలోచించాలి. మిగతా ఆలోచనలన్నీ మరచిపోవాలి. ఈ సాధనవల్ల లైంగిక శక్తి తగ్గుతుంది. ఇలాంటి ఎన్నో యోగాసనాల ద్వారా అపురూప శక్తులను సాధించవచ్చు. రాజయోగం, హఠయోగం, దీనిలో శాఖలు, వీటిని అభ్యసించినప్పుడు అపురూప శక్తులు వస్తాయి.

శరీరంలో రంధ్రాల ద్వారా నీటిని పీల్చడం, గాలిలో తేలడం, శాస్త్రీయ పద్ధతికి అందని అనేక మహిమలు ప్రదర్శించడం శాస్త్రకారులు చూచివున్నారు. తంత్రయోగ శక్తి కలవాడు తన పురుషాంగంతో ఎంత బరువునయినా మోయగలడు. జీపులు, లారీలు లాంటివి కట్టి లాగించడం డాక్టర్లు శాస్త్రకారులు చేశారు. ఢిల్లీలో ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సులో యోగవిద్య ప్రదర్శించబడింది.

బ్లిట్జ్ ప్రముఖ ఇంగ్లీషు వారపత్రికలో కులమార్వ బాలకృష్ణ అనే పత్రికా రచయిత ఫోటోతో సహా ఈ క్రింది అద్భుతాన్ని ప్రకటించాడు.

28 ఏళ్ళ వయసు గల నాగబాబా, జుగల్‌గిరికి చెందినవాడు. 8 ఏళ్ళ వయసులోల ఇల్లు వదిలి సన్యాసులతో చేరాడు. 22వ ఏట నగ్నంగా తిరగడం మొదలుపెట్టాడు. ఒక రోజు ఈ సాధు తన మర్మాంగంతో ఒక బస్సును కదిలించాడు. ఈ చిత్రాన్ని ఒక గుడిముందు ప్రదర్శించాడు. కొన్ని వేల మంది ఈ అద్భుతాన్ని చూశారు. నాగబాబా గురువు ప్రాణాయామంలో ప్రసిద్ధుడు. ప్రాణాయామం అంటే శ్వాస బిగించుట. ఇది సాధనచేస్తే నీళ్ళలోపల నీళ్ళపైన కూడా వుండవచ్చు.

నీటిమీద నడవవచ్చు. ఇలాంటి యోగుల్ని చాలామంది చూచే వుంటారు. స్త్రీలలో కూడా వున్నారు. వారి భైరవి, జ్ఞానముద్ర, మహా ముద్ర అని పిలుస్తారు. టిబెట్టులో ప్రాణాయామంతో ఆకాశవీధిలో తేలి పోవడం ప్రదర్శన తరచు జరుగుతూ వుంటుంది.

భార్యాభర్తలు ప్రాణాయామం ద్వారా సంసార సుఖాన్ని వృద్ధిచేసుకోవచ్చు. తంత్రసాధనలో పాన్పులు, పూలశయ్యలు నిషిద్ధం. స్త్రీ కటిక నేలమీద లేదా చెక్కమీద పండుకోవాలి. శిక్షణాకాలంలో అమ్మాయిలకు లైంగిక ఉద్రేకం కలిగించే ఆహారాన్ని ఇస్తారు. చక్రపూజకు పంపినప్పుడు ఆ అమ్మాయిని పురుషునితో అన్ని విధాలా సహకరించడానికి వీలుగా తయారుచేస్తారు.

కేవలం మర్మాంగాల స్పర్శతోనేగాక వాటి చైతన్యాన్ని నిగ్రహంగా నిలబెట్టడం అలవాటు చేస్తారు. పురుషుణ్ని రెచ్చకొట్టడమేగాక, అతడి లైంగిక శక్తిని పెంచడానికి మార్గాలు ఈ పడుచులు నేర్చుకొని వుంటారు. ఈ చక్రపూజలో సంభోగము కదలిక ఒక సెకనుకు యాభై కదలికలు కూడా సాధ్యమని సిద్ధులు చెబుతారు. ఈ కదలికలవల్ల ఆ స్త్రీ, పురుషులకు అనిర్వచనీయమయిన ఆనందం కలుగుతుంది.

తంత్రసాధన చేసిన స్త్రీ భోగకాలంలో ఇరవై నాలుగుసార్ల వరకు అంగములో పట్టువిడుపులను (లగువు, బిగువులను) చూపగలదు. మామూలు సంభోగముతో ఇది అసాధ్యం, తంత్రశక్తి సంపన్నుడయిన అజిత్ ముఖర్జీ ఇలా అంటున్నారు."స్త్రీ ఈ సాధనతో పురుషునికి అపూర్వమయిన ఆనందాన్ని కలిగించగలదు. స్త్రీ శక్తి ఏమిటో ? ఆమె పురుషునికి ఎటువంటి ఆనందం ఇవ్వగలదో తంత్రసాధకురాలు ఋజువు చేయగలదు. మామూలు స్త్రీ పురుషుల కలయికలో కలగని ఆనందం చైతన్యం తంత్ర సాధకురాలివద్ద పొందవచ్చు. శరీరం మీద పూర్తిగా అధికారం కలిగి ఇష్టం వచ్చినట్టు ఉపయోగించుకోగల నైపుణ్యం ఈ సాధన ద్వారా వస్తుంది."

కేవలం కామానికి సంబంధించినదని చాలామంది వేళాకోళం చేస్తుంటారు. అది సరికాదు. ఆనందం, తృప్తి ద్వారా అనేక దైవిక శక్తులను సాధించవచ్చని గ్రహించాలి. స్త్రీ, పురుష సంబంధం పవిత్రమయినదిగా భావించాలి. యోగ విద్య, మానసిక విద్య మనిషిలో శక్తిని బహిర్గతం చేయడానికి పనివస్తుంది. భోగంలో సాధించిన తృప్తే కాక ఇతర మార్గాల ద్వారాకూడా మానసిక ఆనందాన్ని సాధించవచ్చని పెద్దలు చెప్పివున్నారు.

ఆచార్య రజనీష్‌బాబా తన ఆశ్రమంలో కేవలం భోగయోగమే ప్రబోధిస్తారు. సృష్టినుంచి ఇప్పటివరకు స్త్రీ, పురుషులు కామంతో తమ ఇష్టం వచ్చినవిధంగా ప్రవర్తిస్తున్నారు.

నీతికి బాహ్యం తెలియచేయబడిన ఈ కామప్రవృత్తిగల మనుషులు జీవితంమీద నిరాశ నిస్పృహతో బాధపడి ఏదోవిధంగా కాలం గడుపుతారు. అలాంటివారిని రజనీష్‌బాబా తన శిష్యులుగా స్వీకరిస్తాడు. శరీర చైతన్యం వల్ల ఉద్రేకంతో చేసిన పొరపాట్లు నిందించిదగినవి కావు. వయసు, వ్యాపకం, శక్తి మానవుల్లో కామోద్రేకాన్ని కలిగిస్తాయి. శక్తిని, ఉద్రేకాన్ని చంపుకుని చైతన్యరహితమయిన జీవితం గడపడం కంటే సుఖసంతోషాలను అనుభవించి మనం మరింత ఉత్సాహవంతంగా వికసింపజేసుకోవడం తప్పుకాదు. అక్రమమూ కాదు. అందుచేత స్త్రీ, పురుషులు రసానుభూతి పొందడానికి నిర్దేశింపబడిన కామకళ తప్పని, అసహ్యమని కొట్టివేయకూడదు. ఆత్మవంచన చేసుకొని అది నిగ్రహమనుకోరాదు.

ధైర్యంగా మనసుకు నచ్చిన పనిచేసి వాటి ఫలితాలను అనుభవించడానికి మనిషి సిద్ధపడాలి. కామమార్గం ..... వాంఛనుంచి వెలుగులోకి ప్రయాణం అని ఆచార్య రజనీష్ ప్రభోదిస్తాడు. తప్పుచేశామని బాధపడే స్త్రీ, పురుషులకు ఈ ప్రభోదం అపురూపమైనదిగా, గౌరవమయినదిగా కనిపిస్తుంది. అందుకే అనేక మంది శిష్యులు, శిష్యురాండ్రు ఆయన చుట్టూ తిరుగుతూవుంటారు.

తంత్రలో స్త్రీ పురుష వాంఛలకు ప్రాధాన్యత ఇచ్చినమాట నిజమే. మనిషి వికాసానికి ఆనందము, తృప్తి అవసరము. మనసులో కోరిక అణచుకోవడం కంటే తీర్చుకోవడం నిర్మలత్వం సాధిస్తుంది. ఎప్పుడయినా ఎవరయినా ఆసనాలు, ముద్రలు, మంత్రాలు సాధన చేసినప్పుడు సత్ఫలితాలను పొందడము తథ్యము. ఉద్రేకముతో వున్న మనిషిని పాపం పేరిట నొక్కిపట్టకూడదు.

"పో! అనుభవించు ! ఆనందించు!" అని తంత్ర ప్రభోదిస్తుంది. ఇతరులు విమర్శిస్తారని భయపడవద్దు, భయానికి మించిన పాపం మరొకటిలేదు.

మనిషి భవిష్యత్తుకు భయమే అడ్డుగోడ. మనిషికి భయానికి మించిన ప్రతిబంధకము మరొకటిలేదు. ఈ భయాలు అన్ని మార్గాలలో ప్రతిబంధకాలుగా మనిషి మనుగడకు అవరోధం కలిగిస్తాయి. అందుచేత వీటి భయం నుంచి మనిషి విముక్తుడు కావాలి.

తాత్కాలిక ఉద్రేకము, క్షణిక సుఖముకాక ఎక్కువకాలం అనుభవించడానికి తంత్రసాధన శక్తినిస్తుంది. నిజమయిన ఆనందాన్ని స్త్రీ పురుషులకు కలిగిస్తుంది. కామసూత్రం, పరిమళ ఉద్యానవనం (సబ్జావీ వ్రాసిన అరబ్బీ కామశాస్త్రం)లో స్త్రీ పురుష సంబంధాలను గురించి యోగ సాధన గురించి వివరించబడి వుంది.

భైరవిగా తంత్ర సాధకురాలు తన యోగ శక్తితో పురుషుని వాంఛను పూర్తిగా తీర్చి మనసును పవిత్రంగా నిర్మలంగా చేయగలదు. మనిషి శక్తి వుడిగినపుడు అనుభవించడానికి ఈ సాధన అవకాశము ఇవ్వగలదు. చెవులు అతి చైతన్యవంతమయిన నరములు కలిగివున్నాయని వాటిని ఒక పద్ధతిలో కదిలించడము ద్వారా మనిషిని ఉత్తేజితుణ్ని చేయవచ్చని చెబుతారు. మెడ, తొడలు మొదలయిన చైతన్య కేంద్రాలను రెచ్చగొట్టి ఉద్రేకం తెప్పించవచ్చు. చేతులను శరీరం మీద రుద్దుతూ మర్మభాగం నుండి కుండలిని

కేంద్రాలను స్పృశిస్తూ పైకి కిందికి చేతులను కదపాలి.(కుండలిని భాగములు చైతన్య రేఖను చూడండి) ఈ విధంగా హస్తనైపుణ్యంతో మగవాణ్ని కార్యోన్ముఖుణ్ని చేస్తుంది. పొత్తికడుపు కింద చెయ్యిపెట్టి ఆ బొమ్మలో చూపిన రేఖపై సున్నితంగా రుద్దుతూ పైకి కిందికి చేతులు తగిలించడం ద్వారా మనిషిలో అపురూప చైతన్యం కలిగించవచ్చని తంత్ర రహస్యం.

మనిషి ఒకచోట లావుగానూ, మరొకచోట సన్నగానూ, అక్రమముగా, వికృతంగా శరీరం వుంటే యోగాసనాల ద్వారా కండరాలను సర్దుబాటు చేసుకొని, శరీరంలో మార్పులు తెచ్చుకోవచ్చు. ప్రాణాయామం ద్వారా, ఉచ్ఛ్వాస నిశ్వాస బిగించడం ద్వారా శరీరాన్ని తేలికపరచవచ్చు. విపరీతమయిన బరువును సాధించవచ్చు. గాలిలో తేలవచ్చు.

ప్రాణాయామం నేర్చుకున్న స్త్రీ పురుషునికి అపూర్వమయిన ఆనందాన్ని ఇవ్వగలదు. మత్స్య ఆసనంతో స్త్రీలు సంభోగంలో అమిత ఆనందాన్ని మానసిక శాంతిని పొందవచ్చు. ఆసనం వేసుకుని కూర్చుని మెల్లగా తలను భూమికి తగులునట్లు దించడం మత్స్యాసనం. మిగతా ఏమిచేసినా చెయ్యకపోయినా ఈ ఆసనం సాధన చేస్తే స్త్రీలు పురుషులకు అద్భుతమయిన ఆనందం ఇవ్వగలరు. మత్స్యాసనంతోపాటు స్త్రీలు వజ్రాసనం కూడా అలవాటు చేస్తే యోని చైతన్యవంతమయినదవుతుంది. ప్రార్థన ద్వారా లైంగిక శక్తిని సాధించలేకపోయినా, ప్రార్థనతో కూడిన ఆసనాల ద్వారా శక్తిని సాధించవచ్చు. కోరిక పూర్తిగా తీరినప్పుడు శక్తి ఉద్భవిస్తుంది. సృష్టికి మూలం కామం. కామం పాపమయితే అందరికన్నా పాపాత్ముడు భగవంతుడు అని తంత్ర చెబుతుంది. విచిత్రమేమిటంటే మామూలు సంభోగానికి తాంత్రిక సాధనలో జరిగిన సంభోగానికి మానసికంగా ఎంతో తేడా వుంటుంది.

కోరికను తీర్చుకోవడం ద్వారా మనసును ప్రక్షాళన చేసుకోవడం తంత్ర లక్ష్యం. గోరక్‌నాథ్ అనే సిద్ధుడు తంత్ర సాధన ద్వారా అపూర్వమయిన శక్తిని సాధించాడు. కోరిక వాంఛతో నిమిత్తం లేకుండా అవసరము వచ్చినప్పుడు సమర్థవంతగా పురుష శక్తిని ఉపయోగించుకోగలిగాడు. మాట, స్పర్శ, వాసన, రక్తం, వీర్యం, ఎముక, తలవెంట్రుక, భావం, ఈ వరుసక్రమంలో స్త్రీలను పూజించగలిగితే శక్తి సంపన్నుడౌతాడు.

ఈ అభ్యాసములన్నీ మనిషి ఆరోగ్యాన్ని, శక్తిని పెంపొందించడమేకాక ఊహాశక్తిని పెంచుతాయి. కామాన్ని జయించి ప్రార్థన ద్వారా మోక్షసాధనకు మార్గంగానూ, మరొకవంక వాంఛను పూర్తిగా మనసు నుంచి తీసివేసి చంపుకోవడం ద్వారా కాదు అనుభవించడం ద్వారా నిర్మలమయిన మనస్సుతో అద్భుతమయిన శక్తులు సాధించవచ్చని ప్రభోధిస్తుంది. ఈ రెండు పద్ధతులు వింటే ఏది సరయినది అన్న గందరగోళంలో పడతాం. రెండూ సరయినవే రెండూ సాధనతో చేరవచ్చు.

ప్రార్థన అతిశక్తివంతమయినది. డాక్టర్లు నయంచేయలేని జబ్బులు ప్రార్థనతో బాగుచేయబడిన సందర్భాలు ఎన్నో వున్నాయి. ప్రార్థన ద్వారా మన అంతరాత్మను పరమాత్మ సాన్నిహిత్యానికి చేర్చగలుగుతాం ప్రార్థనా బలం గొప్పదని ప్రపంచంలో ప్రముఖ

శాస్త్రకారులు ఒప్పుకున్నారు.

తంత్రం సూత్ర ప్రకారం సంభోగ సుఖం ప్రార్థనకు తుల్యంగా భావించాలి. మానసిక ఆనందాన్ని పొందడానికేగాని, శరీరం యొక్క కండూతిని తీర్చుకొనుటకు గాదు. ప్రార్థనతో భోగాన్ని కలిసినప్పుడు మానసికశక్తి పెరుగుతుంది. ఇది చదువుతూవుంటే నమ్మకం కలగక పోవచ్చుగాని సాధన చేసినప్పుడు, ఆత్మ పరిశుద్ధ్యం సాధించినప్పుడు శక్తి సంపాదించవచ్చు.

శరీరము, ఆత్మ కలయికకు బాహ్యంగా పూజించడం ఎంత అవసరమో మానసికంగా విశ్వసించడము కూడా అంత అవసరం. స్మశానములో శవం దగ్గర కూర్చుని జపాన్ని సాగిస్తే అద్భుతశక్తులు సాధించవచ్చని ప్రేతకర్ణి తంత్రలో వ్రాయబడింది. శ్మశానంలో పుర్రెలను దగ్గర పెట్టుకుని, శవాలముందు కూర్చుని కొంతమంది మంత్రపఠనం చేస్తారు. పూర్వ కాలంలో ఈ సాధకుడు శవంతో సంభోగం చేసినట్టుకూడా చెబుతారు. శ్మశానంలో అందరూ సమానులే. హెచ్చుతగ్గుల తారతమ్యంలేదు. తంత్ర సాధకుడు బాహ్య ప్రపంచానికి, అతడి వూహాసాధక ప్రపంచానికి శ్మశానంలో నివసిస్తూ మార్గాన్ని సుఖప్రదం చేసుకోవచ్చు. జీవన్మరణ రహస్యాలు, సత్యాలు అన్వేషించడానికి స్మశానాన్ని మించిందేమీ లేదు. శవాలతో మాట్లాడడము ద్వారా అనేక రహస్యాలను కనుక్కోవచ్చు. పూర్వ కాలంలో శక్తి సాధకులు కొందరు చనిపోయిన స్త్రీ శవాన్ని ఇంట్లో పెట్టుకొని తమ కోరికలను తీర్చుకొనేవారు. కోరికలు ఈడేరిన తరువాత ఆ శవాన్ని ఖననం చేసేవారు.

మరికొందరు మనిషి పుర్రెలను, ఎముకలను దగ్గర పెట్టుకుని జపం చేసేవారు. శ్మశానంలో శవం దగ్గర కూర్చుని జపించడము, మనిషి పుర్రెలను దగ్గర పెట్టుకుని పూజచెయ్యడమూ పిరికిగా ఆలోచించే వారికి పనికారాదు. చాలామంది పిచ్చివాళ్ళయి పోయినారు. అందుచేత ఈ సాధన అందరూ చెయ్యడానికి వీలులేదు.

మనిషి కర్మకు సంబంధించిన మంత్రాలను వుచ్చరిస్తూ ఆ పుర్రెలను మెడలో హారంగా వేసుకుంటారు. ఈ సాధన పూర్తయ్యేవరకు పుర్రెలో వండిన చేప, కుక్కమాంసంతో ఆకలి తీర్చుకోవాలి. శవం పక్కన కూర్చుని ఈ పద్ధతి సాధనచేస్తే శక్తులు ప్రాప్తిస్తాయి. ఈ కాలంలో స్త్రీ సంభోగం, వర్ణము ఉప్పు తినరాదు. ఉప్పులేని చప్పని చపాతీలు ఆహారంగా తీసుకోవచ్చు. అమావాస్య రాత్రి శ్మశానంలో కూర్చుని ప్రేతాత్మ మిగతా అవకాశములు అమావాస్యనాడు దొరకకపోతే దొరికినప్పుడు ఆ మరుసటి రోజు చేయవచ్చు. ఏ పరిస్థితిలో కూడా పున్నమినాడు చెయ్యకూడదు. అమావాస్య అర్ధరాత్రి పన్నెండు గంటల నుంచి ఒంటిగంటవరకు పూజ చేయడం శ్రేష్టం.

గంజాయి, పేడ మొదలైన వస్తువులను హోమగుండం తయారు చేసి ఆ నిప్పులోవేసి కాలుస్తారు. శవాన్ని కొంచెంగా కోసి రుచి చూస్తారు. దీనిని చోద్‌కర్మ్‌గా చెబుతారు. శ్మశానం ఒక వర్తులాకారంలో శవం చుట్టూ గీతగీచి శవం యొక్క తలను తూర్పువయిపు వుండేవిధంగా అమరుస్తారు.

గురువులేక ముఖ్యబోధకుడు మూడుసార్లు ఆ శవాన్ని చేత్తోనో, తొడ ఎముకలతోనో

ముట్టుకుంటాడు. కాళికాదేవి పేర నేను ఆజ్ఞాపిస్తున్నాను. "లేచి నేను అడిగిన దానికి సమాధానం చెప్పు" అంటాడు. శవానికి కుడిచేతివైపు ఒక పాత్రలో ఐదు పదార్థాలు (మకరాస్) పెడతారు. మద్యము, మాంసం, చేప, నాణెం, వీర్యం ఈ ఐదు ఆ పాత్రలో వుంచి శవాన్ని తినమని ప్రేరేపిస్తారు. గురువు మరల శవాన్ని మూడుసార్లు ముట్టుకుని లెమ్మని ఆజ్ఞాపిస్తాడు.

మంత్రశక్తి సాధన క్రమపద్ధతిలో చేసినవారికి ఆజ్ఞను శవం తప్పకుండా పాటిస్తుంది. లేచి నిలబడి అడిగిన ప్రశ్నలకు ఆ శవం సమాధానం ఇస్తుంది. అమావాస్య నుంచి పున్నమి వరకు ఆ శవం యొక్క శక్తిని నిలబెట్టడానికి అవకాశం వుంది.

శవాన్ని సున్నపు నీటితో కడిగి దహనం చేయాలి. లేదా చిన్న చిన్న ముక్కలుగా కోసి పక్షులకు, జంతువులకు వేయాలి. ఆ విధంగా చేయకపోతే మరొకరెవరయినా శక్తితో శవాన్ని లేపి నిలుచోబెట్టి వివరాలు కనుక్కోవచ్చు. ఒకే శవాన్ని ఇద్దరు తంత్రకర్తలు వాడడం ప్రమాదకరం.

కొంతమంది ఆ శవం తలను కోసి దగ్గర పెట్టుకుని అవసరమైనప్పుడల్లా సమాధానాలు చెప్పిస్తూ వుంటారు. పూనాలో ఒక ఇంట్లో అందరిని హత్యచేసి హంతకులు పారిపోయారు. ఎటువంటి ఆచూకీ లేకుండా చేశారు. పరిశోధనకు ఆధారమే లేక పోలీసులు నానా బాధలుపడి ఒక తంత్రసాధకుని పిలిచి చనిపోయిన గృహస్థుని మంత్రశక్తితో పలుకరించమన్నారు. ఆ సాధకుడు ఆ గృహస్థుడి శవాన్ని మంత్రశక్తితో చైతన్యవంతం చేసి హత్య వివరం కనుక్కోగలిగాడు. ఆ వివరాలతో హంతకుణ్ని పట్టుకోవడం జరిగింది. ఇది 1977లో జరిగింది.

మెదడు అన్ని శక్తులకు కేంద్రం. ఆత్మలేని శరీరాన్ని మెదడు ఆదేశిస్తుంది. అన్ని విషయాలు ఇక్కడ నిక్షిప్తమయి ఉంటాయి. అందుచేత బుర్ర అంత ప్రాధాన్యమయినది. ఈ పుర్రెలను దగ్గర పెట్టుకుని పంచమొండి, సప్తమొండి జపం చేస్తే అనేక శక్తులు సిద్ధిస్తాయి. ఈ పూజలో రక్తం కంటే వీర్యం శక్తివంతమయినదిగా పరిగణిస్తారు.

ఈ శవంతో సంభోగం జరిగినప్పుడు అతడి వీర్యంతో ఆ శవానికి చైతన్యం వస్తుంది. శవంలో వీర్యం ప్రవేశం అయిన తరువాత లేదా తన భాగస్వామి ఋతురక్తంతో కలిసిన వెంట్రుకలను పూజించి కాళికా మాతకు అర్పిస్తే కొడుకు నెక్టనీ తన తండ్రి జయాపజయాలను గురించి ఎందరో జ్యోతిష్యులను, మంత్రగాళ్ళను అడిగాడు. యర్సితోలో అనే మాంత్రికురాలు సరయిన సమాధానం కావాలంటే అప్పుడే యుద్ధభూమిలో మరణించిన ఒక సైనికుని తెమ్మంది. తాజా శవం అయితేనే శక్తి వుంటుంది. లేకపోతే దానిలో శక్తి నశిస్తుంది. సెక్టన్ కష్టపడి యుద్ధభూమిలో మరణించిన ఒక సైనికుని శరీరాన్ని తెచ్చాడు.

మాంత్రికురాలు ఆ శవాన్ని ఎంత పలకరించినా సరయిన సమాధానం ఇవ్వలేదు. సమాధానం విన్న తరువాత ముక్కలు ముక్కలుగా కోసి ఎవరికీ అందకుండా చేస్తానని మాటయిచ్చిన తరువాత ఆ శవం భవిష్యత్తును గురించి చెప్పింది. పాంపే సైన్యం సర్వ

నాశనమయిపోతుందని చెప్పాడు. ఆ శవాన్ని దహనం చేసేశారు.

చెప్పిన విధంగా పాంపే సైన్యం నాశనమయింది. సీజరు గెలిచాడు. సెక్టన్ తండ్రి ఓటమిని తెలుసుకుని జాగ్రత్తపడ్డాడు.

తేలికగా శక్తి సాధించడానికి స్మశానం సరయినచోటు శవాల ఎముకలు, కళ్ళు, వృషణములు, నాలుకలు, పుర్రెలు వీటికి చాలా ఉపయోగం. శవాలు వున్నచోట తాంత్రికులు జపాలను సాగిస్తారు. టిబెట్, నేపాల్‌లో కూడా చోద్ కర్మ చేస్తారు. శవాన్ని చేత్తోగాని, కత్తితోగాని కోస్తారు. ఆ శరీరంలో శక్తిని వాడుకోడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తారు. ఎంత డబ్బున్నా తంత్రసాధకుడు పుర్రెలు, ఎముకలు మధ్యన పడుకోడానికే ప్రయత్నిస్తాడు. పట్టుపాన్పులు పనికిరావు.

చోద్‌కర్మ (శవాన్ని లేపి మాట్లాడించి తలను నరికేయడం) ఒక్కడే చేయాలి. ఇద్దరు ముగ్గురు సాయం పట్టకూడదు. ఆత్మహత్య, హత్య చేయబడినవాళ్ళ శవం ఈ సాధకుడికి బాగా పనికివస్తుంది. ఈ శవాలకు శక్తినిచ్చే పనులు తేలకగా చేయగలరు. చోద్ కర్మ యెంత మాత్రం భయపడినా ప్రమాదం. కొంతమంది సాధకులు చూసినవారు కూడా భయంతో చనిపోవడమో, పిచ్చెక్కడమో జరిగిన సందర్భాలు కూడా వున్నాయి.

చోద్ కర్మలో తంత్ర సాధకుడు గంట వాయిస్తూ నృత్యము చేస్తాడు. మద్దెల వాయిస్తూ శవాన్ని కోస్తాడు. మద్దెల వాయించడానికి మనిషి ఎముకను ఉపయోగించాలి. నాట్యం చేస్తూ మంత్రం వుచ్చరిస్తూ మద్దెల వాయిస్తూంటే కాళికామాత ప్రసన్నమయినట్టు ఊహించుకుంటాడు.

క్రమంగా తనను తాను మరిచి గట్టిగా ఉచ్చరిస్తాడు. తూర్పు, పడమరలుగా, ఉత్తర దక్షిణాలుగా తిరుగుతూ శవాన్ని లే లెమ్మని ఆదేశిస్తాడు. ఆ శరీరం తలను నరికి ఇంతవరకు నిన్ను నీ ఆకలిని నేను భరిస్తాను. ఇప్పుడు నా అవసరాన్ని తీర్చు అంటాడు. ఈ మంత్రోచ్ఛరణ సమయంలో సాధకుడికి బాధ భయంకూడా కలుగుతుంది. అయినా ధైర్యంగా తనే శరీరాన్ని అర్పించడానికి సిద్ధపడతాడు. చుట్టూ ఏవో శక్తులు తన శరీరాన్నంతా తినేసినట్టు సాధకుడు అనుభవాన్ని పొందుతాడు.

ఈ లాంఛనం ఎందుకంటే అహం చావడం కోసం స్వార్థం ఏమీలేనట్టు కేవలం ఎముకల గూడుగా మిగిలినట్టు తంత్ర సాధకుడు భావించడం కోసం ఏర్పాటుచేశాడు. అన్ని బంధాలనుండి విముక్తుడయిన సాధకుడు సిద్ధి పొందినట్టే ఒక్కొక్కసారి ఈ శక్తికోసం ఎనిమిది చెరువులు, నూట ఎనిమిది స్మశానాలు తిరగవలసి వస్తుంది.

పూర్తిగా సాధకుడు తనను కాళికాదేవికి అర్పితం చేసుకున్న తరువాతనే సిద్ధి పొందుతాడు. అందుకే అన్నిసార్లు చోద్ కర్మను జరిపిస్తారు.

శక్తి, శివ-సంభోగం శక్తికి మూలం అన్న తంత్రమంత్రం ఉపదేశమిస్తుంది. తంత్రలో పది అంకె విచిత్రమయినది. ఒకటి పురుషుని స్త్రీ సాంగత్యం లేని పురుషుడు తంత్రసాధనకు పనికిరాడు అందుకే ఒకటి అన్నారు. యోని శూన్యంగా చెబుతారు. అందుచేత ఒకటి

పక్క సున్నా చేరిస్తే 10 అవుతుంది. ప్రపంచానికి మూలంగా 10 అంకెను పరిగణిస్తారు. తంత్రలో తొమ్మిది అంకెలే వున్నాయి. మిగతా అంకెలన్నీ తిరిగి రెండోసారి వ్రాయబడినవై వుంటుంది. సంఖ్యాశాస్త్రంగా పేరొందిన ఈ తంత్ర భవష్యత్తును తెలుసుకోడానికి పనికివస్తుంది. ప్రతి క్షణము ఈ సంఖ్యా శాస్త్రం గుణించి చెప్పవచ్చు.

తెలివితేటలు కలవాళ్ళు అద్భుతమయిన ఫలితాలు సాధించవచ్చు. ఈనాటి శాస్త్రము పరికరాలు రాకముందే తంత్రశాస్త్రంతో భవిష్యత్తును గురించి తెలుసుకున్నారు. ఘడియ, దినము, గ్రహసంచారములు అన్నీ కూడా తంత్రసాధనవల్ల తెలుసుకోగలిగారు. మనము పుట్టిన తేదీనిబట్టి మన భవిష్యత్తును తెలుసుకోడానికి అవకాశం వుంది.

మనిషి వృద్ధిలోకి రావడానికి ముఖ్యంగా తనమీద తనకు అభిమానము వుండాలి. శక్తిమీద విశ్వాసం వుండాలి. మనదేశములో శివలింగము, యోనిలింగము సంగమాన్ని పోలివుంటుంది. శక్తిపూజగా అభివర్ణిస్తారు. పార్వతీదేవి, దుర్గ, భవాని, మీనాక్షి, కాళి, మహాకాళి అని వివిధ నామధేయాలతో శక్తిని పూజిస్తారు.

ఓంకార శబ్దం వెనుక కూడా స్త్రీ పురుష సంగమం సంస్కృతంలో ఓం అనే అక్షరం కూడా చిత్రించే అలవాటువుంది. స్వస్తిక్, మంగళ, ద్రవ్య అని తంత్ర సాధకులు సంభోగాన్ని ప్రారంభిస్తారు. ఓం, మణి పద్మే, హుం అని జపిస్తారు.

యోనిని అర్ధచక్రం అని కూడా అంటారు. కుండలిని నాగశక్తి అని కూడా అంటారు. మర్మాంగానికి కింద గుదమునకు పైన నాలుగు సెంటిమీటర్ల భాగం ఎరుపు తెలుపు రంగులు కలిగి వుంటుంది. దీనిని మూలాధార చక్రమని అంటారు. ఈ ఆధార చక్రాన్ని రెచ్చగొట్టకుండా వుంచాలి. రెచ్చగొడితే దానికి అదుపులోకి తేవడము అసాధ్యం. అందుకనే కుండలిని అందరూ నేర్చుకోకూడదని అంటుంటారు. శరీర తాపాన్ని తీర్చుకోడానికి ఇలాంటి శక్తులను దుర్వినియోగం చేయకూడదు.

మనిషి సగటున రోజుకు 21600 సార్లు ఊపిరి పీలుస్తాడు. కాని దీర్ఘంగా, బలంగా గాలి పీల్చడం వల్ల ప్రాణానికి శక్తిని పోస్తుంది. పైపైకి గాలి పీల్చడం వల్ల బలం పూర్తిగా రాదు. ప్రాణాయామం సాధన గాలి పీల్చడం అలవాటు చేస్తుంది. గాలి ఎక్కువగా పీల్చడమువల్ల మెదడుకు శరీరానికి లైంగిక శక్తిని బలాన్నిస్తుంది.

నాసికా పుటాలను మూసుకుని (మొదట కుడి బొటన వ్రేలుతో కుడి నాసికా పుటాన్ని మూసి ఎడమ నాసికా రంధ్రముతో గాలిని పీల్చాలి. ఆ తరువాత కుడిచేతి మొదటి వేలుతో ఎడమ నాసికా పుటాన్ని పది సెకండ్లపాటు మూయాలి. ఈ విధంగా ఊపిరి ఎక్కువ పీల్చడానికి సాధన చేయాలి. మొదట పది సెకండ్లు పీల్చడము కొన్నాళ్ళ తరువాత 20 సెకండ్లు ఇట్లా గాలిని పీల్చడము అలవాటు చేసుకోవాలి. ఒకసారి ఓం అని ఉచ్ఛరిస్తే ఒక సెకను ఎన్నిసార్లు ఉచ్చరిస్తే అన్ని సెకన్లు ఊపిరి బిగబెట్టినప్పుడు డాక్టర్లు ఊపిరి బిగబట్టాడా, మరణించాడా కనుక్కోలేరు.

ప్రాణాయామ సాధనవల్ల శరీరము ఆరోగ్యముగానూ, ధృడముగానూ వుంటుంది. ఆకలి, జీర్ణము, ధైర్యము, ఉత్సాహము కలుగుతుంది. శరీరములో దుర్వాసన తొలగి

కమ్మని వాసన వస్తుంది. అందముగా చక్కగా శరీరము మారుతుంది. కుండలిని ద్వారా శరీరములో వెచ్చదనాన్ని చల్లదనాన్ని కలిగించవచ్చు. ప్రాణాయామము ద్వారా శక్తి పొందవచ్చని శాస్త్రకారులు కూడా గుర్తించారు.

ప్రాణాయామము చేస్తూ కళ్ళు మూసుకుంటే కుండలిని శక్తినికూడా క్రమంగా పొందవచ్చు. చాలామంది గాలి గట్టిగా పీల్చకపోవడము వల్ల శరీరములో ఆక్సిజను తక్కువవుతుంది. అది బలహీన పరుస్తుంది. ఎక్కువగా ఊపిరి పీల్చడము వల్ల స్త్రీ, పురుష మర్మాంగాలు బలపడతాయి. పరుపుమీద పండుకుని శరీరము మీద వున్న బట్టలను వదులుచేసి ఊపిరి పీల్చడము అలవాటు చేస్తే చాలు. అదే అలవాటు అవుతుంది.

పది సెకండ్లు ఊపిరి బిగపట్టి 10 సెకండ్లు ఊపిరి బలముగా పీలిస్తే అదే సాధన. ఈ విధంగా 10 సార్లు, 20 సార్లు, 30 సార్లు పెంచుకుంటూ వెళ్లాలి.

కుండలిని యోగానికి ఇది ముఖ్య సాధన. మూలాధార చక్రము పైన స్వాధిష్ఠాన చక్రము వుంటుంది. దానికి పొత్తికడుపుకు మధ్య మణిపూర్వక చక్రముంటుంది. ప్రాణాయామము ద్వారా చైతన్యవంతంగా వుంటుంది. అనాహత చక్ర ఇంకా ఎన్నో చక్రాలు వున్నాయి. ఇవన్నీ కుండలిని యోగలో తెలుసుకుందాము. విషుద్విచక్ర, ఆధునిక చక్ర రెండు కళ్ళమధ్య వుంటుంది. డాక్టర్లకు శరీరములో ఏ భాగం ఏమి పనిచేస్తుందో తెలియదు.

ఆజ్ఞచక్రము కొన్నివేల మైళ్ళ దూరములో ఏమి జరుగుతుందో చూడగలదు. దీనినే సహస్రచక్ర అని కూడా అంటారు. దీనికి చైతన్యవంతమయిన శక్తి కలిగివుంటే ఆ వ్యక్తి ఎన్నో మహత్తర శక్తులను పొందుతాడు. మనిషి ప్రజ్ఞతో ఉపాయంతో శక్తిని సాధించి కొందరు మంచికి, కొందరు చెడుకి ఉపయోగిస్తారు. 90 వేల మంత్రాలు, తంత్రాలు సంబంధించినవి వున్నాయి.

52 శక్తి కేంద్రాలు తంత్రను బోధిస్తాయి. నూటతొంభై రెండు తాంత్ర పాఠశాలలున్నాయి. నూటతొంభై రెండు తాంత్రిక పాఠశాలలు, విష్ణుక్రాంత 164 పాఠశాలలు, 64 రధక్రాంత, 64 అశ్వక్రాంత పాఠశాలల్లో తంత్రశక్తి బోధిస్తారు. బౌద్ధులకు తంత్రబోధన నాలుగు బాగాలుగా విభజించారు. 1) క్రియ 2) చర్య 3) యోగ 4) అనుత్తర. ఈ విభాగాలు నాలుగు బౌద్ధులు ఉపయోగించే తంత్రసాధనలు.

అన్ని మతాలవారు తంత్రశక్తిని అంగీకరిస్తారు. ప్రపంచ చైతన్యాన్ని శక్తిపూజలో దక్షిణమార్గి, వామమార్గి అని కుడిచేతిని ఎడమచేతిని పూజించేవాళ్ళను అంటారు. తంత్ర అనే పదము తనే అనే పదమునుంచి రూపొందింది. తనే అనగా వ్యాపింపచేయడం. దక్షిణ మార్గిలో శక్తిని పుష్పాలతో పూజిస్తారు. ప్రమిదలు వెలిగిస్తాయి. వామమార్గిలో శక్తిపూజ బహిరంగముగా చేయరు.

తంత్రశక్తి సాధకుడికి మాత్రమే మేలు కలుగచేస్తుంది. భూమిని స్వర్గంగా మారుస్తుందని మాత్రం చెప్పరు. మనిషి కష్టాలను సాధించగలిగిన శక్తి తంత్ర ద్వారా సాధ్యం. మానసిక శక్తిసాధన ద్వారా పొందవచ్చున్నది నిర్వివాదాంశము. మనము కొంచెం ఆలోచిస్తే అంత

సూక్ష్మమైన మెదడులో ఎన్ని విశేషణాలు వున్నాయో ఊహించలేము. మనిషి మనసు ఆత్మ, అంతరాత్మ అని రెండు భాగాలుగా చేశారు. ఆత్మ ఒక వంతు, అంతరాత్మ తొమ్మిది వంతులు ఉంటుంది.

అంతరాత్మ మనిషి చైతన్యానికి, తెలివితేటలకు, కార్యసాధనకు దోహదం చేస్తుంది. అంతరాత్మ సలహా స్వీకరించగలదు. సలహా ఇవ్వగలదు. ఎవరితో ప్రమేయం లేకుండా తనంతట తాను నిర్ణయించగలదు. మనిషి ప్రవర్తన మార్పులు చేర్పులు అంతరాత్మ ప్రభావమే.

మనిషి అంతరాత్మ ఇతరుల సలహాను గ్రహించగలిగి సవ్యమైన మార్గములో నడిపించగలదు. ఎందుకు చేశావని ప్రశ్నించడముకన్నా ఇలా చేస్తే బాగుంటుందని అంతరాత్మకు సందేశం ఇవ్వవచ్చు. సలహాగా కాక కారణాన్వేషణ అయినప్పుడు ఆ మాటకు శక్తి వుండదు. ఆలోచనలకు కాళ్ళుంటాయి. విమర్శలకు కాళ్ళుండవు.

పరిశీలిస్తే మనకి ఏదో ఆలోచన తడుతుంది. అది పెరిగి పెరిగి పెద్దదవుతుంది. మనం అనుకోకుండా దాని కనుగుణంగా నడుచుకుంటాం. అయితే సక్రమమయిన పద్ధతిలో సాధన చేస్తే క్రమశిక్షణ పాపరహితమయిన భావాలు కలుగుతాయి. అందుకే సలహాను ఇవ్వాలేకాని విమర్శించకూడదు.

ప్రతి మనిషి విమర్శనెదుర్కోడానికి ప్రయత్నిస్తాడేకాని మంచిని గ్రహించలేడు.

భయం అన్నది కేవలం ఊహాజనితము, ఎటువంటి సలహానయినా ధైర్యంగా చెప్పవచ్చు. తంత్ర సాధన ప్రకారం అంతరాత్మతో ప్రతిక్షణం సంబంధం పెట్టుకోడానికి ప్రయత్నించాలి. కొంతమంది మనసా అని పిలుస్తారు. మీరు ఏ పేరుతోనయినా పిలవవచ్చు. కాళికా అని పిలిస్తే ఇంకా మంచిది. "కాళికా! నీవూ నేనూ ఒకటే! నేను నీ భక్తుణ్ని! నా కోరిక తీర్చు" అని ప్రార్థించాలి. నిద్రపోతున్న అంతరాత్మ మీ మాటలతో మేలుకొంటున్నట్టుగా ఊహించుకోండి.

జరగవలసినదేమిటో మీ మనసులో చిత్రించుకోండి, ఊహకు చిత్రణకు తేడా వుంది. పదిహేను, ఇరవై నిముషాలసేపు చిత్రించుకున్న తరువాత అయిదు నిముషాలసేపు విశ్రాంతి తీసుకోండి. నమస్కారాలతో అభినందించండి. ఈ విధంగా మీ అంతరాత్మతో మాట్లాడడము నేర్చుకోండి. నేలమీద కూర్చుని రెండు చేతులు జోడించి, రెండు కాళ్ళు దగ్గరగా పెట్టుకుని పూజ మొదలుపెట్టాలి.

చిత్రించుకోవడము వల్ల ప్రత్యేకమయిన శక్తి వస్తుంది. అనుభూతి కలుగుతుంది. తద్వారా కోరిక త్వరగా తీరడానికి అవకాశమున్నది. అంతరాత్మ సోమరితనముగా కూర్చోదు. ఎప్పుడు ఏదో ఆలోచనలు వస్తూ వుంటాయి. దానికి మీరు కావలసి వస్తుంది. అందుచేత మీరే ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనలతో అంతరాత్మకు మేత పెట్టండి.

ఆలోచనా రహితముగా వుండడం చాలా ప్రమాదము. సంభోగ సమయంలో స్త్రీ, పురుష అంతరాత్మలు చైతన్యవంతంగా వుండి అవసరాలను గుర్తిస్తాయి. అంతరాత్మను అదుపులో పెట్టుకోడానికి మనస్సు సరి అయిన స్థితిలో వుంచాలి. వ్యక్తిగత వికాసము,

బలము, ఆరోగ్యం, మానసిక శక్తి వస్తుంది. మీకు మీరే ఆశ్చర్యపోతారు. తనను తాను తెలుసుకోవడం అంటే పరమాత్మను తెలుసుకోవడం అన్నమాట.

మనసును నిర్మలంగా వుంచుకోవడం, మెదడుకు మేత ఇవ్వడం, విశ్వాసము కలిగి వుండడం, చిత్రించుకునే అలవాటు వుండడం వల్ల అనుకున్న పనులు త్వరగా సాధించవచ్చు. మనసు అదుపులో పెట్టుకోవడమంటే ఇదే, ఎన్నో విషయాలు విపరీతంగా ఆలోచించే దానికి బదులు జరగవలసినదాన్ని మానసికంగా చిత్రించుకోవడం మంచిది. ఆలోచనను చిన్నాభిన్నం కాకుండా ఒక కట్టుదిట్టమయిన పద్ధతిలో వుంచగలిగినదే మంత్రం. మంత్రం యొక్క ప్రత్యేకత అదే.

మంత్రశక్తి చిత్రమయినది. ఉచ్చరించేవాడికి అర్థము కాకపోయినా అది అంతరాత్మలో పనిచేసి కార్య సాధనకు అవకాశమిస్తుంది. అన్ని భాషలకు మూలమయిన సంస్కృతములో మంత్రాలు వున్నాయి. ఏఏ సందర్భాలలో ఏయే మంత్రం ఉచ్చరించాలో స్పష్టంగా మన పూర్వులు వెల్లడించారు.

దయ్యాలు భూతాలను తరిమేయడానికి, పిలిపించడానికి విషసర్పాల బారి నుండి రక్షించడానికి, మనస్సు శక్తివంతం చేయడానికి గర్భస్తవము నుంచి చచ్చేవరకు ఎప్పుడు ఏ మంత్రం వుచ్చరించాలో స్పష్టంగా మన పూర్వులు రాసి పెట్టారు. ఇది చాలా అదృష్టం. మానస్ అంటే ఆలోచించడం, త్రాణ అంటే రక్షించడం. ఈ రెండింటి కలయిక మంత్రం అయింది. సాంఖ్యశాస్త్రం ప్రకారం శబ్దం, జపం, వీటి కదలికలు శక్తిని ఇస్తాయి. ముఖ్యముగా శబ్దం అంతరాత్మను కదపగలదు.

సాధన పట్టుదల ఓపికతో మంత్రాలను జపిస్తే తప్పకుండా శక్తి వస్తుంది. ఒక్కొక్క మంత్రానికి ఒక్కొక్క అర్థం వున్నది. "రం" అంటే అగ్ని "హ్రీం" అంటే హృదయం. "క్లీంగ్" అంటే లైంగిక శక్తి అన్నిటికంటే మంచి మంత్రం ఓం. అది బ్రాహ్మాదిక శక్తి నిస్తుంది.

క్షత్రియులకు "స్రింగ్" వైశ్యులకు ఇంగ్ అని మంత్రం. ఈ మధ్యనే వైద్యశాస్త్ర నిపుణులు మంత్రశక్తి పరీక్షించి రోగాలు నయంచేసినట్టు ఒప్పుకున్నారు. బొంబాయిలో ఇద్దరు మంత్రవేత్తలను పిలిపించి "ఖ్రీ" అనే వ్యవసాయ క్షేత్రాన్ని మంత్రశక్తితో సుక్షేత్రంగా మార్చారు. మంత్ర జలంతో ఈ క్షేత్రంలో పంటలు పండించారు. మామూలు పొలాల్లో పదివేల కిలోగ్రాములు టమోటాలు పండుతూ వుంటే, మంత్ర జలంతో సాగు చేయబడిన పొలంలో ముప్పయివేల కిలోగ్రాముల టమోటాలు పండినాయి.

అందుకే ఖాత్రీ కేంద్రంలో మంత్రశాస్త్ర అభ్యాసానికి పదిహేను మంది పట్టభద్రులను ఉచిత వేతనము పారితోషక వేతనాలతో ఏర్పాటు చేశారు. మంత్రం కేవలం పదసముదాయం కాదు. మంత్రం యొక్క శబ్దం శక్తి ఉత్పాదనకు మూలం. మంత్రాలతో యంత్రాలను (తాయెత్తులను) చేయవచ్చు. ఆ యంత్రంలో మంత్రశక్తి కుదించి మనిషి ఉపయోగానికి ఇవ్వవచ్చు.

యోని అన్నిటికంటే మంచి మంత్రమని తంత్రవేత్తలంటారు. యంత్రాలు రేకుమీదగాని, కాగితం మీద గాని చిత్రించవచ్చు. జపముతో యంత్రాన్ని శక్తివంతముచేసి వాడాలి. స్పష్టముగా మంత్రోచ్ఛరణ చెయ్యగలిగినవారు నిష్ఠతో జపము చేసి మంత్రం ఇస్తే అది ధరించిన వాళ్ళకు సత్ఫలితాలను ఇస్తుంది. ఉచ్చారణలో లోపం వుంటే మాత్రం పనిచేయదు.

పళ్ళు ఊడినవారు, నత్తి వున్నవారు మంత్రోచ్ఛరణ చేయలేరు. ఉచ్చారణకు అంత ప్రాముఖ్యత వున్నది. యంత్రాలకు జపంతో, పూజతో శక్తినిచ్చి ఇతరులకు ఇచ్చినప్పుడు అవి వారికి రక్షణగా వుంటాయి. యంత్రాలు ఇచ్చేవారు అయిదు రకాలుగా శుద్ధి పొందాలి.

ఆత్మశుద్ధి, ద్రవ్యశుద్ధి, కాళికా మంత్ర శుద్ధి, స్థానశుద్ధి, ఈ శుద్ధి అయిన తరువాతనే మూడడుగుల స్థలం నిర్ణయించుకొని శుద్ధి చేయబడిన ఆ స్థలంలో (మంత్రముతోనూ, మాలిన్యము లేకుండా) చక్రాన్ని గీయాలి. దాన్ని అయిదు భాగములుగా చేయాలి. ఒక భాగం మీద కూర్చుని రెండవ భాగంలో కాళిక బొమ్మ యంత్రాన్ని వుంచాలి. అయిదు సమభాగములుగా గాక హెచ్చు తగ్గులుగా ఈ క్రింది అవసరాలకు సరిపడేట్టు విభజించాలి.

మూడవ భాగంలో పూజా ద్రవ్యాలు వుంచాలి. నాలుగవ భాగంలో గంట ఇతర వస్తువులు వుంచాలి. అయిదవ భాగం కాళిక వెనుక జ్యోతులనుంచాలి. జ్యోతులు వెలుగుతుండగా శంకును వూది, పళ్ళు, అన్నం, నైవేద్యం పెట్టి జపం చేయాలి. కూర్చుని మంత్రాలతో ప్రార్థించాలి. పగటిపూట తూర్పు ముఖంగా కూర్చుని ప్రార్థించాలి. కుడిచేతివైపు దక్షిణం, ఎడమచేతివైపు ఉత్తరం వీపువైపు పడమర వుండేట్లుగా కూర్చుని ప్రార్థించాలి.

లైంగిక శక్తి, శరీరం, అంతరాత్మ ఈ మూడింటిని మంత్రశక్తి ద్వారా ఏకంచేసి వాటి శక్తిని సాధించడమే తంత్ర.

దేవుడు లేదు, దెయ్యంలేదు అని అడ్డంగా మాట్లాడేవాళ్ళను కూడా అర్ధరాత్రి స్మశానానికి వెళ్ళమంటే భయపడతారు. ముచ్చెమటలు పోస్తాయి. తంత్ర సాధన ఇలాంటి భయాన్ని పోగొట్టి, మీకు ధైర్యాన్నిచ్చి, శక్తిని ఇవ్వగలదు. స్త్రీని పూజించి ఆనందింపచేసేవాడికి అన్ని పనులు జరుగుతాయి. ఈ విషయాన్ని ఆధునిక శాస్త్రకారులు కూడా ఒప్పుకుంటారు. అనేకచోట్ల అన్నీ మందులు వాడిన తరువాత మంత్రోచ్చారణతో నయం చేసిన సందర్భాలు వున్నాయి. ఒకరి సంగతి ఎట్లావున్నా ఎవరికివారు సాధన చేసి ఫలితాన్ని పొందవచ్చు.

శరీరము - మనస్సు

మనిషి అదుపులో వెలుతురు, వేడి చల్లదనం, చెదరగొట్టడం-నీడ మొదలగు ప్రకృతి శక్తులున్నవి. చావు, ఆరోగ్యం, రోగం, ప్రేమ అసహ్యం, డబ్బు-దరిద్రం ఇవన్నీ కూడా మనిషి అదుపులో వున్నవే ఈ విషయం చాలామందికి తెలియదు.

ఆలోచనాశక్తి వున్నా మనిషి గతాన్ని-ప్రస్తుతాన్ని భవిష్యత్తును అర్థం చేసుకోడానికి ప్రయత్నించడు. దేవుడు, దెయ్యం, రాక్షసి, భూత ప్రేత పిశాచాలు, అద్భుత శక్తులు

వాటన్నింటికి సహకారం సాధించే అవకాశాలు వున్నప్పటికీ ప్రయత్నించడు. శరీరమే కాక తన ఆత్మను జీవాత్మను, రూపాన్ని ఎక్కడికిపడితే అక్కడికి పంపవచ్చును. పనులు చేయించవచ్చు. మనిషి శరీరం చేయలేనిది ఆత్మశక్తి చేయిస్తుంది.

ఎత్తు-దూరం, వాతావరణంతో నిమిత్తం లేకుండా ఆత్మ స్వరూపం ప్రయాణం చేయగలదు. ఎంత వేగంగానయినా పోగలదు. చిత్రవిచిత్రమయిన శక్తులు సాధించగలదు. కలలను నిజం చేసుకోవచ్చు. కష్టాలను గట్టెక్కవచ్చు.

మనిషికి శరీరమూ-మనసూ వుందని మనకు తెలుసు. అతడి ప్రకృతికి కారణం అతనెప్పుడూ ఆలోచించి వుండడు. జెనవిద్యలో మధ్య ప్రాచీనంలోని సూథలు ఎక్కువగా ఈ విషయానికి ప్రాముఖ్యం ఇచ్చి ఆలోచిస్తారు.

సూథలు మనిషి-మనసు శక్తులమీద ప్రత్యే శిక్షణ ఇస్తారు. చేయి క్రింద వెలిగించిన కొవ్వొత్తి పెడతారు. అమ్మబాబాయ్ కాల్చేస్తున్నారు అని మొదట మనిషి గోల చేస్తాడు. అయ్యా నీ శరీరం నీది కాదు. ప్రస్తుతము నువ్వు తలదాచుకొన్న గూడు మాత్రమే అని మళ్ళీ చురక తగిలిస్తాడు. బాబోయ్ తగలబడిపోతూంది అని అరుస్తాడు మనిషి, అయ్యా చెయ్యి నీదికాదు నువ్వు ఉపయోగించే ఒక సాధనం మాత్రమే అంటాడు జెనా బోధకుడు. మనం అనుకున్నట్టు మన శరీరం మనది కాదు. మనం నివసిస్తున్న పంజరం ఇది. మనసు విశాలమయింది. శరీరంలో ఇమిడి కేవలం శరీరానికి పరిమితమయిన ఆలోచనా మాత్రమే వుండదు. మనసులో ఆ ఆలోచనలో శరీరం-నువ్వు-ప్రపంచం యెన్నో విశేషాలు.

పోనీ ఆలోచనలన్నీ తన గురించే వస్తాయా! ఉహు, ఎన్నో అందరి నడిచినా, నిలచినా, నిద్రపోయినా ఏవో ఆలోచనలు మనసులో వస్తూంటాయి. కేవలం మనసులో వస్తున్న ఆలోచనలను గుర్తిస్తున్నది మనిషి మాత్రమే.

ఆలోచనలను, ఆవేశాలను ఆపగలిగిన శక్తి మీకు లేదు. ఆలోచనలు ఆవేశంగా మార్చుకోవచ్చు. ఆవేశాన్ని ఆలోచనగా మార్చుకోవచ్చు.

శరీరం సంగతి ఆలోచించండి. పుట్టినప్పటి నుంచి వయసుతోపాలు శరీరంలో మార్పు వస్తుంది. గుడ్డి, చెవుడు, అరుచి, అచేతనం, వాసన గ్రహించలేకపోవడం, పక్షపాతం ఎన్నో మార్పులు వస్తాయి. కాని ఆలోచన ఆత్మ దాని దారిన అది నడుస్తూనే వుంటుంది.

ఈ విషయం గుర్తించడమే జెన్‌లో ప్రధానం (జెన్ విద్య సాధనల వివరం టిబెటిన్ జెన్ విద్య "పుస్తకం-అంబడిపూడి చదవండి) ఈ ఆత్మపరిశీలనా జ్ఞానం రావడం మనిషిలో మార్పు వస్తుంది.

మనిషి రెండు ప్రపంచాల మధ్య వుంటాడు. మానసిక ప్రపంచం, శారీరక-భౌతిక ప్రపంచం ఈ భౌతిక ప్రపంచంలో ఇల్లు, దేశం-ప్రపంచం సెకండు హ్యాండు పుస్తకంలా అందరిలో మీరొకరు.

కాని మానసిక ప్రపంచం అలాకాదు. మీరు, మీ శరీరం, వ్యక్తిత్వం, మంచి, చెడు, విచక్షణా, జ్ఞాపకాలు, కోపం, ఆవేశం ఎన్ని భావాలు అయితే మనిషికి ఇటు మానసిక

ప్రపంచం గురించి కొన్ని భౌతిక ప్రపంచం గురించి కాని పూర్తిగా తెలియదు.

ఆలోచిస్తే ఈ శరీరం మధ్య అన్నీ గుర్తిస్తాము. మనసు వ్యాపించనిచోటు లేదు. తెలియని విషయంలేదు. సాధనతో మనసు గురించి గొప్ప గొప్ప విషయాలను బయటకు తీయవచ్చును. అందరికీ ఇది సాధ్యము కాదు.

కొందరికి తేలికగా అవగాహన వుంటుంది. కొందరికి కొంత వ్యవధి కావాలి. ఉదాహరణకు కలలో అన్ని తేలికగా కనిపిస్తాయి. వేగంగా, ఎత్తుగా, కఠినంగా అన్నిటిని అధిగమిస్తుంది. అదే మనం తెలివిగా వుండే కలలు పోయినంత దూరం పోలేముకదా.

కలలో కొత్త పాత ఏమీ లేదు. భౌతిక ప్రపంచంలో వాడు వీడు అని తేడాలు కనిపిస్తాయి.

చూపు, వినుట, రుచి, వాసన, భౌతిక ప్రపంచములో కాక ఊహ ప్రపంచములో అనుభవించగలిగినప్పుడు ఎన్నో అద్భుత అనుభవాలను పొందుతాము. దీనికి సాధన మానసిక కేంద్రీకరణ అవసరం.

పాశ్చాత్యులకు మానసిక శక్తి గురించి అంతగా తెలియదు. కనిపించేదే నిజమని అనుకుంటారు. కాని ఒక్క విషయం మాత్రం ఒప్పుకోక తప్పదు. ఊహకు, ఆలోచనకు అంటే మనసుకు అందని చోటు వుండదు. కాని శరీరం వ్యాపించే చోటు వరకే దాని ప్రభావం పరిమితము అంటే కనబడే శరీరముకన్నా కనబడని మానసిక శక్తి ప్రభావము హెచ్చన్నమాట.

మనిషి శరీరం కేవలం పనిముట్టు మాత్రమే. మనసు ఆలోచన వ్యాపించినంత వేగంగా వ్యాపించదు. మెదడు ఆలోచన చైతన్యం లేకపోతే శరీరం ఒట్టి తిత్తిలాంటిది. అంటే చైతన్య-ప్రాణం శరీరమనే సంచిలో దాగి వున్నది. అనుగుణమయిన పరిస్థితులు లేకపోతే శరీరం కృంగి, కృశించి శిథిలమవుతుంది. కానీ శరీరంలో జీవుడు మాత్రం యదేచ్ఛగా తిరుగుతూంటాడు. ఒక లోహం పళ్ళెం మీద ఇసుక చల్లితే అతి చిన్న శబ్దం వస్తుంది. గుర్తించటం కష్టం.

మానసిక శక్తి ననుసరించి జీవుడు లేక ఆత్మ పర్యటిస్తుంది. మనం నిద్రలో ఎన్నో కొత్తచోట్లు, కొత్త మనుషులను చూస్తాము. మీ ఆలోచనలు అన్ని గమనిస్తారు. కాని ఆ దృశ్యం మీ అదుపులో వుండదు. మీ ఆలోచనలన్నీ చిత్రరూపం ధరించవచ్చు.

దృశ్యం తరువాత దృశ్యం కదిలిపోతుంది. ఏ మాత్రం మెలకువ వున్నా చెదిరిపోతుంది. అలాకాక ఇంకా స్వప్న ప్రపంచంలోనే వుండి ఇంకా ఎన్నో విచిత్రాలు చూస్తాము. దైహిక ప్రపంచముతో సంబంధం వుండదు. ఇహలోకంలో మెలకువ పూర్తిగా పోయినప్పుడు స్వప్న ప్రపంచములో మెలకువతో కదులుతాము.

సూక్ష్మంగా చెప్పాలంటే శరీరం వదిలి విశాల ప్రపంచములో తిరుగుతాము. మాట్లాడుతాము. సలహాలు పొందుతాము. కొత్తవిషయాలు గుర్తిస్తాము. అయితే శరీరం కదలిక వాతావరణంలో మార్పులు శబ్దాల వల్ల ఈ స్వప్న ప్రపంచములో చెదురు మదురు దృశ్యాలు చూస్తాము.

అందుకే ఒకదానికి ఒకటి పొంతనలేని విషయాలు అందులో సగం జ్ఞాపకం వుండవు. ఊహ వేరు, ఆలోచన వేరు, ఆశ వేరు, అభిప్రాయం వేరు, మెలకువతో వున్నప్పుడే వీటన్నింటికి సమన్వయం చేయలేము. అలాంటిది నిద్రావస్థలో చేయగలగడం మాటలా?

స్వప్నావస్థవేరు–మానసిక ఊహా చిత్రం గాని పోకడ వేరు. మన ఆలోచన ప్రకారం నడిచేది మన ఆలోచన చుట్టూ తిరిగేది స్వప్నావస్థ జీవుడి కదలిక మానసిక కేంద్రీకరణ, మానసిక చిత్రీకరణ దృశ్యాలు రావడం వేరు.

ఈ రెండింటికీ తేడా గమనించగలగడం, ఈ స్థితిని జ్ఞాపకం పెట్టుకోగలగడం సాధ్యమే! ఇది సామాన్యులకు చేతకాదు. కొంత సాధన పరిశీలనలో స్వప్నావస్థ, మానసిక చైతన్యం, జీవుని పోకడలు గుర్తించగలం.

వినడం, రుచి, వాసన, కూడా అనుభవించగల స్థితికి రాగలము. కలల్లో చూడడమేకాని, మాటలు వాసన సామాన్యంగా గుర్తించరు. బొమ్మలు కదులుతాయి, మాట్లాడుతాయి. కొందరికి మాటలు కూడా వినిపించవు. వాసన గమనించే స్థితికి రావడం గొప్ప విషయమే.

సాధనతో మనం వాసన సృష్టించుకోగలిగితే పరిసర మాలిన్య దుర్గంధాలను అసహ్యించుకొని బాధపడే ప్రమాదం తగ్గిపోతుంది. ముందు ముందు ఏమి చేయాలో ఆలోచిద్దాం.

మనిషి మానసిక స్థితిని బట్టి సాధన, సాధన ఉధృతాన్ని బట్టి ఫలితమూ వుంటుంది. అంటే మానసిక స్థితి అంటే చైతన్యం. చైతన్యం అంటే మేధస్సు అనికూడా చెప్పుకోవచ్చును.

మనకు కనిపించేదే నిజం అన్న మూఢ విశ్వాసంతో మన శక్తుల్ని మనం గమనించలేని స్థితికి వచ్చాము. ఇది చాలా ప్రమాదకరమైన స్థితి.

మనకు తెలుగు చదవడం వచ్చు. అరవం చదవడం రాదు. అది ఎవడో చదివిన దాని భావవిన్యాసాలు అతడ మొహంలో కనిపిస్తే వాడు పిచ్చివాడు అనగలమా? కాని నాగరికత పేరుతో మూఢత్వం ఆవహించింది. మనకర్థం కానిది అబద్ధంగా అనుకొంటాము.

లెక్కలు నేర్చుకోడానికి, జాబులు వ్రాయడానికి కనీసము నాలుగు సంవత్సరాలు చదువుతాము. కాని మన శక్తికి సంబంధించిన రహస్యాలు స్వీకరించడానికి మనకు ఆలోచన వుండదు. మన శక్తి మనకు తెలియదు.

తెలుసుకోడానికి ప్రయత్నించము. మీరు బహిరంగముగా ఎన్ని విషయాలు తెలుసుకొంటారు. శారీరక శక్తి కంటే మానసిక శక్తి హెచ్చు. ఇంత నాగరికత అభివృద్ధి చెంది–యాంత్రికమై పురోభివృద్ధిలో వున్న మనం మన కంప్యూటర్ల కంటే మనిషి మెదడు చాలా శక్తివంతమైనది.

స్థలాన్ని ఆక్రమించి, నానా ఆర్భాటాలతో కంప్యూటర్ సాధన కంటే కూడా ఎనిమిది ఔన్సల థాల్మన్ మెదడులో శక్తి ఎక్కువ, ఊహకు వున్న శక్తి అపారమయింది. విశాలమయింది. ఈ శక్తిని కొలవడానికి పరికరాలు లేవు. ఎంతటి ఆలోచనా శక్తినయినా

ఇముడ్చుకోగల మానవ మేధస్సుకు ప్రతిసృష్టి ఎవరు చేయగలరు! ఆలోచనలు, ఆవేశము సక్రమంగా లేకపోతే రోగాలు, పుళ్ళు, పుట్టలు వస్తాయి.

సక్రమంగా మెదడు పనిచేస్తే గొప్ప ఆలోచనలు రాబడి నాయకత్వం ఏది కావాలంటే అది సాధించవచ్చును. హిట్లర్ సంగతి ఆలోచించండి. చదువురాని పేద అబ్బాయి, మానసికశక్తిని సాధించిన ఐరోపా ఖండాన్ని గజగజ లాడించాడు.

అట్లాంటి శక్తి ప్రతివాడిలో వుంటుంది. అది ఉపయోగించుకోవాలి. శక్తికి మూలం మనసు, మేధస్సు అద్భుత శక్తిని సృష్టించగలదు. మనసులో పుట్టిన శక్తి శారీరక శక్తికన్నా గొప్పది. ఆశ, ఆవేశము, కోరిక బలమయిన శక్తి ఉత్పత్తికి కారణమవుతుంది. శరీరానికి వున్న అవధులు మనసుకుండవు.

ఎక్కడపడితే అక్కడ ప్రసరించవచ్చు. మనసుండాలిగాని మార్గాలెన్నో... ఈ సాధనలో ఇతర విషయాలు క్రమంగా మాయమవుతాయి. మనసు కేంద్రీకరణ అవుతున్న కొద్దీ శారీరకంగా కొంత మార్పు వస్తుంది.

ఊహా ప్రపంచంలో విహరిస్తుంటే ప్రమాదాలకు గురికావలసి వస్తుంది. ఉదాహరణకు మీరు నడుస్తూ ఏదో విషయంపై మనసు కేంద్రీకరిస్తే బస్సు గుద్దుకుంటుంది. మరేదయినా ప్రమాదం జరగవచ్చు.

అంచేత–మానసిక కేంద్రీకరణ ప్రయత్నం ఒకచోట కుదురుగా కూర్చుని చేయాలి. ప్రారంభం, ముగింపు ఒకచోటనే జరగడం మంచిది. అందుకే ఏకాంతం–ఏకాగ్రత అవినాభావ సంబంధంగా చెబుతారు.

రోగి మానసిక స్థితికి ఆరోగ్యవంతుని మానసిక స్థితికి తేడా వుంటుంది. ఈ రోగం నయం కావడానికి ముందు రోగికి నమ్మకం కావాలి. ఈ రోగంతో నేను చస్తానని భయపడే రోగికి పడిశం కూడా చావును తెచ్చి పెట్టగలదు.

కొంతమంది నిద్రలో చనిపోతారు. కలలుకంటూ అందులో భయం లేదా చనిపోయినట్లు భావించి చనిపోతారు. కొందరు మేల్కొనేవుండి భయతో చచ్చిపోతారు. ఫిలిఫైన్స్‌లో కలలువచ్చే ప్రమాదాలను పరిశోధించి చాలా విషయాలు కనుక్కోగలిగారు.

నేను తాగాను అనుకుని కైపు తెచ్చుకొన్నవాళ్ళు, నాకు నొప్పిగా వుందని బాధపడేవాళ్ళు , నేను చనిపోయానని భయపడేవాళ్ళు వున్నారు. (సంకల్ప బలం హిప్నాటిజం ప్రయోగం పుస్తకాలు చదవండి).

ఇప్పటికీ మీకు మానసిక శక్తి– శారీరక శక్తిని గురించి కొంత ఆలోచన వచ్చివుండాలి. ఆలోచిస్తున్న కొద్దీ అనేక విషయాలు తెలుస్తాయి. అనుభవం కూడా వస్తుంది.

సాధన ద్వారా మనరూపాన్ని ఇష్టం వచ్చిన చోటకి పంపవచ్చు. పనులు చేయించవచ్చు. అద్దంలో కనపడే శరీరం కన్నా మానసిక దర్శిని మరింత వివేకంగాను, అనుభవంతో పాటు భవిష్య జ్ఞానాన్ని కూడా కలిగించగలదు.

కబురు పంపడం, రూపాన్ని పంపడం, అనుభూతి కలిగించడం, శరీరంతో

దగ్గరున్నవాళ్ళకు మాత్రమే సాధనం అదే మానసిక శక్తిలో అయితే ఎక్కడికయినా ఎవరిదగ్గరకయినా పంపవచ్చును. అది ప్రయోగించిన మనిషి చేతిలో వుంది.

సాధనతోపాటు మీ తెలివి తోడయితే శక్తిని తెలికగా వాడుకోవచ్చును. తన శక్తిని తాను వాడుకోవచ్చు. ఇతరుల శక్తిని వాడుకోవచ్చు. తాంత్రికశక్తితో శక్తి ప్రయోగం, పరకాయ ప్రవేశం, ఆత్మను అనంత విశ్వంలోకి ప్రయోగించడం మన పూర్వులు అలవాటుపడినదే. దేశాల్లో అద్భుత శక్తులున్న వ్యక్తులున్నారు.

ఈ సాధనలు మీకు తెలియచేయడం మీ కనుగుణమైన ప్రయోగంతో మీరు కృతార్థులు కావడం కోసమే పుస్తకాలు. ఒక గడియారంలో ఎన్ని చక్రాలు, ఒక జీవి శరీరంలో ఎన్నో భాగాలు. మన శరీరంలో మనసులో ఇమిడిఉన్న శక్తిలో పదోవంతుకూడా మనం వాడుకోవడం లేదు.

దీనికి కారణం తెలిసీ తెలియని తనం, మిడిసిపాటు. దినపత్రిక చదివి, ఉపన్యాసం విని అన్నా నాకు తెలుసు అనుకునే మూర్ఖత్వం ఆవరించిన ఈ రోజుల్లో ఊహలు ఎంత తెలివి తక్కువ తనంగా వుంటాయో చూడండి.

భగవంతుడెందుకు కనపడడు? అంటారు. ఎందుకు కనపడాలి. సముద్రం చూడని వాళ్ళున్నారు. ప్రధానమంత్రి భవనంలోకి ప్రవేశం దొరకని వాళ్ళున్నారు. సినిమాతార దర్శనం కోసం చచ్చిపోతారు. అలాంటిది భగవంతుడు వచ్చి, కనపడేదెలా?

సాయిబాబా దేవుడైతే వర్షం ఎందుకు కురిపించడు? ఎందుకు కురిపించాలి? ప్రకృతి దైవ నిర్ణయం – మానవుని పాప పుణ్యాలను బట్టి వాతావరణం వుంటుంది. ఎవరు ఎందుకు మారుస్తారు? మా చిన్నతనంలో ఆడుకునేవాళ్ళం.

మావాడి దగ్గర జేబులో దమ్మిడీ వుండదు. అని వేళాకోళం చేస్తే తెలిసినవాళ్ళు వరసా మాట్లాడేవాళ్ళు కాదు. తెలియనివాళ్ళు గొప్పకోసం నా దగ్గర పదిరూపాయలుంది అనేవారు. వారిచేత ఆ పది రూపాయలు ఖర్చు పెట్టించేవాళ్ళం. అందుకే డబ్బు వున్నాకూడా లేదనే అలవాటు వచ్చింది.

దేవుడులేడని ఖచ్చితంగా నమ్మేవాడికి మీమాంస వుండదు. ఉన్నాడేమో–చూద్దాం అని అంతరంగంలో వున్న వాళ్ళే వాద ప్రతివాదనలు చేస్తారు. దైవం సంగతి దాకా ఎందుకు? మన శక్తిని మనం ఎంతవరకు గుర్తించాము?

చాలామందికి తెలియదు. కనీసం ఆలోచించ గలిగినా కొన్ని ఫలితాలను ఋజువులను చూడవచ్చు అన్న ఆశతో ఈ సాధనలు వ్రాస్తున్నాను.

మానసిక సాధన

మనసు మహత్తరమైన శక్తి కలది. ప్రతివాడు దాని ప్రయోజనం పొందవచ్చు. కేంద్రీకరణ ద్వారా చిత్ర విచిత్రమైన పనులను చేయవచ్చు కేంద్రీకరణకు నాందిగా ఒక వస్తువు మీద దృష్టిని నిలపాలి.

వస్తువు అంటే పూర్తి వివరాలు తెలిసి వుండాలి. కొండ, రైలు, నదిలాంటివి ఎన్నుకోకూడదు. కొత్త వస్తువులు పనికిరాదు. వివరాలు తెలియని ఏ వస్తువు వాడకండి. ఫారేనీరు మానసిక చిత్రాలను చెదరగొడుతుంది.

ఎదురుగా స్పష్టంగా, వివరంగా తెలిసిన వస్తువును ఎన్నుకోండి, చెవుల రింగులు, మొలతాడు బిళ్ళ ఇలాంటివి చూడటం కష్టం. ప్లాస్టిక్ వస్తువులు, కృత్రిమ వస్తువులు కంటికి అందంగా కనిపిస్తాయేగాని మనం వాటి వివరాలు పూర్తిగా తెలుసుకోలేము.

లోహము, రాయి, ఉంగరంలో పొదిగిన రాళ్ళు లాంటివి ఏదయినా సాధనకు ఉపయోగించవచ్చు. వస్తువు నిర్ణయించుకున్న తరువాత తీరికగా ప్రశాంతంగా వుండే చోటు చూచుకోవాలి. సాధనకుముందు ప్రశాంతంగా మనసుండాలి.

టైం అయిపోయింది, త్వరగా వెళ్ళాలి అన్న ధోరణిలో సాధన కూడదు. సాధనకు ముందు మానసికంగా విశ్రాంతి బాగా వుండాలి. ఏ ఆలోచనా బుర్రలో వుండకూడదు.

విశ్వాసము, ఆశాభావం వుండాలి. నిరాశ, నిస్పృహ ఆవేదనతో సాధన పనికిరాదు. ఏ భావము లేకుండా ఇంకెవరైతే ఇష్టమైన మనిషిని దేవుణ్ని తలచుకోవాలి. ఎవరో అమ్మాయి వచ్చి చేయి అందించినట్టు, డబ్బు ఇచ్చినట్టు ఊహించుకొన్నా ఫరవాలేదు. కానీ, బాధ దరిద్రమూ ఆలోచించరాదు. మంచి ఆలోచన, ఉజ్వల భవిష్యత్తు, విజయవంతమైన జీవితం గడిపినవారి కదనం గుర్తుతెచ్చుకోవాలి.

ప్రతి మనిషి యిష్టాయిష్టాలుంటాయి. అంచేత వ్యక్తుల్లో చరిత్ర కంటే దేవుడు తలచుకోవడానికి మంచి మూలము దివ్యచరిత్రము విశ్వాసం శక్తిని పట్టుదలని యిస్తుంది. కేంద్రీకరణ అంటే ముందు ఉల్లాసకరమైన మానసిక స్థితి అవసరము.

ఈ విధమైన ప్రశాంత వాతావరణంలో సాధన మొదలు పెట్టాక ఆటంకాలు అపశృతులు ఎన్నో వస్తాయి. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా అన్నవారు, పిచ్చి అనేవాళ్ళు, హేతువాతం-వితండవాదం చేసే వాళ్ళు, వాతావరణం యింకా ఎన్నో ఆటంకాలు వస్తాయి.

మనిషి ఎంత శక్తి వంతుడని కొలవడానికి పరికరాలు లేవు. పిండి కొద్దిరాట్టెలాగా ఎంత ప్రయత్నిస్తే అంతపని చేయగలడు మనిషి. క్రమంగా మార్పు వస్తుంది. అనుకూలత ఏర్పడింది కదా అని ఎటుపడితే అటు మార్చుకోకూడదు.

ఎవరేది చెబితే అది వినకూడదు. మీ అంతట మీరు మీలో కలిగిన మార్పును గుర్తించాలి. ఒక్కొక్కప్పుడు మార్పు కనిపించకపోవచ్చు. పుస్తకంలో చదివిన విధంగా లేకపోవచ్చు. ఆ విషయాలను పట్టించుకోకూడదు.

ప్రతిరోజూ సాధన క్రమం తప్పకుండా చేయాలి. మీ మనసులో ఆలోచనవచ్చినా, ఆందోళన వచ్చినా ఎదురుగుండా పెట్టుకొన్న వస్తువుతో చెప్పుకోండి. వస్తువుతో చెప్పుకుంటే ఏమి లాభం అది మాట్లాడుతుందా అన్న సందేహం రావచ్చు.

మీకు నాకు ఇతరుల విషయంలో మీ సందేహం నిజం కావచ్చు. కాని ఎవరి విషయంలో వారికి మాత్రం నోరులేని వస్తువులు కూడా ఊరటనిస్తాయి. భావాన్ని

కల్పిస్తాయి. దూరంగావున్న మిత్రుడి ఫోటో, చేతిగుడ్డ, పుస్తకం తలచుకొని మనం దగ్గరున్నట్లు భావించి మాట్లాడుకోడం మీలో చాలామందికి అనుభవమే.

అంచేత మీరెన్నుకున్న వస్తువు ద్వారా మీ సమస్యలకు పరిష్కారం, సందేహానికి సమాధానం పొందగలరు. మీరు సమాధానం పొందలేక పోతున్నారంటే మీకు ఇంకా శక్తి స్థాయికి రాలేదన్నమాట.

కొందరు చేతిలో వస్తువును పెట్టుకొని చూస్తూంటారు. కొందరు నుదుటిమీద పెట్టుకొంటారు. రెండు కళ్ళమధ్య ముక్కు కలిసే భాగంలో (సంకల్పబలంలో వివరాలు ఇచ్చాం చూడండి) వస్తువును పెట్టుకుని రెండు కళ్ళలో చూపును కేంద్రీకరిస్తారు కొంతమంది.

కొంతమందికి ఫలితాలు కనిపిస్తాయి. మరికొంత మందికి త్వరగా కనిపించకపోవచ్చు. లేక ఆ ప్రయోగం ప్రయోజనకరం కాకపోవచ్చును. కదలకుండా కూర్చొని వస్తువును తగుమాత్రం దూరంలో వుంచి దానిమీద చూపునిలపాలి.

చెప్పినంత తేలికగా కాదు. అనువైన స్థలము, వస్తువు, పద్ధతి దొరికేవరకు ప్రయత్నించాలి. ఆవేశంతో ఆందోళనలో ఏమీ చేయలేము. చేసినా విఫలమవుతాయి. అపజయం మరింత ఆందోళన, చిరాకు కలిగిస్తుంది.

దీంతో విచక్షణాజ్ఞానం, విశ్వాసం నశించి, బుద్ధి మాంద్యం కూడా వస్తుంది. ఏం చేస్తారో మీకు తెలియదు. మొదటి రోజు నుంచి శక్తిని పరీక్షించడం మంచిదికాదు. పదిమందిలో శక్తి పరీక్షకు నిలబడరాదు.

ఏకాంతంగా ప్రయోగాలు సాధనలు చేయడంలో ఉద్దేశ్యం అదే! రెండు వాటి మానసిక ప్రభావం పడకూడదు. ఛాయా మాత్రంగానైనా ఊహకు అందకూడదు. వెకిలిగా ఉండకూడదు, అవిశ్వాసము, అసూయ వుండరాదు. శక్తిని సాధించదలుచుకొన్నవారు ఉత్తమ లక్షణాలను అలవాటు చేసుకోవాలి. గొప్పకోసం ఇతరుల మధ్య సాధన చేయరాదు. చీట్లపేక ఆడేవాడు కళ్ళుమూసుకుని పేక ముక్కను (ఆటకు కావలసింది) తీయగలడు. కళ్ళుమూసుకుని రంగులు చెప్పవచ్చు దూరంగా వున్నవారిని గుర్తించడము. దగ్గర్నుంచి క్రమంగా శక్తులు వస్తాయి.

వ్యాయామం చేసిన వస్తాదు కావాలని ప్రయత్నించినా కనీసం కండరాలు మాటవినడానికి ఆరునెలలైనా కావాలి. అలాంటిది మనస్సు చెప్పినట్టు నడిపించడానికి ఎంతకాలం కావాలో ఊహించుకోండి.

కొందరికి ఆలస్యం కావచ్చు. రోజువచ్చే మిత్రులు, జాబులు మొదలైన వాటిని ముందుగా ఊహించి సరిచూసుకోండి. కనపడని చేతివ్రాతను చదవడానికి ప్రయత్నించండి. ఈ రోజు ఫలానా వారి దగ్గర్నుంచి జాబు వస్తుందని ఊహించుకోండి. వచ్చిన జాబులో ఏముంటుందో ఊహించుకోండి.

ఫలితాలను గమనించండి తొలిమెట్టుగా ఈ సాధన మంచిది.

వస్తువును గుర్తించండి

ఒక పువ్వును చేతిలోకి తీసుకోండి. బాగా చూడండి, కళ్ళుమూసుకోండి. ఆ పువ్వును మూసుకున్న కళ్ళల్లో చిత్రీకరించుకోండి కొన్నాళ్ళ తర్వాత పువ్వులేకుండా చిత్రించుకోండి, రంగు వాసన ఆకారం మనోఫలకం మీద కనపడాలి.

ఒక పువ్వును చూస్తూ సగం కళ్ళుమూసుకొని, కొద్ది కొద్దిగా కళ్ళుమూసుకుంటూ మూసుకున్న తర్వాత ఆ పువ్వును చూడగలగడం అలవాటు చేసుకోవాలి. చూస్తున్న వస్తువు కళ్ళుమూసుకోగానే కనపడకపోవడం నుంచి కళ్లుతెరిచినా మూసినా కనిపించాలి.

యిష్టమైన మనిషి కనిపించినట్లుగానే, అవసరమైన వస్తువు కనిపించాలి. లేనివస్తువు కనిపించగలిగిన స్థాయికి వచ్చేదాకా ప్రయత్నించాలి. గుప్పెట్లో వస్తువు వున్నట్లు, గుప్పెడు తెరవగానే కనిపించేలా భావించుకోవాలి. నిజంగా పువ్వుందా చేతికి తగులుతుందా.

వస్తువు బరువు భూమీమీద వుండడానికి పనికి వస్తుందే కాని దాని శక్తికి సంచలనానికి కారణంలేదు. అంచేత చేతికి తగిలిందా లేదా అన్నది కాదు. స్వరూపము కనపడుతుందా కనపడదా అని చూడాలి.

కూర్చుని, పండుకొని ప్రశాంతంగా ఈ ప్రయోగాలు అలవాటుచేసుకోవాలి. మీయిష్టం వచ్చిన వస్తువు, మనిషిని చిత్రించుకోవడం అలవాటు చేయండి. పోరా నేను పిలుస్తున్నానని చెప్పు, అని చిత్రికరించుకొన్న రూపంలో చెప్పాలి.

ఒరేయ్ ఈ రోజురా అని అడగాలి. ప్రియురాలి ఫోటో చూస్తూ యీ పూట నువ్వురావాలి అని అంటే యీ మాట ప్రియురాలికి అందుతుంది. నేను అక్కడుంటే యిక్కడుంటే అని ఊహించుకున్నప్పుడు సరిగ్గా ఆ చోటు ఉండగలగాలి కనిపించాలి.

దృశ్యంలో లోపం లేకుండా కనిపించినప్పుడు సందేశం ఖచ్చితంగా అందుతుంది. వస్తువు చిత్రించడం, గుర్తించడం ప్రయోగించడం గురించి తెలుసుకున్నారు.

ఇలాంటి ప్రయోగంలో ఒక విషయం మాత్రం చాలా జాగ్రత్తగా వుండాలి. ప్రయోగించిన తరువాత ఉపసంహారం కూడా ఖచ్చితమైన నిర్ణయం ప్రకారము వుండాలి. లేకపోతే చాలా ప్రమాదం. శరీరాన్ని యోగశక్తితో బరువు తగ్గించవచ్చును.

అట్లాగే రూపాన్ని శరీరాన్ని వేరు చేయవచ్చు. శరీరంలో కాంతి రూపంగా ప్రయోగార్హం. మనసుపై ప్రభావం కలిగించవచ్చును, భ్రమకాదు.

అప్పుడప్పుడూ ఎవరో వస్తున్నట్టు మెట్లెక్కుతున్నట్టు వేసిన తలుపులు టపటపలాడినట్టు చప్పుడు కనబడుతుంది. కాని ఎవరూ కనపడరు. వేసిన తలుపులు బలంగా నొక్కినట్టు అనిపించడం, తీసిచూస్తే ఎవరూ కనిపించకపోవడం చాలా మందికి అనుభవమే.

చప్పుడుకాగానే తలుపుతీయకూడదు. అలవాటు మంచిదికాదు దొంగలు కావచ్చు, హంతకులు కావచ్చు, అంతకుమించి భూత ప్రేత పిశాచ గణాలు, ఆత్మలు ఏదైనా కావచ్చు అందుకే చప్పుడుకాగానే తలుపు తీయకూడదు.

ఇలాంటి చప్పుడు వినికొందరు కంగారుపడతారు. తలుపుతీద్దామని లేవబోతే ఏదో అటంకం. తలుపు తీస్తే రాదు. తలుపు తీయకుండా ఎవరో లోనికి ప్రవేశించినట్లు అనిపిస్తుంది. వేసిన తలుపులు వేసినట్లే వుండి మనం బయటికి వెళ్ళివచ్చినట్లనిపిస్తుంది.

ఇలాంటి అనుభవాలు కొందరు పరిశీలనా దృష్టితో చూస్తే మరి కొందరు బెంగపెట్టుకుంటారు. ఒక్కొక్క స్థితిలో కొందరికి హఠాత్తుగా దూరంగావున్న వస్తువులు, గోడ వెనకవున్న వస్తువులు ఎవరికి కనపడనివి కనిపించడం మొదలు పెడతాయి.

తల్లి, కొడుకు లోపల ఏంచేస్తున్నాడో కనిపెట్టగలదు. ఆత్మీయులు అభిమానులు అవసర పరిస్థితులలో జ్ఞాపకంవచ్చి ప్రోత్సహిస్తున్నట్టుగా అనుభవం పొందుతారు.

గమ్మత్తు ఏమిటంటే ఆత్మ ప్రయాణం చేయడం మాట్లాడ్డం గురించి చాలామందికి తెలియదు. దూరంగా వున్న మిత్రుడిని తలచుకొని బాధపడితే అతడికి కబురు అందుతుంది.

ఆత్మ, భూతం, ప్రేతం, పిశాచాలు ఇంచుమించు మనుషుల్లాగా కదులుతాయి, కనిపిస్తాయి. రాత్రి కలలో ఏదో జరిగినట్లు అనిపించినది! ఉదయం ఆ రాత్రి స్త్రీ కలలో వచ్చింది నిజమే చూచినట్లుగా చెప్పగలుగుతారు కొంతమంది.

రేపు జరగబోయేది ఈ రోజు దృశ్యరూపంలో కొందరు చూడగలుగుతారు. కుక్కలు, గుర్రాలు, మనుషులూ ఇంకా ఎన్నో చూస్తాము. గుర్రపు పందాలకు పోయే వాళ్ళుంటారు. ఒక పెద్ద మనిషి వచ్చి రాత్రి చారల గుర్రం గెలిచినట్టు కలవచ్చింది అన్నాడు. అయితే చారల గుర్రం మీద పందెంకాయండి అన్నారు.

నిజంగానే చారల గుర్రం గెలిచింది. భవిష్యత్తును సూచించే కలలు చాలా మందికి వస్తుండటం పరిపాటి, నాకేదో అనిపించింది. అందుకే నేను ఇవ్వనన్నాను అంటాడు ఒక పెద్ద మనిషి. రైలెక్కి రేపుపోదామని దిగిపోతాడు మరొకడు. ఆ విధంగా ప్రమాదం నుంచి తప్పించుకొన్న మనుషుల కథ వినేవుంటారు.

కలలను చెదరిపోనీకుండా జాగ్రత్తగా గమనించాలి. మనసు ఎంత దూరమైనా వ్యాపించగల శక్తిగలదని ఇదివరకే చెప్పాను. కలలను శ్రద్ధగా పరిశీలించడం కూడా మంచిది ఎక్కడెక్కడ తిరగడం ఎవరెవరితో మాట్లాడడం ఇవన్నీ రోజువారీ జీవితానికి సంబంధం వుంది.

ఎలాంటికలలు వస్తాయో దాన్ని బట్టి భవిష్యత్తును చెప్పవచ్చును. కొత్త ఆలోచనలు, మార్గాలు, రాబోయే సంఘటనలు కోరికలు ఇతరుల ప్రభావం అన్నీ కూడా పరిశోధించతగ్గవే, అద్భుత శక్తుల సాధనకు ఇవన్నీ ముఖ్యమైన అంశాలే!

ఐదువేల సంవత్సరాల క్రితం భారతీయులు తంత్రశాస్త్రం రూపొందించారు. తేలికగా తాంత్రిక ప్రయోజనం పొందే అవకాశాలను వివరిస్తాను.

ఆరుక్రియలు తాంత్రికయోగం చెప్పుకోవచ్చు. అందులో మొదటి రెండు క్రియలు వైహిక దృష్టిని మళ్ళించేవి. మధ్య రెండు మానసిక కేంద్రీకరణకు సంబంధించినది చివర రెండు క్రియలు తపస్సులాంటివి.

ఈ క్రియలను అనుసరించడం ద్వారా నాగరికత పేరిట ఈనాడున్న మూఢత్వం తొలగడం, ఆవేశం, ఆవేదన తలనొప్పి, నిద్రపట్టకపోవడం, రక్తపోటు, నరాలనిస్సత్తువ లాంటివి బాధల నుంచి తప్పుకోవచ్చు.

ఈ రోజుల్లో ప్రతిది బాధ, ఆవేశం కలిగించేదే నిరాశ నిస్పృహ, మత్తుపదార్థాలు పైపై నున్న బాధలను కొంచెం సేపు మరచిపోయేటట్లు చేస్తాయేగాని శాశ్వతంగా మాత్రం కాదు.

మానసిక ఆందోళనకు మందులు పనిచేయవు. విశ్రాంతి, నిద్ర, యోగసాధన ద్వారా ఆందోళనను తొలగించుకోవచ్చు.

మందులూ, సైన్సు ఉపయోగపడని చోట తాంత్రిక యోగం పనికివస్తుంది.

శరీరాన్ని మనసుల్ని తాజాగా వుంచుతుంది. మనస్సుకు శరీరానికి శక్తినిస్తుంది. నిద్రపట్టనివారికి నిద్ర వచ్చేలా చేస్తుంది.

సుఖసంతోషాలు, తృప్తినిస్తుంది. మానసిక వ్యాధులు రక్తపోటు, డయాబెటిస్, ఆస్తమా, కీళ్ళనొప్పులు, అలర్జీలను తొలగిస్తుంది. ఆత్మవిశ్వాసము ఇతరులపై ప్రభావం గల శక్తినిస్తుంది.

మేధస్సును వృద్ధిచేస్తుంది. చెడు అలవాట్లు పోగొట్టి మంచి అలవాట్లను కలిగిస్తుంది. దాగిన శక్తిని బయటకు తెస్తుంది.

ప్రార్థన యోగం తర్వాత మార్పు తప్పకుండా వుంటుంది. రక్తప్రసారం హెచ్చుతుంది. నరాల నిస్సత్తువ తొలగించి చైతన్యవంతం చేస్తుంది. శారీరకంగా బలమైన మార్పులు ఎన్నో వస్తాయి.

మనసులో చైతన్యం చురుకుదనం యిస్తుంది. ప్రతి సారి ఏదో కొత్తవిషయం తెలుసుకుంటారు. మీ ఆలోచన ప్రభావం యితరుల మీద పడుతుంది. యితరుల ఆలోచన మీకనుగుణంగా మార్చుకోవచ్చును.

భార్యాభర్తల తగాదాలనుంచి ఎన్నో విషయాలను సర్దుబాటు చేసుకోవచ్చును. రోజూ 15-20 నిముషాలు తాంత్రికయోగ సాధనలో అద్భుత ఫలితాలను సాధించవచ్చును.

మనసు, ధ్యానము, మంత్ర, తంత్ర వివరాలను పరిశీలించి అనుసరించాలి. తొందరపాటు తనం వద్దు. తంత్ర అంటే టక్కులమారి విద్యకాదు. బలి, శ్మశానం అని కంగారు పడకూడదు.

ఏదో కొన్ని సాధనలతో మానసిక శక్తి సాధించి ప్రయోజనం నొందాలని ప్రయత్నిస్తే అంతకుమించి ముందుకుపోలేరు. తంత్ర అన్నా యోగ అన్నా ఆత్మ శక్తికి స్వేచ్ఛ కలిగించమని చెప్పవచ్చు.

తంత్రలో అనేక శాఖలున్నవి. హఠయోగం, ఆసనాలు, ప్రాణాయామం, శ్వాస బంధము, ఒందలు జబ్బులు రాకుండా నివారిస్తుంది. యోగ కన్నా తాంత్రిక సాధన తేలిక. నియమనిబంధనలు తక్కువ. ముద్రలు మానసిక స్థితికి పటిష్టం చేస్తుంది.


రోజూ వారి కార్యక్రమాలకు భంగం లేకుంటే తాంత్రిక యోగం అనుసరించవచ్చును. కోరికలను చంపుకోనక్కర్లేదు. ఆహార నియమములు అంతగా లేవు. సంభోగనిషిద్ధం లేదు.

కోరికలులేని మనిషి మాంసం ముద్ద ఎముకలగూడు సుఖం, సంతోషం, చైతన్య వంతమైన మనిషికి ఆహారం కంటే ప్రధానం. అందుకే తాంత్రికయోగంలో అన్నిస్థాయిలలో క్రియలున్నాయి.

సెక్స్ పాపమని కోరికలు చంపుకుంటే ఆ మనిషి ప్రవర్తనలో ఆ అసంతృప్తి కారణంగా ఎన్నో దారుణాలు చేస్తాడు. కోరికలు, ఆనందం వ్యక్తిగతమైనవి.

సైన్సు పేరిట మనం ఎన్నో అసంబద్ధాలు-సగం అబద్ధాలు-సగం నిజాలుంటాయి.

శరీరంలో చైతన్యం కలిగించే చక్రాలు



మాటవరుసకు డయాబెటిస్ (చక్కెరవ్యాధి) వుందనుకోండి. ఇన్సులిన్ తయారు తక్కువై చక్కెర ఉత్పత్తి ఎక్కువైనందు వల్ల డయాబెటిస్ వస్తుందని వైద్యశాస్త్రం చెబుతుంది.

అవమానం, బాధ, మనసుకు గాయం తగిలినపుడు మనిషి విపరీతంగా ఆలోచిస్తాడు. చికాకు పడతాడు. అస్థిరత్వం చంచలత్వం చపలత్వం వస్తుంది. మెదడు ఈ ప్రభావం వల్ల శరీర భాగాలను అదుపులో పెట్టులేకపోతుంది. తత్ఫలితంగా ఇన్సులిన్ తగ్గిపోతుంది.

మనిషికి భయం పుట్టినపుడు కొందరికి విరోచనాలు వచ్చేస్తాయి. అంటే మెదడులో భయం జీర్ణకోశం వత్తిడి తెలుస్తుంది. కొంతమందికి భయం చికాకువుంటే విరోచనాలు రావు. చిత్రమేమిటంటే మానసిక చికాకులే కాదు. ఎక్కువ సంతోషం కూడా తారుమారు చేస్తుంది. ఎక్కువ సంతోషం-ఎక్కువ కోరికలు-సుఖం వుండదు. మెదడు భరించటానికి శక్తిలేక మానసిక వ్యాధులు, కేన్సరు వచ్చే ప్రమాదం వుంది. భరించలేనంత సంతోషంవల్ల పై జబ్బులు వస్తాయంటే ఆశ్చర్యపడకండి. కొందరు మరణిస్తారు. కూడా!

ఆధునిక జీవితంలో అంతా ఉద్రేకం, ఆవేశం ఆందోళనతో నిండివుంది. మనలో చాలామంది యిది గుర్తించక ఆరోగ్యాన్ని చేజేతుల పాడుచేసుకుంటాము. మాత్రలు మింగి, మత్తు పదార్థాలు సేవించి యీ స్థితి నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నించటం అవివేకం.

వీటినుంచి విముక్తికి, సంపూర్ణ ఆరోగ్యానికి తాంత్రిక యోగమే మంచిది. మనిషి పోకడకు ప్రధానమైన మనసును సక్రమంగా పనిచేయించడమే తాంత్రిక సాధన. మంత్రశక్తి గురించి కోరికలు తీరటానికి నూరుమంత్రాలు పుస్తకంలో వివరించాము. మీకు తెలిసే వుంటుంది.

ఉచ్ఛారణ, ఉచ్ఛారణ విధానం శ్వాసక్రియను, స్వరపేటికను పటిష్టంగా, ఆరోగ్యంగా వుంచుతుంది, అంతేకాదు. శరీరమంతటా ప్రభావం శక్తి వస్తుంది. ఎవరిపైనా ముట్టుకొన్నప్పుడు వారికి కూడా చేకూరుతుంది.

మనస్సు: మనసంటే కేవలం ఆలోచించే సాధన మాత్రమేకాదు దాంట్లో ఎన్నో దాగివుంటాయి. మనిషి ప్రవర్తన మనసుమీద ఆధారపడి వుంటుంది. ప్రార్థన ధ్యానం ద్వారా మనశక్తి పెంచుకోవచ్చు.

గర్భస్థ శిశువు నాలుగవ నెలనుంచి మానసికంగా గుర్తించగలిగే స్థితిలో వుంటుందని పరిశోధనలలో వెల్లడయింది. అందుకే గర్భిణీ స్త్రీని సంతోషంగా ఉంచుదురు. గర్భస్థశిశువు అప్పుడు విన్నవన్నీ భావిజీవితంలో జ్ఞప్తికి తెచ్చుకోవడమేకాదు, ప్రయోగిస్తుంది కూడా.

కొన్ని సంస్కారాల ద్వారా మనిషి అంతరంగాన్ని కనుక్కోవచ్చు. యిందుకు ప్రయత్నిస్తే అతడు పుట్టినప్పటి నుండి, పూర్వ జన్మవృత్తాంతం కూడా సేకరించవచ్చు.

మనసు విప్పి మట్లాడడానికి-మామూలుగా మాట్లాడడానికి తేడా మీకు తెలిసే వుంటుంది. సంస్కారాలు-ఖర్చులు మానసికస్థితి మార్పుకోసమే నిర్దేశించబడినాయి.


మనిషి ఈనాటి స్థితికి రావడానికి పదివేల సంవత్సరాలు పట్టిందని జంతువులకంటే

తెలివి,శక్తి, జ్ఞాపక శక్తి కలవాడని వప్పుకుంటాము. అయితే మనిషి మెదడుని పదో వంతుకూడా ఉపయోగించుకోలేక పోతున్నామని ఇంకా తొంబయి వేలయేళ్ళు గడిస్తేగాని మనిషి తన శక్తికి పూర్తిగా వినియోగించుకోలేడని శాస్త్రకారులు చెబుతున్నారు.

శరీర రహస్యం

నిద్రిస్తున శక్తుల్ని లేపడమే తాంత్రిక సాధన, మెదడులో పుట్టే శక్తికి వాడుకొని మనిషి అద్భుతంగా, ఆనందంగా జీవించవచ్చు. శరీరంలో శక్తిని ప్రేరేపించే భాగాలు చిత్రంలో చూడండి.

1) మూలాధారచక్ర :- యిది తాంత్రిక యోగంలో ముఖ్యమైన విధంగా భావిస్తారు. మగవాళ్ళకి వెన్నెముక కింద, పురీషమునకు పై భాగంలో వుంటుంది. ఆడవాళ్ళకు యోనిలోపల కర్విక్సు క్రింద భాగంలో వుంటుంది.



2) స్వాదిస్థాన చక్ర :- ఇది రెండవస్థానం

3) మణిపుర చక్ర :- బొడ్డుకు సమానాంతరంగా వుంటుంది. బొడ్డు కాదు-సరిగ్గా ఆరేఖకు దగ్గరే ఈ మణిపురచక్ర వుంటుంది. జీర్ణశక్తిని శరీర ఉష్ణోగ్రతను ఇది పనిచేయిస్తుంది. దీనినే కుండలిని అని కూడా అంటారు.

4) అనంత చక్ర :- గుండె వెనుక వుంటుంది. శ్వాస రక్త ప్రసారానికి ఇది పనిచేస్తుంది.

5) విశుద్ధి చక్ర :- గొంతుక, తల కలిసేచోట వెన్నెముకలకు మధ్యగా వుంటుంది. ఇది థైరాయడ్ గ్రంధుల్ని రక్త వత్తిడి, వేగానికి కారణం.

6) ఆజ్ఞ చక్ర :- మనిషి ప్రవర్తనకు ఇదే ఆధిపత్యం వహిస్తుంది. సెక్సు సంతోషం, బుద్ధి వికాశం కలిగి స్తుంది. దీనిని మూడవ కన్ను అని కూడా అంటారు. సాధన

ద్వారా అద్భుత శక్తిని సాధించడానికి అవకాశం వున్నది చక్ర ప్రయోగంలో.

పై ఆరు చక్రాలను చైతన్యవంతం చేయగలిగితే ఎన్నో అద్భుతా లను సాధించవచ్చు.

తాంత్రిక యోగంలో మొదటి క్రియలో మూలాధార చక్రం ఆజ్ఞా చక్రాలను చైతన్యవంతంచేసే కార్యక్రమం చెబుతారు. పై ఆరు చక్రాలను గుర్తించాలి. ఆ చక్రాలమీద **కేంద్రీకరణ సాధన చేయాలి.**

హఠయోగము లేక తాంత్రిక ధ్యానం ద్వారా నిద్రాణమైన కేంద్రాలను లేపి శక్తి ఉత్పాదక చేసుకోవాలి. మెదడుకు ప్రశాంతత ముఖ్యం. యోగమార్గం మినహా మరో మార్గంలేదు.

నిరంతరం మెదడు పని- పని - పని అని మనని మెలకువతో వుంచుతుంది. శరీర కార్యక్రమం అదుపు నిర్వహణ యిరవై నాలుగు గంటలూ సాగుతూంటుంది. ఉదాహరణకు మనం తిన్న ఆహారం జీర్ణమై రక్తంలోకి శక్తినిచ్చే, కార్యక్రమం వాతావరణం-యివన్ని ఆగని కార్యక్రమాలే.

దీనికితోడు సమస్యలు- కోపతాపాలు ద్వేషాలు మెదడుకు విశ్రాంతి అనేది ఉండనే వుండదు. తాంత్రికయోగం ద్వారా మెదడుకు విశ్రాంతి నిస్తూ - మిగతా శారక కార్యక్రమాలకు ఏ ఆటంకమూ లేకుండా వుంటుంది.

కాసేపు మెదడుకు పనిలేకుండా విశ్రాంతినిస్తే అద్భుతంగా పని చేయగలదు. మందు - మత్తు ద్వారా కాని, హిప్నాటిజం ద్వారా కాని సాధించిన విశ్రాంతి మెదడుకు ప్రయోజనకారికాదు. పైకి మత్తుగా వున్నా లోపల పనిచేస్తూనే ఉంటుంది. ప్రార్థన, ధ్యానము - యోగం ద్వారా నిజమైన విశ్రాంతిని మెదడుకు యివ్వవచ్చును. (సంకల్పబలం రెండవ భాగంలో మానసికస్థితి - పనిచేసే విధానం వివరించబడింది.

శక్తి సాధన

శక్తి మాత కాళిని పూజించడం ద్వారా శక్తిని పొందడం సాధ్యం.

యా దేవి సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థిత
సమస్థస్యలు సమస్థస్యలు సమస్థస్యయి నమోనమః

- దుర్గా సప్తపతి

(సకల శక్తివంతురాలై సర్వదా వ్యాపించియున్న దేనికి నా ప్రణామాంజిలి.)

వేయి సూర్యుల వెలుగు దేవిరూపము. శక్తి స్వరూపిణి అయిన కాళికాదేవిని ఉపాసించడం ద్వారా బలమూ-ధైర్యమూ పొందవచ్చును.

దేవి సూక్తంలో నేను ప్రపంచానికి రాణిని, సర్వసిరులకు అధికారిణిని, సర్వజగద్రక్షకురాలిని అంటూ దేవి చెబుతుంది. అందుకేశక్తి మాత గురించి యిలా అంటారు.

ఆమె కళ్లు సూర్య-చంద్రులు. నక్షత్రాలు ఆభరణాలయిపోదుగుల సూర్యరశ్మిలో ఎర్ర

దనం- హిమాలయంలో మంచు తెల్లదనం, గులాబి రంగుతో వుంటుంది. అంబగా ఆదరించే తల్లి, త్రిపురసుందరిగా అందాలరమణి, కాళికగా రౌద్ర భీకరి రూపిణి అని వర్ణిస్తారు.

శారదా తిలకం (తాంత్రిక యోగం) లో కాళి కోటి సూర్యకాంతి కలదిగా వర్ణిస్తారు. ఆమెలేనిదే ప్రపంచము లేదు. సక్మిష్టి స్థితిలయలను శాసించే శక్తి ఆమె.

దైవ పురాణంలో నారదుడు శివునితో జరిపిన సంభాషణయిది. పరమశివా-సృష్టి భారం మోసే ముగ్గురిలో నీవే ఎక్కువ శక్తి బాధ్యత కలవాడిలా కనిపిస్తావు బ్రహ్మ, విష్ణువులకు నీకు ఆరాధ్యదైవము అనేది ఏదైనా వుందా? అని నారదుడు పరమేశ్వరుని అడిగాడు.

సృష్టి, స్థితి, లయకు కారణభూతురాలైన పరాశక్తి అందరికన్నా గొప్పది. రూపంలేనిది సర్వత్రా వ్యాపించిన శక్తిమంతురాలు. పార్వతి ఇందిర శారదా అంతా ఆమె రూపాంతరాలే కాని వేరుకావు. ఆము పరబ్రహ్మ అన్నాడు. పరమశివుడు.

"ఏమా గొప్పతనం మీరు చూచారా?" అన్నాడు నారదుడు. పరాశక్తి మహావిద్యలను చూచి భయపడ్డాను. కాళిక తారషోడశి, భువనేశ్వరి భైరవి, చినమస్త, సుందరి భాగాల దివ్య ధుమవతి, మాతంగా ఈ విద్యలతో ఆది పరాశక్తి లోకాన్ని పాలిస్తుంది అన్నాడు. పరమశివుడు.

అందుకే దేవీభాగవతంలో పరమేశ్వరుడు శక్తి ఆదేశాన్ని పాలించాడని చెప్పుకున్నాడు. "బ్రహ్మసృష్టి, స్థితిని, శివుడు లయం (అంతం) బాధ్యతలు నిర్వహిస్తారు." అన్నాడు కైలాసపతి.

"నేను సర్వత్రా, సర్వశక్తులలో వ్యాపించియున్నాను, నేను బ్రహ్మ స్వరూపం-బ్రాహ్మణరూపం-నేను స్త్రీని కాను-పురుషునికాను అన్నిశక్తులు నావే అని కాళి భక్తునితో అంటుంది. ఆది శంకరుల సౌందర్యలహరిలో.

శివ శక్తాయుతో యాది భవతి శక్తా ప్రభావితం న

చె దేవం దేవో నా పలుకుశల స్పంది తుంపి"

(శివుడు ఆది శక్తితో కలిసి విజృంభించాడు. అంటే శక్తితో చేరకపోతే శక్తి తక్కువనే కదా అర్థం) అన్న వివరంలా వుంది.

దేవి పాదపద్మాలనుంచి బ్రహ్మ సృష్టి కార్యక్రమం సాగించటం అందుకే, మనిషి శరీరంలో దేవిశక్తి యిమిడి యున్న భాగాలుగా యీ కేంద్రాలను చెబుతారు.

భూమి మూలదార చక్రం, నీరు-మణిపురచక్రం, నిప్పు స్వాధిస్థాన చక్రం, గాలి-అనంతచక్రం, శూన్యం-విశుద్ధి, మినస్సు-ఆజ్ఞచక్రం-ఈ ఆరు చక్రాలలో దేవిశక్తి యిమిడివుంది.

మూలాధార చక్రం నుంచి దిగిసహస్రాచక్రం శివుని శిరస్సుపై ఎక్కి ఆడుకుంటుందని ఆది శంకరులన్నారు. బ్రహ్మాండనాటకం, సవావల్ శక్తి నాస్తు ప్రాణభవతి పర్వత

ప్రపంచమంతా శక్తి స్వరూపం - లేని చోటులేదు. ఆదిశక్తిని అపరాజితగా మహిషాసురుని, సుంభుడు రాక్షసులను సంహరించింది.' సరస్వతిగా సకల విద్యలకు అధిపతిగా పూజింపబడుతుంది.

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అంతం కావచ్చు. కాని శక్తి నిరంతరం వుంటుంది. ఆది అంతములు శక్తీమాతకు లేవు. ప్రపంచ మంతటా శక్తిని పూజిస్తారు. శ్రీసూక్తం-దేవీసూక్తం దేవీ దేవీ ప్రార్థనలు.

హానోపనిషత్‌లో ఒక కథ వుంది. ఒక బ్రాహ్మణుడు యక్షరూపంలో దేవతల ముందు కనిపిస్తాడు. దేవతలే ఆ బ్రాహ్మణుడు పరీక్షించడానికి అగ్ని వాయువులను పంపిస్తారు. కాని ప్రయోజనం లేకపోయింది. ఇంద్రుడు స్వయంగా వచ్చాడు. ఇంతలో యక్షరూపంలో వున్న బ్రాహ్మణుడు మాయమయ్యాడు.

సరిగ్గా ఈ సమయంలో ఉమ అనే దేవత కనిపించి ఆ వచ్చింది యక్షుడు కాదు బ్రాహ్మణుడు అని చెప్పింది. కాని నిజంగా ఉమాబ్రాహ్మణుడి వేషంలో వచ్చింది. బ్రాహ్మణుడు ఆదిశక్తి రూపాంతరం అని చెప్పడానికి ఉపనిషత్తులో ఈ కథను చెప్పారు.

ఉపనిషత్తులో మాయంతు ప్రకృతిం విద్యత్ మయినాంతు మహేశ్వరం అని అన్నారు. అంటే ప్రకృతే మాయ - మహేశ్వరుడు మాయ. తల్లిగా భక్తుల్ని రక్షిస్తుంది. భార్యగా రంజింప చేస్తుంది. కాళికగా రోగం నుంచి ముసలితనం నుంచి రక్షిస్తుంది. స్త్రీయే దేవత స్త్రీయే ప్రార్థన అని తంత్రలో చెబుతారు. అంటే స్త్రీ దేవత, స్త్రీ ప్రాణమని అర్థం. అహం బ్రహ్మస్మి అంటే అహం దేని నో చన్యోస్మి అంటుంది. ఆదిశక్తిని మాయ అని కూడా పిలుస్తారు.

ఈ శక్తిపూజ విధానాన్ని కులార్నవ, ప్రపంచాగుర, శారదా తిలకంలో వివరించారు. మూడు మార్గాలుగా అనుసరించవచ్చును. దక్షిణ, వాకు, ఉత్తర మార్గాలు.

అయిదు మకరాలతో పూజించవచ్చు. (మధ్యము, మాంసము, మత్స్య (చేపలు) ముద్ర (చేతులు వేళ్ళతో విన్యాసం) మైదున (సంభోగం) వీటిని మకరాలంటారు. పంచ తత్వాలు అని కూడా పిలుస్తారు. (ముద్రవేరే పుస్తకంగా అంబడిపూడి వెలువరించారు.) మంత్రం, తంత్రాలతో పూజించవచ్చు.

హ్రీం, స్త్రీం, క్రీం, ఫట్ అని పూజిస్తారు. మైథున (సంభోగం పూజ వివరాలు ఆనందయోగం - అంబడిపూడి చదవండి) స్త్రీకి గౌరవ స్థానం కల్పించటానికి కారణం శక్తి స్వరూపిణి కావడమే. తండ్రికి నమస్కరించి దానికంటే తల్లికి నమస్కరించడం వేయి రెట్లు విలువైనది అని మనువు అన్నాడు.

జననీ, జన్మభూమిశ్చ సర్గాదపి గరియసి - తల్లి జన్మభూమి స్వర్గం కన్నా గొప్పది అనుభవం మన పెద్దలు వెలిబుచ్చారు. తాంత్రిక యోగంలో స్త్రీకి అందుకే ప్రాముఖ్యత ఇవ్వబడింది. (ఆనంద యోగంలో పూర్తి వివరాలు చదవండి.)

యోగ శిక్షణ

ఎక్కడో మూలలో ఏకాంతంగా కూర్చుని కేంద్రీకరణకు అవకాశం లేనివారు కూడా ఆచరించదగు మార్గములో ప్రారంభించుదాం. ఇటు అటు అని మనసుని లాగనవసరం లేదు.

మనసుని ఇదిచేయి అదిచేయి అని శాసించే బదులు మనసు అనుకూలంగా పనిచేయగల శక్తిని పొందుదాము భూమిమీద పడినప్పటి నుంచి చచ్చేదాకా ఉచ్ఛ్వాస నిశ్వాస కార్యక్రమం మనిషికి తప్పదు. ఎప్పుడైనా దాని గురించి ఆలోచించారా?

నిల్చుని, కూర్చోని, పండుకొని, నడుస్తూ ఎప్పుడయినా సరే నిరంతరం జరిగే కార్యక్రమాన్ని గుర్తించండి, గమనించండి. పీలుస్తున్న, గాలి, వదులుతున్న గాలి, రోజూ మూడు నిముషాలపాటు శ్వాస కార్యక్రమాన్ని గమనించండి.

ఈ విధంగా కొన్ని రోజులు చేస్తే మీలో కొంత మార్పువస్తుంది. లోనికి పీల్చడం, వదలడం, తేడాలు, శారీరక మార్పు అనుభవంలోకి వస్తుంది.

కొన్నాళ్ళ తర్వాత మూడు నిముషాలకు బదులు ఐదు నిముషాలు ప్రయత్నించండి. పెదిమలు కదలడం కొంత ఆయాసం కనిపించినా మెదడులో చైతన్యం కనిపిస్తుంది క్రమంగా కళ్ళు మూయాలనిపిస్తుంది. కొందరు ఈ పాటికి కళ్ళు మూసుకుంటూ వుంటారు.

దయచేసి కళ్ళు మూసుకోకండి. ఉచ్ఛ్వాస, నిశ్వాస కార్యక్రమ పరిశీలన మానకండి. కొంతసేపటికి కళ్ళు మూతలుపడతాయి. ఇతర విషయాలు వినిపించనంతవరకు ఈ ప్రయత్నం కొనసాగిస్తే అదే ధ్యానం కేంద్రీకరణ స్థాయి. ఇది మొదటి మెట్టుగా చెప్పుకోవచ్చును.

ఎటువంటి చిక్కు-ప్రయత్నం లేకుండా మొదటి మెట్టు ఎక్కారు. క్రమంగా మానసిక స్థితిని గుర్తించ గలుగుతారు. మీరు కేంద్రీకరణ ప్రయత్నం చేశారా లేదా-అదంతా ఏమీలేదు. కేవలం శ్వాస కార్యక్రమ పరిశోధనలూ, అంతరాత్మ మెదడును గుర్తించగలిగారు.

ఈ పీల్చిన గాలి, వదిలిన గాలి పయనించే మార్గం గమనించడమే రెండవ మెట్టు, కళ్ళు మూసుకొని గాలి మార్గం పరిశీలించండి. నాసికల ద్వారా లోనికి వెళ్ళి బయటికి వస్తున్న గాలి దానికోసం శరీరంలో వున్న గొట్టం ద్వారానే ప్రయాణం చేస్తుంది. అప్పుడు శరీరంలో జరిగే మార్పులు ఏమిటి?

ప్రయాణ మార్గములో కలిగిన చైతన్యము గుర్తించగలిగారా? చిత్రంలో గాలి ప్రసారం వివరించబడింది చూడండి.

కింద గుదము దగ్గర్నుంచి మెదడు వరకు పురుషులకు, యోని గర్భాశయం కలిసేచోటు నుంచి మెదడు వరకు స్త్రీలకు మార్గం సూచించబడింది. పై నుదుటి దగ్గర మధ్యలో కుంకుమ బొట్టు పెట్టుకునేచోట ఆజ్ఞ చక్రం వుంటుంది.

మూలాధార చక్రం నుంచి పైన ఆజ్ఞ చక్రం వరకు గాలి ప్రసారాలు జరుగుతాయి.

శ్వాసక్రియ వల్ల శరీరంలో పుట్టిన శక్తి



ఇంతవరకు మామూలుగా శ్వాసక్రియ చేసేవారు. క్రమంగా దీర్ఘ ఉచ్ఛ్వాసము (వీలయినంత ఎక్కువసేపు పీల్చడం) దీర్ఘ నిశ్వాసము (ఎక్కువసేపు గాలి వదలడం) అలవాటు చేయండి.

పీల్చడానికి, వదలడానికి మధ్య కొంత వ్యవధి ఇవ్వండి. వీలైనంత ఎక్కువ యివ్వండి. అంటే గాలిని వదిలి మరల పీల్చేముందు బంధించండి. అట్లాగే గాలిని పీల్చి కాసేపు వదలండి. దీనినే క్రియ అంటారు.

(ఈ గాలి ప్రయోజనం తర్వాత చూదాం) ప్రస్తుతం ఆజ్ఞ చక్ర, మూలాధార చక్రాలను దాని చైతన్యాన్ని పరిశీలిద్దాం. పైనా కిందా కూడా శరీర మంతటా సంబంధముగల నరములు వీటికి అనుబంధముగావుంటాయి. శ్వాస కార్యక్రమం ప్రభావం వీటన్నిటి మీదా వుంటుంది.

మూత్రాశయం, మలవిసర్జన కేంద్రాల దగ్గర్నుంచి శరీరం అంతటిలో మార్పు రావడం గుర్తిస్తారు. క్రమపద్ధతిలో ఈ అలవాటు చేయడం మీదనే ముందు ముందుచేసే యోగఫలితాలు ఆధారపడతాయి. ఇది కేవలం తాంత్రికమే కాదు. తపము, జపము, మంత్రము, ధ్యానం, యోగము అన్నింటికి మార్గం వున్నది.

నేను గాలిని పీలుస్తున్నాను నేను గాలిని వదిలేస్తున్నానని గమనించడం ముఖ్యం. మూలాధార చక్రనుంచి గుదస్థానము అజ్నచక్ర వరకు గాలి పోయే మార్గం గమనించటం రెండవది.

శ్వాస, నిశ్వాస క్రియ నిదానంగా చేయడం శరీరంలో కలిగే మార్పులను గమనించటం మూడవది.

శ్వాస కార్యక్రమం మానసిక పరిశీలన క్షుణ్ణంగా తెలుసుకున్న తర్వాత తెలుసుకోవలసిన దేమిటంటే ఒకసారి పీల్చినగాలి వదలడం సంపూర్ణ శ్వాస క్రియ అవుతుంది. ఆ విధంగా యాభైసార్లు చేయాలి. నెల రోజులపాటు యీ సాధన తరువాత ధ్యానక్రియ చేయవచ్చు. జబ్బు నయం చేయడానికి యింకా తక్కువసార్లు చేయవలసి వుంటుంది.

ధ్యాన సమాధి

శరీరంలో 76 కేంద్రాల్లో శరీర చలనం పనిచేసే విధానం గమనించడం ద్వారా మానసిక శాంతితోపాటు నరాల బలహీనత పోగొట్టి పనిచేసే విధానం తెలుసుకోవచ్చును. రక్తపుపోటు మానసిక గందరగోళం అంతా పోతుంది. ఏ పనయినా చేద్దామనుకున్నా ఏదయినా నిర్ణయం తీసుకోవాలన్నా ప్రశాంతంగా పై పద్ధతిలో నడిచిన తర్వాత నిర్ణయించుకోండి.

సిగరెట్లు మానేయాలి లేక యీ పనిచేయటం మానేయాలి అని నిర్ణయించుకోడానికి ఇదే తగిన అదును. అంతరాత్మకు మీ ఆలోచన సూటిగా తెలుస్తుంది. మానస్ఫూర్తిగా ఈ విధంగా చేయాలి. అనుకుంటే ఆ పని ఎంత కష్టమయినా చేయగలుగుదుము.

యోగనిద్రను మూడు రకాలుగా చెప్పవచ్చు. 1) క్రియను మీరు సాధన చేస్తున్నప్పుడు ఇతరులచే ఆజ్ఞాపించ బడడం 2) టేప్ రికార్డులతో ఆజ్ఞలు రికార్డుచేసి సాధన సమయంలో వాటిని వాడుకోటం 3) మీ అంతట మీరే మనసులో అనుకొని అనుసరించటం. ఈ మూడు పద్ధతులలో దేనినయిన అనుసరించవచ్చు.

సాధనకు సిద్ధం

సాధన చేసేటప్పుడు బిగువైన దుస్తులు వేసుకోరాదు. వీలున్నంత వరకు తక్కువ బట్టలు శరీరం మీద వుండాలి. చలికాలం అయితే చలిని తట్టుకోగలిగిన దుస్తులు వుండాలి. అందుకే ఏకాంతంగా ఎవరూ రాని ప్రశాంతంగా వుండే గదిని ఎన్నుకోమని మొదటే చెప్పాము.

దోమలు, నల్లులు, మిడతలు, పురుగులు సాధనకు ఆటంకము కలిగించరాదు. ఎటువంటి చలనం, స్పర్శ వుండరాదు.

బహిరంగ స్థలాల్లో ధ్యానక్రియలు చేయరాదు. పార్కు, పచ్చిక బయలు, ఇంటిపైన, డాబాపైన పదిమంది దృష్టిలోకాని, ఒకరి దృష్టిలో కాని పడే విధంగా చేయరాదు. లోహంగాని, బంగారం కాని శరీరంమీద వుండకూడదు. సాధన సమయంలో క్రమంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఈ లోహముల ద్వారా భూమిని తాకుట ప్రమాదం.

పగలు ఎప్పుడయినా సాధన చేయవచ్చుగాని, రాత్రి నిద్రపోయే ముందు మంచిది. భోజనం, తిండి కాగానే సాధన ప్రారంభించకూడదు. తినడానికి క్రియకు మధ్య కనీసం ఒక గంట వ్యవధి అయినా వుండాలి.

వెల్లికిలా ఎగుడు దిగుడు లేనిచోట పడుకోవాలి. చెక్కబల్ల కాని చాపకాని, నేలమాదకాని జంపఖానా లేక దుప్పటి పరుచుకోవచ్చును. శరీరం అవయవములు దగ్గరగా వుండేలా వెల్లకిలా నిటారుగా పండుకోవాలి. శరీరం బల్లమీద కఠినంగా వుంటుందనుకునే పక్షంలో పరుపు వాడుకోవచ్చు.

వెల్లికిలా పండుకోడం అలవాటు చేసుకునేముందు అలవాటు అయ్యే వరకు

కదలకుండా పండుకునేదానికి మీకు అనుకూలమయిన విధం చూసుకోండి. చేతులు, కాళ్ళు మీకు ఇబ్బందిలేని పద్ధతిలోనే పెట్టుకోండి. కాని కదలకుండా 30 నిముషాలయినా వుండాలి.

గోక్కోవడం, లాక్కోవడం లాంటిది ముందుగా చేసుకోవాలి. పండుకున్న తర్వాత కాదు. కదలకుండా శవంలా పండుకోవడం అలవాటు చేసుకోవాలి. అవయవాలమీద మీ అదుపు వదిలేయండి. తల, మెడ, వీపు, చేతులు, కాళ్ళు, పాదాలు పట్టు ఏ మాత్రం లేకుండా పండుకోవాలి.

రెండవ మెట్టు

చలనం లేకుండా పండుకోగలరు. నిటారుగా చేతులు శరీరానికి దగ్గరగా అరచేతులు పైకి కనబడే విధంగా పెట్టుకొని పండుకున్నారు. కళ్ళు మూసుకోండి మానసికంగా కూడా నిద్రావస్థలాగా కాక ఏ ఆలోచన లేకుండా ప్రశాంతంగా వుంచండి.

మొదట్లో కళ్ళు మూసినా క్రమంగా కళ్ళు మూయకుంటేనే మూసినట్లుగా ఏమీ చూడకుండా వుండగలిగిన నిద్రకు రావాలి. అంటే కళ్ళు మూసినా తెరిచిన మీరు కోరినవే కనిపించాలి. అంతవరకు మూసుకొని సాధనచేసి ఆ స్థితి వచ్చేలా ప్రయత్నించండి.

పూర్తి ప్రశాంతత వున్నా నిద్రమాత్రం పోకండి. జాగరూకత మెలకువగా వుండండి. పండుకొని శిరస్సునుంచి కాలి బొటన వ్రేలువరకు మీ గ్రహింపులో వుండాలి. ఈ స్థితిలో వున్న ఏదయినా నిర్ణయము తీసుకోండి.

నేనీ విధంగా చేస్తాను.

ఇది సాధిస్తాను.

అతడితో మాట్లాడను. ఏదయినా సరే–ఈ స్థితిలో నిర్ణయం తీసుకుంటే ఖచ్చితంగా పాటిస్తారు. ఏం చేయాలనుకుంటున్నారో అనుకోండి. నిర్ణయాలు చేసుకోండి. నేను నదిలో దూకుతాను రైలుకింద పడతాను అని అనుకోకండి. చేయకలిగినది మీ శక్తికి సాధ్యమయినది అనుకోండి.

అనుకున్న తర్వాత మానసిక దృష్టిని శరీరం అంతా ప్రసరింప చేయండి. అనుభూతి బాగా గుర్తించండి. కొంచెం మత్తుగా వుండవచ్చు.

మత్తులోకి పోకండి. ఆలోచిస్తూ నిద్రపోయాను అంటారు. చాలామంది ఆ స్థితి ఇదే.

ఆలోచించడం మంచిదే మెలకువలో వుండాలికాని, మెలకువపోయి నిద్రాణస్థితికి రాగూడదు. నిద్రపోతే ఫలితం వుండదు. ప్రశాంతత తదేక దీక్ష ధ్యాన్యం అంతా ఒక్కటే స్థితి.

మీ మనసు ఆత్మ మీ శరీరాన్ని పరిశీలించే క్రియకు రండి. నా ఎడమ బ్రొటన వేలు కదలాలి అని మనసులో అనుకోండి కాని మీరు బొటన వేలు కదల్చకూడదు. కదలాలి అని మనసులో అనుకుంటారు. అట్లాగే ప్రతిభాగం గురించి అనుకోండి ఒక దాని

తర్వాత ఒకటి ప్రతి అవయవాన్ని మనసులో పరిశీలించండి.

ఒక్కొక్కప్పుడు ఒక అవయవం దాటి మరొక అవయవం మనసులో అనుకోవచ్చు. తొందరగా మనసులో గుర్తింపురావచ్చు. ఫరవాలేదు. మానసికంగా ఎడమ బొటనవేలు గొంతు కడుపు ఈ విధంగా అనుకోండి. ఒకసారి ఎడమవైపు, మరొక సారి కుడివైపు అనుకోవడం మంచిది. తికమక పడకుండా వుండవచ్చును.

శిరస్సునుంచి ప్రారంభించాలి. తల, ముక్కు, కన్ను, చెవి అనుకుంటూ పాదాలవరకు పోవాలి. ఆ తర్వాత పాదాల నుంచి వంగి తలవరకు అనుకోవాలి. ప్రతి అవయవాన్ని అనుకోవాలి. అనుకుంటూండాలే గాని శరీరాన్ని కదపకూడదు. నిద్ర పోలేదు మేలుకునే వున్నాను అనుకోవాలి.

శరీరం లోపలి భాగం పళ్ళు, నాలుక, గొంతుకు గురించి అనుకోండి ముక్కు, నాలుక పుటాలు శ్వాసక్రియ ఊపిరితిత్తులు తర్వాత గుండెకొట్టుకోడం గమనించండి. జీర్ణకోశము, రక్తప్రసారం అనుకోండి. వాటికి కడుపుకు మధ్య భాగాలు అనుకోండి.

శ్వాస, ఊపిరితిత్తులు, మాత్రనాళం, మూత్రకోశం అనుకొన్న తర్వాత ముఖ్యాయిన అవయవాలు గుర్తించండి. వీపు, శరీరంలో ఇతర భాగములు వరుసక్రమంలో గుర్తించండి.

నిద్రలో వున్నారా మత్తుగా వున్నారా గుర్తించండి. "నిద్రపోను, మేల్కొనే వున్నాను" అనుకోండి. మీ ఆలోచన వెన్నెముక గుదస్థానము పురుష స్థానంమీద దృష్టిని సారించండి. స్త్రీ అయితే యోని లోపలిభాగం వరకు ముందు వెనుక మనసులో గుర్తించాలి.

చక్రాలు గురించి తెలుసుకున్నారు ఇప్పుడు మీ మనో నేత్రాలలో ఆ చక్రాలను వీక్షించండి. నఖశిఖ పర్వతం మానసిక మిక్రణితో పై నుంచి కిందకి కిందనుంచి పైకి దృష్టిని కదపాలి. ఈ విధంగా చూడడం అలవాటుపడిన తర్వాత కళ్ళు మూసుకొనే శరీరాన్ని అద్దంలో చూసుకొన్నట్లు చూడగలగాలి. శరీరం చూడగలిగే స్థితికి వచ్చాక ఆ దృశ్యము ఎక్కువసేపు నిలబెట్టుకోడానికి ప్రయత్నించండి.

ఇదే ధ్యాన సమాధిగా చెప్పుకోవచ్చు చుట్టూ వున్న వాతావరణము నుంచి మనసును తప్పించి ధ్యాన స్థితికి తీసుకురావడమే మొట్ట మొదటి అంకం. అలవాటు అది సాధనం అందుకే పండుకొని, కదలకుండా చేతనంగా పడివుండడం అలవాటు చేసుకోవాలి.

చూపు, రుచి, వాతావరణము నుంచి విముక్తి పొందిన శరీరముగా యోగ సాధన సమయంలో శరీరం వుండాలి. మనసు కేంద్రీకరించటానికి, శరీరం అవయవాలను మానసికంగా వీక్షించటం ద్వారా ప్రాణ (శ్వాస క్రియ వలన వచ్చే శక్తి) అన్ని అవయవాలకు పుష్కలంగా అందుతుంది.

జబ్బులు నయమవుతాయి. నీరసం పోతుంది. బలము వస్తుంది. మానసిక ప్రశాంతత గుండెకు శ్రమ తగ్గిస్తుంది. ఆ విధంగా రక్తపోటు తగ్గుతుంది. ఈ స్థితిలో మెదడు నుంచి శక్తివంతమయిన "అల్ఫా" తరంగాలు ఉత్పత్తి అవుతాయి.

నిజానికి ఈ సాధన 14 రోజులు చేస్తేచాలు కాని విఫలం కాకుండా వుండడం కోసం నెల రాస్తున్నాను. ఈ రెండవ క్రియలో అన్ని మెట్లు అయిపోయిన తరువాత క్రియకు పోవచ్చును.

ఇంతవరకు మీరు శ్వాసక్రియ, దృష్టిబంధము, మానసిక వీక్షణం సాధన చేశారు. సాధనలు మొదట మీకు చెప్పిన క్రియ సూక్ష్మ శరీరానికి సంబంధించినది. సూక్ష్మ శరీరం అంటే మీకు అర్థంగాదని ఆత్మ అనే పదం మొదట్లో వాడాను. ఇప్పుడు మీరు కొంత అర్థం చేసుకోగల స్థితికి వచ్చారు. గనుక తాంత్రిక యోగానికి చెందిన మరికొన్ని పదాలను మీకు ముందు చెబుతాను.

శరీరంలో శక్తి కేంద్రాలు, చక్రాలను గుర్తించారు. వాటిని పని చేయించడం ద్వారా శక్తిని పొందడం, శరీరాన్ని ఉపయోగించుకోడం ముందు ముందు తెలుసుకొందాం.

తాంత్రిక వేత్త బాహుసాహెట్ దేశపాండె ఈ విధంగా చెబుతున్నారు.

అస్సాంలో కామ రూపంలో తాంత్రికయోగం అభ్యసించేవాళ్ళు చాలా మంది వున్నారు. తేళ్ళు, పాములు, గాలి, చీకటి విజృంభించిన వేళ కారడవిలో అర్ధరాత్రి అభ్యాసం చేయాలి.

అస్సాంలో తాంత్రిక శక్తి ఉపాసకులు చాలా మంది వున్నారు. గోచీలు మాత్రం కట్టుకొని ఆత్మనిగ్రహశక్తి సాధన చేస్తారు. గురువు శిష్యుడి గోచీకూడా ఊడదీసి నేలమీద పండుకోబెడతాడు. తర్వాత గురువు తన గోచీకూడా విప్పేస్తాడు.

శ్వాసక్రియతో ప్రారంభమవుతుంది ఉపదేశం. శక్తిపూజ–మంత్రాలు పాటిస్తూ గురువు శిష్యునిన స్పృహలేకుండా చేస్తాడు. చలనం లేకుండా శిష్యుడు నేలమీద పండుకొని వుంటాడు. ఏం జరుగుతుందో శిష్యుడు కేమి తెలియదు.

శిష్యుడి శరీరంలోశక్తులన్నిటిని శరీరం నుంచి వేరుచేసి శరీరానికి కొంత ఎత్తున నిలుపుతతాడు. కటిక చీకటిలోకూడా చిన్న గోళాకారములో కనిపిస్తుంది. పతనం తర్వాత ఆజ్ఞాపిస్తాడు. శరీరాకృతిలో తయారు కమ్మని.

మంత్రోచ్చారణతో గురువు నేలమీద వున్న శిష్యుని శరీరం మీద వేపాకులు వేపమండలతో సున్నితంగా విసురుతాడు. గురువు శక్తి మంత్రాలను పఠిస్తాడు. మంత్రాలు పూర్తి అయిన తరువాత ఎడమ కాలిమీద తన కాలి బొటనవేలితో గట్టిగా కొడతాడు.

శిష్యుడి శరీరం ఈ దెబ్బతిన్న తరువాత మెల్లగా కదులుతుంది. కళ్ళు తెరుస్తాడు. అప్పుడే నిద్రనుంచి లేచినట్లు కళ్ళు తెరిచి చూస్తాడు. శరీరంలో శక్తి వేరయినట్లు కలగన్నట్లు చెబుతారు శిష్యుడు. అయితే అనుభవాలెన్నో తాంత్రిక సాధనలో అనుభవిస్తారు. కామరూపంలో, హిమాలయాల్లో బోలెడుమంది సిద్ధులు, యోగులు, తాంత్రికులు సాధన చేస్తుంటారు. నేర్చుకునే వారు అక్కడికి పోవచ్చు.

హిమాలయ గుహల్లో పది పదకొండు సంవత్సరాలు సాధనచేసి శక్తిపొందిన వాళ్ళున్నారు. వయసు పెరుగుతున్న కొద్ది సాధకులు చలాకీగా హుషారుగా ఆరోగ్యంగా కనిపిస్తారు. మనసు అదుపులో వుంటే శరీరం అదుపులో వుంటుంది. కాళికాపూజా ఎక్కువ కాలం చేస్తారు.

జీవితమొక సమస్య. తెలిసో తెలియకో యెన్నో అవస్థలు పడతారు మానవులు. కాని అంతా ఈశ్వరేచ్ఛ అని తాంత్రికులంటే, సైంటిస్టులు మాత్రం జరిగిన ప్రతిదానికి కారణం చూపడానికి ప్రయత్నిస్తారు. పుట్టుక స్త్రీ, పురుషుల కలయిక ఫలితమే అని విశ్వసించే

శాస్త్రం గొడ్రాలికి పిల్లల్ని పుట్టించలేదు.

కరువుని వారించలేదు. ప్రకృతి పరిణామాలను సైన్సు అదుపులో పెట్టలేవు. అయినా ఈనాటి నాగరికులు సైన్స్‌మీద ఎన్నో ఆశలు నమ్మకాలు పెట్టుకున్నారు. లెక్కలు వేసి చూసినట్టు మానవుల జీవితము వుండదు అంటారు యోగులు. ఎవరి ఖర్మ, ఆత్మవిశ్వాసం బట్టి వారి జీవితం వుంటుందని తాంత్రికుల విశ్వాసం. మనిషి మనసు మనిషి మనుగడకు మూలాధారమని నమ్ముతారు ఆస్తికులు.

శరీర, మానసిక సాధనతో అన్నింటిని జయించవచ్చని తాంత్రికులు అభిప్రాయం. శరీరం-ప్రపంచం, మనస్సు, హృదయం, అంతరాత్మ లేక భగవంతుడు, ఈ అయిదూ నిజమని నమ్ముతారు. భూమి మీద శిశువుగా పడ్డప్పటి నుంచి మనిషి పై అయిదు నిజాలలో అనుభవము సంపాదిస్తాడు.

శరీర, ప్రపంచం గురించి తెలుసుకొన్న తర్వాత మనసును గుర్తించాలి. మనసు ద్వారా హృదయం, హృదయం ద్వారా సత్యమైనది నిత్యమయినది గుర్తించాలి. సాధనకు శరీరాన్ని ఉపయోగించవచ్చు. ఫలితం గ్రహించవచ్చు, పొందవచ్చు.

మనిషి శరీరంలో ముఖ్యమైన శక్తి లైంగిక శక్తిగా తాంత్రికులు గుర్తించారు. ఫ్రాయిడ్ మొదలయిన శాస్త్రవేత్తలు కూడా ఈ వాదాన్నే చెప్పారు. తాంత్రికులు కేవలం ప్రాధాన్యమేకాక సెకన్లకు శక్తిని ఉత్పత్తి చేసే గుణం వుందని కూడా నమ్ముతారు. మనిషి మెలకువతో వున్నా, నిద్రలో వున్నా సెక్స్ శక్తి ప్రభావం వుంటుందని సాధకులు గ్రహించారు. మూలాధార చక్రం లైంగిక శక్తి అపారంగా కలిగిన ప్రదేశము. అందుకే దానిపై అదుపు సంపాదించడమే సాధన.

సెక్సు మనల్ని అదుపులో పెట్టేముందు మనమే దానిని అదుపులో పెట్టాలి అదే సాధన. అట్లా చేయకపోతే సెక్సుకు దూకుడుగా, కోర్కెలను బానిసగా మనిషి మారిపోతాడు. శక్తిని వృథా పోనివ్వకూడదు. సక్రమంగా వాడుకోవాలి. వాడుకోగలిగినప్పుడు అద్భుతాలు సాధించవచ్చు.

బ్రహ్మచర్య వ్రతంలో కూడా ఇదే సిద్ధాంతం. స్త్రీని చూడకపోవడం ముట్టకపోవడం, పెళ్ళి చేసుకోకపోవడం బ్రహ్మచారి గుణాలుగా చెబుతారు. కాని అది సరయినది కాదు. చూసినా అదుపులో పెట్టగలగడం నిజమయిన బ్రహ్మత్వము. బ్రాహ్మణుడు నుంచి వచ్చినది బ్రహ్మచారి.

శివుడు మొదటి తాంత్రికుడిగా శాస్త్రము చెబుతుంది. అందుచేత ఆయన సిద్ధాంతాలనే సాధకులు అనుసరిస్తారు. ఆత్మజ్ఞానము కోసము శంకరుని మార్గాన్నే అనుసరిస్తారు. శైవతంత్రం, శక్తితంత్ర అని రెండు రకాలు వున్నవి. రెంటి ఫలితాలు ఒకటే అయినా కార్యక్రమాల్లో తేడాలున్నవి.



త్రినేత్రం

పార్వతి శక్తితో కూడిన ఈశ్వరుడికి మూడవ కన్ను అబ్బుతుంది. ఆ మూడవ కంటితో ప్రపంచాన్ని భస్మీపటలం చేస్తుంది.

శైవ తాంత్రికులు స్త్రీని ప్రార్థనలకు, క్రియలకు వినియోగించరు. శక్తి తాంత్రికులు స్త్రీలతోనే సాధన చేస్తారు. స్త్రీ శక్తి స్వరూపిణి, ప్రకృతి తల్లిగా, భార్యగా పురుషుని సుఖపెడుతుంది. అందుకే కాళిని జగద్రక్షకురాలుగా, స్త్రీ శక్తి స్వరూపిణిగా చెబుతారు. బల్లి, చేప, గద్ద, మేక, రాబందు, కాకి, పాము, మనిషి మాంసాలను నైవేద్యముగా కాళికకు పెడతారు.

శక్తితంత్రలో వామ తాంత్రికులు, వైష్ణవ తాంత్రికులని రెండు శాఖలు వున్నవి. స్మశాన సాధనలు వీరును చేస్తారు. స్మశానంలో వున్న సాధన అనుకూలమయినవి, ముఖ్యమయినవి ఇతరచోట్ల కూడా దొరుకుతాయని అక్కడ కూడా చేయవచ్చని అంటారు.

వామ తాంత్రికులు యోని పూజ చేస్తారు. (ఆనందయోగము చదవండి) వామ తాంత్రికుడు ప్రతి ఒక్కడి వెంట భైరవి వుంటుంది.భైరవిని పొందటానికి అయిదు విధానాలు దత్తత, కొన్నదీ, భుక్తురాలు, బలవంతంగా ఎత్తుకవచ్చినది, తనంతట తాను వచ్చినది, ఈ అయిదు రకాల స్త్రీలలో ఎవరినయినా భైరవిగా వాడుకోవచ్చును.

శక్తి తాంత్రికులు వామ తాంత్రికులంత శుచిగా వుండదు. నార వల్కలాతో స్మశాన సాధనలో పంచమ నిమగ్నం చేస్తారు. ఎముకలు, వళ్ళంతా బూడిద రాసుకొని గోచి

మాత్రం కట్టుకొని వుంటారు. సాధన ముందు దగ్గరగావున్న నీటి వరుసలో స్నానం చేస్తారు.

నలుచదరమయిన నీటి తొమ్మి చుట్టూ నాలుగు మూలల్లో మనిషి పుర్రెలు పెడతారు. ఐదవ పుర్రెను గుంట మధ్యలో పెడతారు. అ పుర్రె మీద మనిషి ఎముకలు రెండు ఒకదానిమీద ఒకటి క్రాసుగా పెడతారు. ఈ ఎముకలు స్త్రీలవికాని, పిల్లలవిగాని పెడతారు. ఈ పుర్రెలన్ని గురువు వైపు చూచే విధంగా అమరుస్తారు. శిష్యులు గురువు కెదురుగా కూర్చుని గమనిస్తారు. హెూమం చేయడానికి గురువు మంత్రోచ్చారణ ప్రారంభిస్తాడు.

పాము ఎముకలు ఎలుక గొడ్డుల-జంతువుల పళ్ళు, పులి-సింహం కోరలు, వెంట్రుకలతో చేసిన హారం ధరిస్తాడు. నల్ల జీలకర్ర-అవాలు సున్న ఇతర విషం గింజలు చేతిలో పెట్టుకొన్న కాళికా మంత్రాలు చదువుతాడు. కాకిముక్కను చంచాగా పట్టుకొని హెూమంలోకి అముదం, గింజలు విసరడానికి ఉపయోగిస్తాడు.

మంత్రోచ్చారణ చేస్తూంటే గద్దలు, గుడ్లుగూబలు, ఇతర జీవాలు అరుస్తూంటాయి. వాటి భాషలో వాటిని పిలిచి హెూమం చుట్టూ వుండమని ఆదేశిస్తాడు. గురువు భూతప్రేత పిశాచాలను కూడా ఆహ్వానిస్తాడు. పూజా హెూమంలోను చిలకరిస్తాడు.

కొందరు తమ చేతులనే తెగగొట్టుకుంటారు. హెూమం పూర్తయ్యే సరికి వారి చేతులు మామూలుగా అతుక్కుంటాయి. ఇదే మేజిక్ కనికట్టు కాదు సాధన చేసి శక్తి సాధించిన వారికి సాధ్యము.

ఈ సృష్టి పురుష-ప్రకృతి సంగమంవల్ల పుట్టింది. శక్తిలేని వస్తువుండదు. వస్తువులేని వ్యక్తి వుండదు. రకరకాల శక్తులు సాధనతో సాధించ వచ్చును. ఈ జీవులెలా పుట్టుకొచ్చాయో తెలియదుకాని అవి పని చేసే విధానం, వాటిశక్తి మనకు తెలుసు. వాటిని వర్ణించడమేగాని జీవ రహస్యం తెలుసుకోలేము. ప్రవర్తనకు కాలము కారణం తెలుసుకోలేము.


శక్తిని వస్తువునుంచి ఎట్లా విడదీయలేమో-దాని పుట్టుకను కూడా తెలుసుకోలేము. శివుని-అతడి సతి శక్తిని వేరు చేయలేము. తంత్రా అంటే ప్రకృతి-పురుష సంయోగం లేక శివశక్తులు సంగమం.

తంత్రా అంటే జ్ఞానశాఖల్లో ఒకటి. మన శక్తి పెంపొందించుకోడానికి అవకాశాలు మనసును మేధస్సును ఉపయోగించుకునే విధానం సత్యాన్వేషనకు ప్రయత్నించాలి.

పరివిద్య సత్యాన్వేషణ గ్రహింపు చంధమాతను కొలవాలి. చావు పుట్టుకలతో మనిషి పడే బాధలు మూడురకాలుగా పేర్కొన్నారు. అది భౌతికం, శరీరానికి సంబంధించినవి. అధ్యాతిక మనసుకు సంబంధించిన సమస్యలు, ఆది దబిక్, వేడి, చల్లదనం మొదలగు ప్రకృతి భీభత్సములు.

పూర్వం తాంత్రికంగా భారతదేశాన్ని మూడుభాగాలు చేశారు విష్ణుక్రంట వింధ్యనుంచి చాట్లావరకు ఒక భాగం. అశ్వక్రంట వింధ్యనుంచి నేపాళం, రత్నక్రంట వింధ్యనుంచి మహాసముద్రం కాంబోజ జావా ద్వీపాలతో సహా మూడవ భాగం.

జనసమర్థముగా వుండడం వల్లనో, అరంభశూరత్వం పట్టుదల లేకపోవడంవల్లనో తాంత్రికవిద్య దక్షిణాదిశ అభ్యసించినవారు లేరు. ఋషికేశము, కామరూపం, హిమాలయాలలో వెళ్ళి అభ్యసించి అక్కడే పైకి వున్న నాలుగు కోణములు పార్వతికి చిహ్నంగా క్రిందవున్న ఐదో కోణము శివుని చివరిగా కేంద్రంలో బిందువు వున్నచోట పార్వతీ పరమేశ్వర సంగమ స్థానమని అంటారు. ఈ శ్రీచక్రం చుట్టూ శివశక్తి వుంటుంది. దుష్టశక్తులు, గ్రహపీడ వుండదు.



శ్రీచక్రము

స్థిరపడిన తెలుగువారు చాలామంది వున్నారు.

ఆత్మ అయిదు భూతములతో నిండినదని చెబుతారు. జీవాత్మని ప్రేతాత్మ (నశించిపోయే భాగం) దివ్యాత్మ (శాశ్వతమయినది) సూక్ష్మాత్మ (సూక్ష్మమైనది) ముక్తాత్మ (కైవల్యంచేరేవి) వీటిని బట్టి మనిషి ప్రవర్తన వుంటుంది. తాంత్రిక సాధనతో వీటన్నింటిమీదా ఆధిపత్యం వహించవచ్చు.

స్థూలదేహం (శరీరం) ప్రేత శరీరం (నశించే శరీరం) భావన శరీరం (మానసికం) సూక్ష్మ శరీరం (శరీరంలో వున్న కాంతిరూపం) సూక్ష్మాంతర శరీరం (శాశ్వతమైన) ఆత్మ స్వరూపం పై శరీరాల్లో ప్రతిదానికి భిన్నగుణాలున్నవి.

ప్రేత శరీరంలో కోపం, హింస, ద్వేషం, పోట్లాట వుంటుంది. దీనివల్ల నిర్ణయం లేకపోవడం, రక్తపాతం తగాదాలు పోట్లాటలు వస్తాయి. భావ శరీరంపై లక్షణాలే కాక ప్రేమ అభిమానము జాతి ధైర్యము సర్దుబాటు వుంటుంది. వీటిని చైతన్యం కావించడమే స్వాధిష్ఠానచక్రము.

సందేహాలు, సమస్యలు సూక్ష్మ శరీరం విశ్వాసం నిర్ణయముతో వీటిని మణిపూర చక్రంతో సర్దుబాటు చేసుకోవచ్చును. సూక్ష్మాంతర శరీరం కుండలి యోగంతో చైతన్యవంతం చేసుకోవచ్చును.

ఇప్పటికి కొంత తెలుసుకున్నారు. ఇప్పుడు సాధనలో మూడవ క్రియ ధ్యానయోగ సాధన గురించి తెలుసుకుందాం.

మూడవ క్రియ

దీనిని అజప జప అని కూడా పిలుస్తారు. ఆత్మజ్ఞాన సాధన మెట్టుగా చెప్పుకోవచ్చు. ఆందోళన, గందరగోళం తొలగించి ప్రశాంతంగా వాతావరణం, మానసిక కేంద్రీకరణా ధ్యానములో అంతరాత్మను చైతన్యవంతం చేయడం నిద్రాణమైవున్న శక్తులను లేపడం, శక్తిని పొందడం ఎలాగో చూద్దాం.

ప్రతి జీవి బ్రతికి వున్నంతవరకు ఊపిరి పీలుస్తుంది. మనిషి, జంతువులూ ఏదయినా ప్రాణమున్న ప్రతి జీవిలో శ్వాస కార్యక్రమం వుంటుంది. అయితే తెలియకుండా జరిగిపోతుంది. దానంతట అదే ప్రాణమున్నంతవరకు జరుగుతూనే వుంటుంది. కాని మనం గుర్తించము.

ఇప్పుడు మనము పీల్చేగాలి, వదిలే గాలిని గురించి పరిశీలిద్దాం, తెలుసుకుందాము. పీల్చినగాలి, వదలిన గాలి ఒకసారి పూర్తికాని పీల్చినగాలి వెంటనే వదలము. అది శరీరంలో ప్రయాణంచేసి తిరిగివచ్చినప్పుడు వదులుతామని ఎక్కడెక్కడ పోతుందో ఇది వరకు చిత్రం ద్వారా రెండవ క్రియలో తెలుసుకున్నారు.

శాస్త్రీయంగా గాలి ఉపయోగాలు కూడా మనకు కొంత తెలుసు. నిముషానికి 15 సార్లు ఊపిరి పీలుస్తాము. అంటే గంటకు 900 సార్లు, 21,600 సార్లు ఒక రోజులో మన శరీరంలో జరిగే ఈ కార్యక్రమం ఇంతవరకు గుర్తించలేదంటే ఆశ్చర్యంగా లేదూ? ఇది మొదటి ముఖ్య విషయం.

మన శరీరంలో (శారీరక, మానసికంగా కూడా) సహజమయిన శబ్దం వస్తుంది. గాలి పీల్చినప్పుడు సో అన్న శబ్దం తరంగం ఏర్పడుతుంది. గాలి వదిలినప్పుడు హం అని వదులుతుంటే శబ్దం వస్తుంది. సోహం అని కొందరు, అమిన్ లేక ఓం అని కొందరికి చప్పుడు వస్తుంది. ఇప్పటివరకు మీరు గుర్తించలేకపోతే ఇప్పుడయినా గమనించండి.

ఈ శబ్దమే మంత్రాలకు మూలం. ఓం సోహం, శివోహం అని గుర్తుంచుకోండి ఇది రెండవ విషయం.

మొదటి దశలో ఈ శ్వాసక్రియ మీకు ఆసనం అక్కరలేదు. శరీరం దృఢంగా కూర్చోనక్కరలేదు. నిల్చుని, కూర్చొని, నడుస్తూ, ప్రయాణిస్తూ కూడా చేయవలసిందల్లా శ్వాస కార్యక్రమాన్ని గుర్తించడమే త్వరగా, గబగబా, నిదానంగా, మామూలుగా ఎట్లా పీలుస్తున్నారో గుర్తించండి. నేను లోనికి గాలిని పీలుస్తున్నాను నేను గాలిని బయటకు వదిలేస్తున్నాను అని గుర్తించండి. ఇది మూడవ ముఖ్యమైన విషయం.

గాలిని, మంత్రాన్ని (సోహం) కలిపి చూడండి. గాలిని లోనికి పీలుస్తున్నాను గాలిని బయటికి వదులుతున్నాను అనేదానికి బదులు సోహం అనుకోండి. సో అని గాలి పీలుస్తూ, హం అని గాలి వదలండి. సోహం అనడానికి ప్రత్యేక ప్రయత్నం అక్కరలేదు. గాలితోపాటు శబ్ద తరంగాలు వస్తాయి. అది గమనిస్తే చాలు, వస్తున్న శబ్దం గుర్తించగలిగితే చాలు. ఇది నాలుగవ ముఖ్యమయిన విషయం.

సోహం సోహం బదులు హంసో హంసో అనిపించినా బాధపడనవసరం లేదు. అలా జరగడం కూడా మంచిదే. అదే సోహం సోహం అవుతుంది. నిరంతరం జరుగుతూ చర్విత చరణమవుతున్నా కార్యక్రమంలో ఇలా కనిపించడం సహజం. మీరు శబ్ద తరంగాలు గుర్తించగలిగితే చాలు.

లోపలకు వస్తున్న గాలి సో, బయటకు పోతున్న గాలి హం కదలికలను గుర్తించండి. 15 సార్లు అయితే నిముషం, 900 సార్లు గంట, 21,600 సార్లు అయితే ఒక రోజు గుర్తించడము మొదలుపెట్టిన దగ్గర్నుంచి శ్వాస కార్యక్రమం గుర్తుంచుకోండి.

నూరుసార్లు గాలిని పీలిస్తే ఒకసారి మరచిపోయి 99 సార్లు అనుకుంటే మీ లెక్క తప్పిందన్నమాట. మళ్ళీ మొదలుపెట్టండి. లెక్కసరిగా జ్ఞాపకం వుంచుకునే వరకు లెక్క పెట్టండి. ఖచ్చితంగా లెక్క గుర్తించే వరకు సాధన సక్రమం కాదు. ఇది అయిదవ ముఖ్య విషయం.

దీని తర్వాత సోహం మంత్రం అంటే శ్వాస పీల్చుట, వదులుట నాసికా పుటాల దగ్గర్నుంచి మూలాధార చక్రం వరకు పైన మానసిక స్థాయికి చేరే గాలి (ఆజ్ఞా చక్ర) వరకు గమనించాలి. రెండు కళ్ళ మధ్య ముక్కు కలిసిన చోటకు కళ్ళ దూరానికి మధ్య ఆజ్ఞచక్ర వరకు గుర్తించండి. మొదటి క్రియలో ఈ విషయం సచిత్రంగా చెప్పివున్నాం. ఇది ఆరవ ముఖ్యమయిన విషయం.

సోహం అన్నారు సహజ శబ్దతరంగం అదే మంత్రం అని చెప్పబడింది. ఈ శబ్దం శరీరం అంతటా వ్యాపించి శక్తివంతం చేస్తుంది. ఈ గుర్తింపు ప్రయత్నమే అనంత చక్రకు చైతన్యం ఇస్తుంది. ప్రయత్నిస్తున్న కొద్దీ సిద్ధి కలుగుతున్న సూచనలు కనిపిస్తాయి. మాటలో, తెలివిలో మార్పు, పరిస్థితుల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి.

అందుకే తాంత్రికాచార్యుడు గోరక్‌నాథ్ సోహం - సోహం అని జపం ప్రారంభించి చేయడం మొదలుపెడితే అంతరాత్మ సోహం-సోహం అంటూ 26000 సార్లు రోజూ జ్ఞాపకంలో అంటుంది. ఇదే జపమే ఈ శబ్దం గుండె (హృదయంలో) పుట్టి చెదరకుండా తరంగాలు శరీరాన్ని వ్యాపించాలి.

ఈ తరంగాలలో శరీరంలో భాగాలు ఉత్తేజమవుతాయి. శరీరమంతటా ఈ శబ్దం వ్యాపించడంతో కొత్తశక్తి వస్తుంది.

ప్రయోగానికి పిలుపు

ఈ సోహం గుర్తింపు 15 నిముషాలతో ప్రారంభించి క్రమంగా 30 నిముషాల వరకు శ్వాస కార్యక్రమం సోహం గుర్తించండి. క్రమంగా ఊపిరి చాలా లోతుగా పోతున్నట్టి నిదానంగా తేలికబడుతున్నట్టు వదలడం గుర్తిస్తారు. గొంతులో శబ్దం గరగర వినిపిస్తుంది. ఇంకా సాధన చేస్తూ అర నిముష గాలిని స్థంబింపచేసి ఆ తరువాత ఒక నిముషం వరకు స్థంబింప చేయగలిగేదాకా ఈ దశలో ప్రయత్నించాలి.

దీనినే ధ్యానసమాధి ప్రశాంతత అని కూడా చెప్పవచ్చును. ఇది మీరు ఆచరిస్తే చాలావరకు ముందుకు వచ్చారన్నమాట.

ఇప్పుడు గాలియొక్క పరిమాణాలను పరిశీలిద్దా. సహజంగా పీల్చడం, లోతుగా పీల్చడం, నిదానంగా పీల్చడం, పీల్చకుండా ఆపడం అని నాలుగు రకాలు. మన భావాలు, శారీరక స్థితిని బట్టి పై పరిమాణాలుంటాయి. పసిపిల్ల నిద్రపోతున్నప్పుడు పరిశీలిస్తే అర్థమవుతుంది.

నిద్రలో కళ్ళుమూతలు పడుతున్న శిశువు ఊపిరి లోతుగా అనిపిస్తుంది. నిద్రపోతున్నప్పుడు నిదానంగా వుంటుంది. ఇంకా ఎక్కువగా నిద్రపోతే గాలి పీల్చినప్పుడు ఆపేసినట్టు కనపడి హటాత్తుగా కదిలి మరలా పీల్చడం మొదలు పెడుతుంది.

మరోమెట్టు


శ్వాసక్రియా ప్రయోగం చేస్తున్నప్పుడు ఈ నాలుగు పరిణామాలను అనుభవిస్తారు. ఇంతవరకు ఎక్కడయినా, ఎప్పుడయినా ఊపిరి కార్యక్రమం అనుసరించవచ్చు. ఇపుడు ఏకాగ్రత ఆసనంగా కూర్చోవడం, ప్రశాంత వాతావరణంలో ప్రయత్నించాలి.

ఆటంకం లేనిచోట కళ్ళు మూసుకొని ప్రయత్నించాలి. అజపజప అని అంటారని చెప్పానే అదే కొంచెం పద్ధతిలో చేయాలన్నమాట! శరీరంలో గాలి ప్రయాణం చేసే మార్గం సోహం సంగతి స్పష్టంగా గుర్తించారు. ఆ మార్గాన్ని మార్చనట్టు ఊహించుకోండి.

నాసికాపుటాల దగ్గర్నుంచి ఆజ్ఞ చక్రం దగ్గరికి గాలిపీల్చి, తిరిగి అక్కణ్నుంచి నాసికాపుటద్వారా వదిలేసినట్టు భావించండి. ఈ విధముగా పీల్చిన గాలి నాభి, యితర చక్రాలు ఇతర భాగాలకు తిన్నగా మీ కిష్టమైన మార్గంలో ప్రయాణం చేస్తున్నట్లు భావించండి.

మధ్య మధ్యలో గాలిని స్తంభింప చేయండి. పీల్చడం, వదలడం శరీరంలో ఏ భాగానికయినా కావలసిన గాలిని పంపడము, వదలడము అలవాటు చేస్తున్నారన్నమాట. ఇది వ్రాసినంత తేలికగా సాధ్యం కాదు. కాని రోజూ నిర్ణీత కాలంలో 40 నిముషాలు ప్రయత్నిస్తే తప్పక వీలు కలుగుతుంది.

ప్రాణాయామం కూడా ఇదే పద్ధతి. దీర్ఘ ఉచ్వాస నిశ్వాసాలలో ఆ జప జప సాగించండి.



గాలిమార్గం గుర్తించండి. గాలిని బంధించడం, శ్వాసని పంపడం-వదలడం క్రమంగా సాధించితే మూడవక్రియ పూర్తి అయినట్లే.

నాలుగవ క్రియ

మనసు అటు ఇటు పరిగెత్తడం స్థిరత్వం లేకపోవడం అజప జప దశలో మీరు గుర్తిస్తారు. క్రయంగా ఒక స్థాయికి వస్తుంది. కేంద్రీకరించి, స్థిరంగా నిలువగలుగుతారు. మనసులో ఎన్నో గందరగోళాలు సృష్టింపబడి వుంటాయి. అంతులేని ఆలోచనలు అంతరాత్మలో అపస్మారంలో కూడా కేంద్రీకరణ యోగంలో మార్పు వస్తుంది. సంవత్సరాల తరబడి బుర్రలో యెన్నో ఆలోచనలు తెలివి వుంటాయి కదా!

బలవంతంగా కేంద్రీకరణ సాధనం కాదు. అనవసర ఆలోచనలను తప్పించుకొని క్రమంగా ధ్యానంలోకి రావాలి. మనసు ప్రశాంతతకు అంతరాయం కలిగించే ఆలోచనల నుండి మనసును తప్పించాలి అంటే ఆలోచనా ప్రక్షాళన చేయాలి.

మానసిక సంస్కారాలు చేసుకోవాలి. అంతర్ మౌన సాధన అంటారు. ఆలోచనలు మరచిపోగలగాలి. అలా మరచిపోగలిగిననాడు మానసిక కేంద్రీకరణ అక్కరలేదు అంటే మనసును ఇష్టము వచ్చిన విధంగా మలచుకోగల స్థితికి రావడమన్నమాట. ఆ స్థితికి రావడానికి ఈ క్రింది ప్రయత్నం చేయాలి.

హాయిగా, సుఖంగా కూర్చునిగాని, పడుకొనిగాని ప్రయత్నించ వచ్చును. ఆలోచనలను గమనించడం మనసును గమనించడమే ఆంతర్మౌన యోగం. పనిలేనివాని మెదడులో బోలెడన్ని ఆలోచనలు.

రానివ్వండి– ఎన్ని ఆలోచనలు వచ్చినా సరే గుర్తించండి. కళ్ళు మూసుకొని మనసులో జరిగే నాటకాన్నంతా చూడడం మట్టుకే వేరే ఆలోచన ప్రతి ఆలోచన వద్దు. మంచి ఆలోచనలు చెత్త ఆలోచనా ఎన్నో వస్తాయి. మోజులో ఆశలు వస్తాయి ఎంతవరకు వెళతామో వెళ్ళనివ్వండి.

ఎన్నెన్నో పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తాయి. ఎందుకు వస్తాయో తెలుసా, మీకు తెలిసీ–తెలియకుండా కూడా మీ బుర్రలో చోటుచేసుకుంటాయవి. ఆత్మలో, అంతరాత్మలో తర్జన భర్జనలు జరుగుతున్నాయన్నమాట!

ఏ ఆలోచనయినా తొలగించుకోవాలంటే దాన్ని పూర్తిగా, కూలంకషంగా మనసులో చర్చించుకొంటేనే సాధన. మధ్యలో ఆపివేసినా ఆలోచనలు పేరుకొని బుర్ర అంతా గందరగోళం అవుతుంది. ఏ పనయినా ప్రారంభం–ముగింపు లేకుండా సాగే స్థితి గందరగోళానికి దారితీస్తుంది.

నష్టమా–లాభమా, నష్టమా–లాభమా అని సాగదీస్తూ కూర్చుంటే అయోమయం, నిద్రపట్టదు. తేల్చేసుకొంటే లాభం, సంతోషం,నష్టం చేయగలిగిందేమీ లేదు. ఇకముందు జాగ్రత్తగా వుందాం. అంతటితో మానసిక క్షోభ వుండదు. సమస్యకు పరిష్కారం లేదా తెగగొట్టడం.

ఇష్టమా, అయిష్టమా, అవసరమో అనవసరమో అని కాదు. ఆ ఆలోచన మనసులో ఏ రూపం వేసుకుంది అని గ్రహించగలిగాలి. దీంతో దానికి ముగింపు. దీర్ఘ శ్వాసనిశ్వాసలు చేస్తూ పై చెప్పిన ప్రయోగం చేస్తే మానసిక సంస్కారం వస్తుంది.

మన ఆలోచనలను గమనించినపుడు అవి బలహీనమై మానిపోతాయి. మరి ఆ జ్ఞాపకం వుండదు. ఈ విధంగా సాధనచేస్తే నెలరోజుల్లో మానసిక ప్రక్షాళన అవుతుంద. దీనికోసమే దేవుడు, ప్రార్థన, భజన ఇలాంటి ప్రయత్నాలన్నీ!

మనుషులు స్థానం చేసుకున్న ఆలోచనలను బట్టే మన ప్రవర్తన వుంటుంది. దాచుకోవద్దు. తర్వాత ఆలోచిద్దాం అనుకోవద్దు. ప్రతి ఆలోచనను మానసికంగా చిత్రించుకొని పూర్తిగా గ్రహించండి. ఈ పద్ధతి ఆత్మహత్యా ధోరణి నుంచి రక్షిస్తాయి.

దుష్ట ప్రవర్తన్నుంచి తప్పిస్తాయి. పిచ్చి బుద్ధి మాంధ్యం లాంటి జబ్బులు రావు. తెలివికి ఆలోచనకు మధ్య ఏర్పడిన అవాంతరంవల్ల మనలో చాలామంద పనులు సక్రమంగా

చేయలేరు. ఆలోచనలు ఒకదానికి ఒకటి సంబంధముండక, ఆలోచనకు చేతకు సంబంధం వుండక అయోమయంగా వుంటారు చాలామంది.

అలా ఎందుకు చేశానో తెలియదు, అలా ఎందుకు చేయలేదు అని కొందరు అంటుంటారు. ఇలా చేద్దామన్న ఆలోచన బుర్రలోకి వస్తుంది. చేద్దామా వద్దా చెయ్యొద్దు అనుకుంటారు. చేస్తే ఇతరులేమనుకుంటారు. తప్పు బయటపడితే ఏదో భయం, అప్రతిష్ఠ, అవమానం అన్న ధోరణి చేయకూడదు, చేయరు.

చేద్దామనుకున్న పనులు కొన్ని ఈ విధంగా చేయుదురు. చేయకూడదనుకొన్న పనులు కొన్ని ఈ విధంగా చేస్తారు. సగం ఇష్టం, సగం ఇష్టం లేదు. ఇలాంటి విభిన్న తత్వాలు మనసులో ఎన్ని దాగి వుంటాయి. ఇవి ఎక్కువయితే భరించలేరు. నిరాశ, నిస్పృహ మానసిక అస్థిరతలే ఎన్నో వస్తాయి.

అంచేత ఆలోచనలను అణచి వేయవద్దు. బలవంతంగా మరచి పోవడానికి ప్రయత్నించవద్దు. రోజూ 15-30 నిముషాలపాటు ఈ ప్రయోగము పాటించండి. అంటే మనసు విప్పి అంతరంగంలో మాట్లాడుకోవడ అన్నమాట! ఈ మానసిక సంస్కారం తర్వాత అయిదవ క్రియకు పోదాం.

అయిదవ క్రియ

మానవుని మనసు చాలా శక్తివంతమైనది. ఇంతకు మించిన శక్తివంతమయినది శారీరకంగా మరొకటి లేదు. శక్తికి కేంద్రీకరిస్తే తిరుగులేని ఆయుధం.

ఒక దీపం వెలుగు కిరణాలు చుట్టూ వ్యాపించడం ద్వారా దాని శక్తిని తగ్గించుకొంటాయి. అలాకాక కాంతిని కేంద్రీకరించి ఒకే బిందువు వద్దకు తెచ్చినపుడు స్పష్టంగా కనిపించడమేకాదు, గోడ అవతల ఉన్నది కనిపిస్తుంది. లోహాన్ని కాంతికిరణంతో కన్నం పెట్టవచ్చును. అట్లాగే మనసుకూడా పరిపరి విధాల పరుగెత్తకుండా మనసు శక్తిని ఒకేచోట ప్రసరింపచేస్తే ఎంతటి పనయినా తేలికగా చేసుకోగలుతాము. కష్టమని వదిలేసింది తేలికవుతుంది.

మన శక్తిని కేంద్రీకరించినప్పుడు చైతన్యం, చురుకుదనం వస్తుంది. శరీరం చేయలేని పని మనసు చేస్తుంది. అద్భుత శక్తులు, విచిత్ర శక్తులు వస్తాయి (సంకల్ప బలం 1,2 భాగాలు-అంబడిపూడి చదవండి)

మూడవకన్ను ఆవిర్భవించి జరుగుతున్నది, జరగబోయేది కూడా మనకు అవగాహనకు వస్తుంది. దీనిని త్రటక అంటారు. కంటితో చూడటం, రెప్పలార్పకుండా, రెప్పలార్పుతూనో ఏదో ఒక దృశ్యాన్ని చూస్తుండాలి. ఈ విధంగా చూడడం వల్ల కంటిచూపు శక్తివంతంగా వుంటుంది.

జ్ఞానశక్తి పెరుగుతుంది. నేత్ర భాగములను బలిష్టం చేస్తుంది. తాంత్రిక యోగంలో ఇది రహస్యంగా చేసే సాధన. ఈ ప్రయత్నం ఎన్నో అద్భుత ఫలితాలను శక్తులను ఇస్తుంది. త్రటక రెండు దశలుగా చెబుతారు.


మొదటిది బయట దృష్టి కేంద్రీకరించడం, రెండవది అంతర త్రటక– ఆత్మ దృష్టి ఈ రెండు నిర్జన, ఏకాంత, ప్రశాంత వాతావరణములో కూర్చుని సాధన చేయాలి. కళ్ళు ఆర్పకుండా చూడాలి. చీకటి గదిలో ఒక కొవ్వొత్తిని వెలిగించి ఆ దీపాన్ని రెప్పార్పకుండా చూడటములో వీలవుతుంది.

త్రటక

వెలిగించిన కొవ్వొత్తి రెండడుగుల దూరంలో కంటి ఎత్తుకు సమానమయిన యెత్తులో అమర్చుకోవాలి. చూపుదోషం శక్తిని బట్టి ఈ దూరం మార్చుకోవచ్చును. స్పష్టంగా వెలుగు కనిపించాలి. గాలికి అటు ఇటు కదలడం మనసుకు చలించే స్థితి లేకుండా అమర్చుకోవాలి. అప్పుడే సాధ్యం.

యీపద్ధతిన కొంతకాలం చేసిన తర్వాత రెండవ దశకు వస్తాడు. కుర్చీమీద కాని చాపమీదకాని నేలమీదకాని కూర్చుని తలను పైకి, కిందకు కాక సరిగ్గా నిటారుగా వుంచి కంటితో చూడాలి.

శరీరాన్ని కదలకుండా బిగువుగా వుంచాలి. కళ్ళు మూసుకొని, అవసరమైతే శరీరాన్ని కాస్త కదిల్చి ఆ తర్వాత కదలకుండా వుంచాలి. గనుక, కాసేపుండాలి. 15 నిముషాలు వుంటే మంచిది.



శరీరం వటుత్వంగా వుంచారుకదా ఆ విషయం మనసులో గుర్తించాలి. ఓం ఓం అంటూ శబ్దాన్ని జపించాలి. ఆజ్ఞచక్రంలో శబ్దతరంగాలే ఓం ఇలా అంటున్నప్పుడు శరీరంలో వచ్చే మార్పులు గుర్తించండి. మనసులో శరీరంలోనూ మార్పు వస్తుంది. అజ్ఞ చక్రను మూడవకన్ను అని కూడా అంటారు.

కళ్ళు తెరచి వెలుగుతున్న కొవ్వొత్తిని చూడండి. సున్నితంగా ప్రయత్నం లేకుండా అలా చూస్తూండండి. రెప్పలార్పకుండా చూడలేకపోతే రెప్పను కొద్దిగా వాల్చి మరలా అదేవిధంగా చూడండి. శరీరము కదలకూడదు.

మీ యొక్క చూపు కొవ్వొత్తి వెలుగు మీద కేంద్రీకరింపబడి కాని బలవంతంగా సాధన వేపుకు లాగడానికి ప్రయత్నించకండి. సున్నితంగా క్షణంలో మారగలిగితేనే ప్రయత్నం కొనసాగాలి.

ప్రారంభంలో రెండు మూడు నిముషాలనుంచి పది నిముషాల వరకు ప్రయత్నించండి. చూపుకు-కన్నుకు యిబ్బంది. అనిపిస్తే వెంటనే కళ్ళు మూసేయండి. బలవంతానా కళ్ళ తెరచి చూడటానికి ప్రయత్నించకండి.

వీలున్నంత ఎక్కువసేపు రెప్పలార్పకుండా చూడగలిగిన తర్వాత కళ్ళుమూసుకొని ఆ వెలుగును ఊహించుకోవాలి. యింతవరకు కళ్ళతో చూస్తున్నారు. యిప్పుడు కళ్ళుమూసుకుని ఆ వెలుగును చిత్రించుకోవాలి. మనసు ఏ యితర విషయాల మీదకు పోకుండా వుంటేనే యిది సాధ్యం ఈ విధముగా చూడగలిగేవరకు రోజూ క్రమం తప్పకుండా ప్రయత్నించాలి.

ఈ విధముగా కళ్ళుమూసుకుని వెలుగును చూచినప్పుడు అది అలా స్థిరంగా వుండదు. క్రమంగా అదృశ్యమవుతుంది. వెంటనే కళ్ళు తెరవకండి. కొన్ని క్షణాల తర్వాత మరలా వెలుగు కనిపిస్తుంది. మనసులో కొవ్వొత్తి చీకటి గది మీ ప్రయత్నం ఇదంతా కాక వెలుగుతున్న గోళం చూస్తున్నట్లు, అది కూడా అదృశ్యమైపోయే స్థితి వరకు రావాలి.

కళ్ళు తెరిచే ముందు ఓం ఓం అని ఆరుసార్లు అని కళ్ళు తెరవండి, కళ్ళు తెరిచ వెలుగుతున్న కొవ్వొత్తిని ఆర్పేయండి. అద్భుతాలు మీకు అనుభవాలుగా వస్తాయి.

అంతర్ త్రటక

త్రటక సాధన ఎటువంటి లోపం లేకుండా చేయగలిగి పదిహేను రోజుల పాటు అనుభవం తర్వాతనే ఈ సాధన చేయాలి. లేకపోతే మనసు, దృశ్య చిత్రీకరణ సాధనం కాక చెదిరిపోతుంది. కొవ్వొత్తిని వెలిగించి చూడటం వుండదు. ఏమీ వుండదు.

చీకటిగా వున్న గదిలో ఒక కుర్చీమీద ఒక కాలుమీద కాలు వేసుకొని కూర్చుని, శరీరాన్ని నిటారుగా బరువుగా ఆసనం వేసినప్పుడు లాగా దీక్షగా వుంచాలి. గదిలో చీకటి, వెలుతురు లేదు. మధ్యలో కళ్ళు మూసుకొని కూర్చొని వున్నారు. శరీరాన్ని కదలించవద్దు. రాయిలాగుండాలి.

ఇది మానసిక శక్తికి సంబంధించిన యోగం. అంచేత శరీరానికి చలనంలేని నిశ్చలత్వాన్ని, ప్రశాంతతని భగ్నం కలిగించే శబ్దం కాని ఇతర ఆటంకాలు కాని వుండకూడదు. తాంత్రిక యోగంలో శరీరాన్ని రాయిలా వుంచడానికి మార్గాలున్నవి కాని ఇంకా ముందు ముందు తెలుసుకుందాం.

ప్రస్తుతానికి అంతరత్రటక ప్రయత్నంలో లోపం లేకుండా చేయండి. ఒక్కొక్క మెట్టు ఒక్కొక్క క్రియ ముందుకు వస్తున్నప్పుడు మీలో మార్పు కూడా వస్తుంది. ఆ వచ్చిన మార్పువల్ల బుద్ధివికాశం, సూక్ష్మ బుద్ధి, సంతోషము ఉండొచ్చు ఇంకా అనిర్వచనమైన ఆనందం పొందుతారు ముందు.

అంతరంగ దృష్టి కేంద్రీకరణ



పున్నమి లేక అమావాస్య రోజున మాత్రమే మంత్ర విద్య అయినా ఉపదేశమయినా చేసుకోవాలి. క్షుద్రశక్తులకు స్మశానము మంత్రశక్తులకు నది గురూపదేశానికి అనువైనవి. ఆముదం గింజలు, పుర్రె, చెక్క బొమ్మలు, సూదులు మొదలైనవి ప్రాథమిక అవసరాలు.

తమ మలమూత్రములను భక్షించిన తరువాతనే బాణామతి నేర్చుకోడానికి అర్హులు మంత్రోచ్ఛారణ తరువాత సంస్కార విధానాలు నేర్పుతారు. బొమ్మ ప్రయోగం ఎవరిపై చేయదలచుకొన్నారో ఆ వ్యక్తిది రంగూ రూపం వచ్చేలా తయారు చేస్తారు. లేదా ఆ వ్యక్తి ధరించిన బట్టను సంపాదించి దాంతో బొమ్మను చేస్తారు. గంధపు చెక్క, ఎకి, బాస్రికర్రతో, గుడ్డతో బొమ్మను తయారుచేయాలి.

కాళ్ళు, చేతులు, కన్ను ఇతర అవయవాలు కదల్చడానికి వీలుగా ఆ బొమ్మ వుంటుంది. స్మశానంలో రాత్రి పన్నెండు గంటల వేళ ఒంటి మీద బట్టలేవీ లేకుండా పూజలు చేయడంతో ఉపదేశం ప్రారంభమవుతుంది.

గురువు పసుపు కుంకుమలతో మండప ఆకారంలో గీతలు గీస్తాడు. ఎనిమిది కోణాలు గల పెద్ద చక్రం గీచి, ప్రతికోణం దగ్గరా చిన్న చక్రం గీస్తాడు.

అందులో నాలుగు చక్రాలు లోపలివైపు, నాలుగు చక్రాలు బయట గీస్తాడు. బొమ్మను పెద్ద చక్రం మధ్యభాగంలో బొమ్మను వుంచుతారు.

ఆ బొమ్మ నాభిపైన కుంకుమ పసుపు చల్లి మంత్రోచ్ఛారణ చేస్తారు.

జైగా మాయీ హరినారాయన్
గాలి అవుర్ గాన్
గుమ్‌కీ ఆయుంగా
అల్వేంగా గ్రామన్
సూరత్ మమ గురు మా సెంటిగె
హరినారాయణ నారతబంద
నారాయణ-నారాయణ

అని మంత్రం ఉచ్చరిస్తూ సూదులతో ఆముదం గింజలు బొమ్మపై పెట్టి గట్టిగా నొక్కుతారు.

ఇది బాణామతి ప్రయోగం. మంత్రోచ్ఛారణ అయినా తర్వాత వ్యక్తి పేరుచెప్పి ఛూ ఛూ ఛా అంటారు.



శరీరంలో వున్న ఆరు శక్తి కేంద్రాలను చిత్రంలో చూడవచ్చును.

దేవుడా - నా మాట ప్రకారం జరగాలి
గురుదేవా - నీకన్నా నాకు దేవుడులేడు
ఈ చిన్న సంస్కారంలో శక్తినివ్వు
ఈ ఊళ్ళో, దేశంలో, ప్రపంచంలో నామాట సాగాలి. కాదన్నవారు నాశనం కావాలి
నా ప్రార్థన మన్నించు, ఈ సూదితో పొడుస్తూ గుచ్చుతా
మేకు దిగగొడతా ఈ బొమ్మకు నేనేంచేస్తే అది వాడికి తగలాలి.

సముద్రంలో పారేస్తా కరిగేసరికి వాడు అయిపోవాలి ఈ బొమ్మ ఇంటిమీద పారేస్తా వాడింట్లో ఏడుపులు పెడబొబ్బలు వినిపించాలి.

ఈ అర్థం వచ్చేవిధంగా ఎవడిబాషలో వాడు ఆచక్రం మధ్య పసుపు కుంకుమలు చల్లుతూ ఉచ్చరించాలి కొందరు బొమ్మకు బదులు ఎముకను పెట్టి సంస్కారం తర్వాత ఆ ఎముకను వ్యక్తిమీద ప్రయోగించరు, వాడింటి మీద పడేస్తారు.

ఆ ఎముక వున్నంతకాలం ఆ వ్యక్తి బాధతో కుంగిపోతాడు. నిమ్మ పళ్ళుకూడా ప్రయోగానికి వాడతారు. 64 రకాల బాధలు బాణామతితో పెట్టవచ్చని గుల్బర్గాలో తెలిసినవారు చెబుతారు. రక్తం కక్కడం, మూత్రంలో రక్తం పడడం దగ్గర్నుంచి గర్భస్రావం జబ్బులు అన్ని కూడా వస్తాయి. బొమ్మను ఏ విధంగా బాధిస్తే ఆ విధమైన బాధ కలుగుతుంది.

బొమ్మను వెళ్ళు, కొట్టు, గొంతు, తలబాదుకో అని ఆజ్ఞాపిస్తే ఆ విధంగా ఆ మనిషి అనుసరిస్తారు.

ఆవహించడం

భూతప్రేత పిశాచాలతో పాటు తాంత్రిక యోగం ద్వారా కూడా మనుషులలో ఆవహించే అవకాశం వుంది. మత్తుగా వుండడం పరధ్యానంగా వుండడం. పిచ్చి పిచ్చి నవ్వులు నవ్వడం. ఏడ్వడము రకరకాలు. హిస్టీరియా అని డాక్టర్లు చెప్పే రోగ లక్షణాలు ఇదీ పోలికగా వుండవచ్చు.

ఈ ఆవహించడం అనేది సైన్సు రీత్యా ఒప్పుకోరు ఎందుకంటే వారికి తెలియదు. తెలియదని శాస్త్రకారుడు అనేదానికి బదులు అది హిస్టీరియా అని ఊరుకుంటాడు. హిస్టీరియాకు మందిచ్చి చికిత్స చేయవచ్చు కదా! దానికి అనేక డొంకతిరుగుడు సమాధానాలు చెబుతారు. వేళగాన వేళలో మధ్యాహ్నం పన్నెండు గంటలు, రాత్రి పన్నెండు గంటలు తిరిగినప్పుడు ఇలాంటివి జరగవచ్చు.

చోళంగపురం (శివలింగపురం అసలు పేరు, ఆంధ్రరాష్ట్రం నుంచి మద్రాసుకు బదిలీ అయిన తాలూకా) లో అలాంటి వారికి చికిత్స చేస్తారు. ఎప్పుడూ ఊరు వదలని వ్యక్తి భాష తెలియని వ్యక్తి కొత్తభాష మాట్లాడడం వయసుమించిన మాటలు మాట్లాడడము జరుగుతుంది.

యక్షులు తిరుగుతూ కన్నె పిల్లలను ఆవహించడం, క్షుద్రదేవతలు శక్తులు ఆవహించడం గురించి మనపూర్వులు చెప్పేవారు. కోరికలు తీరకుండా అర్థాంతరంగా చనిపోయిన వారుకూడా ఇతరులతో చేరి కోర్కెలు తీర్చుకుంటారు. (వివరాలకు అంబడిపూడి పునర్జన్మ పుస్తకం చదవండి)

20-40 ఏళ్ళ స్త్రీలు ఎక్కువగా ఇలాంటి స్థితికి గురి అవుతారు. గర్భిణీ స్త్రీలకు గర్భస్రావం జరుగుతుంది. కొంతమంది స్త్రీలపైన కుటుంబంలో చనిపోయినవారు ఆవహించి మంచీచెడు చెబుతారు. సలహాలిస్తారు. గంటసేపు ఈ విధంగా మాట్లాడిన

స్త్రీని కాసేపయ్యాక పలకరిస్తే తనకేమీ తెలియుదంటుంది. ఆఫ్రికాలో సామూహిక నృత్యం చేసేటప్పుడు పారవశ్యం చెంది గెంతుతారు.

మనదేశంలో భజనచేస్తూ మత్తులో పడిపోయే వారున్నారు. కురంగేశ్వరరావు (నర్సరావుపేట మునిసిపల్ హైస్కూల్ టీచరుగా పనిచేసిన రామదాసు హరికథ చెబుతా మధ్యలో మైమరచి పోయేవాడు. తనను తాను మరచి పోవడం వల్ల ఈ స్థితి వస్తుందని శాస్త్రకారులు చెబుతారు.

అర్ధరాత్రి గలగల చప్పుడు ఎవరో మాట్లాడినట్లు చప్పుడు వినిపించడం కొత్తయిళ్ళలో కొంతమందికి అనుభవమే, ఇటు నుంచి అటు శబ్దం ప్రయాణం చేస్తుంది. లంకెల బిందెలు కనపడ్డం-బలిఇవ్వడం లాంటిది వినేవుంటారు.

హత్య చేయబడిన వ్యక్తి తన ఆత్మీయులకు ఆచూకి చెప్పడం సందేశాలివ్వడం లేదా మనిషిపై ప్రయోగం జరిగినప్పుడు ఇలా చేయి అలా చేయి అని ఎవరో ఆదేశాలిచ్చినట్టు జరగడం కొన్ని సందర్భాలలో వినేవుంటారు. ఇలాంటి వారిని డాక్టర్లు కాపాడలేరు. మెహిందీపూర్ (అల్హాబాద్ దగ్గర) గుడిలో కిషోర్ పురి అనే వ్యక్తి, దెయ్యాలకు చికిత్స చేస్తాడు. చాలా దేవాలయాల దగ్గరే ప్రేతరాజు దేవాలయంలో దెయ్యాలు సమావేశం జరుగుతుందని అక్కడి ప్రజలు నమ్ముతారు.

మెహిందీపూర్‌కు వెళ్లాలంటే బండికుయ్-మందవార్ స్టేషన్‌లో దిగాలి. ఈ ఊళ్ళో 40 ధర్మశాలలున్నాయి. రోజూ రెండు వందలకిపైగా వస్తుంటారు. ఇక్కడ అనేక మంది నయమై మనియార్డరు ద్వారా విరాళాల ద్వారా డబ్బు మెహంతుకు పంపుతుంటారు. ఈ నమ్మకాలు మన దేశంలోనేకాదు ప్రపంచంలో అన్ని దేశాల్లో వుంది గ్రీకు, రోమన్ ఈజిప్టులలో రాజమాంత్రికులుండేవారు. ఆఫ్రికాలో ప్రతి గ్రామంలో ఒక మాంత్రికుడ వుంటాడు. గ్రీకు, రోమను మాంత్రికులు వరదలు, గాలి, మబ్బులను అదుపులో పెట్టేవారని వారి చరిత్రలు చెబుతాయి. ఈజిప్టులో మాంత్రికులు కర్రలను పాములుగా మార్చి బాధపడితే మోజెస్ దివ్యశక్తులతో ఎదుర్కొన్నాడని బైబిలు కథ వుంది. 690 క్రీస్తు తర్వాత బహుమియాకు రాణిగా పట్టాభిషేకం చేయబడిన లిబుస్సా, 967 సంవత్సరం స్కాట్లండ్ రాజా డఫ్‌ను తొలగించడానికి చేసిన ప్రయత్నాలు చారిత్రాత్మకమైనవి.

డఫ్‌రాజు గారికి కడుపునొప్పి, ధారాపాతంగా చమట కారడం, చిత్ర విచిత్రమైన బాధలు అనుభవించాడు. రాజుగారు నమ్మిన విశ్వాసపాత్రుడైన మాంత్రికుడు ప్రయోగం చేస్తున్న స్త్రీలను గుర్తించి హతమార్చి రాజు ప్రాణాన్ని కాపాడాడు. ఆఫ్రికాలో ఎక్కువగా మంత్ర తంత్రాల మీద నమ్మకం వుంది.

బాలాయ్ బోసిగో (రాత్రి మాంత్రికులు) బాలాయ్ మొట్సెగరె (పగలు మాంత్రికులు) తస్వాని జాతి వంశపారంపర్యం వచ్చే మాంత్రిక శక్తిపరులున్నట్లు ఆఫ్రికా ప్రభుత్వం కూడా ఒప్పుకుంటుంది. ఫ్రాన్సులో 1200 మంది మాంత్రికులు జర్మనీలో 800 సబ్బత్ కేంద్రాలు 16వ శతాబ్దంలో వున్నట్టు చెబుతారు.

ఈ కాలంలోనే దెయ్యాలు, భూతాలు, మాంత్రికులు పిల్లలను బలిఇస్తారని గుర్తించి జాగ్రత్తపడ్డారు. ఇది ఇలా వుండగా తమ శత్రువులని చంపడానికి మతాధిపతులు, రాజులు, మాంత్రికుల్ని, మాంత్రికుల పేరుని వినియోగించుకున్నట్లు విచ్‌క్రాఫ్ట అండ్ సోర్సరీలూ వివరించారు.

పిరికివాణ్ని, విచారంలో వున్నవాడిని, కోపాధికుని, ఏకాకిని, అందంగా వున్న లేక నిండుగా అలంకరించుకుని వున్న పెళ్ళికొడుకుని గ్రహాలు ఆశిస్తాయి, స్త్రీలలో గర్భిణిని, పురిటాలును, సమర్థాడిన, లేక కన్నెపిల్లల్ని, సూనె, వాసన, రాసుకున్నది, కిలకిల నవ్వుతూ నలుగురిలో వున్నదానిని ఆవహిస్తాయి. నాలుగు రోడ్ల కూడలిలో పారేసిన హారతి నిమ్మకాయలు, అన్నం, బొగ్గు, తొక్కినవారికి చికాకులు కలుగుతాయి.

మనకు తెలియకుండా మనచుట్టూ ఎన్నో జీవులుంటాయి. వాటి ప్రేరణవల్లకూడా మనకు అపకారం జరగవచ్చును. ఒక్కొక్కప్పుడు మన ఎదురుగా ఉండే ఎవరో పలకరించినట్లు అనిపిస్తుంది. కానీ మనకు కనపడరు కర్మకాండలంటే తద్దినము తర్పణం-దహనం మొదలైన సంస్కారములు జరపనుండనివారు ప్రేత రూపంలో తిరుగుతుంటారు. అవి అటు ప్రేతాత్మలతో, ఇటు మనుషులతో సంబంధం పెట్టుకునే స్థితిలో వుంటాయి. వారికి తోడు అటు పుణ్యాత్ములు కాని మధ్యనరకం వారు కొందరు ఈ భూలోకంలో కొంతకాలం వుంటారు. వారుకూడా తమ కోరికలు తీర్చుకోవడం కోసం ఇతరులను ఆవహిస్తారు.

కొంతమంది అర్థాంతరంగా చనిపోయినప్పుడు అది కనిపెట్టిన మాంత్రికులు ఆ శరీరాన్ని దహన సంస్కారాలు చేయడానికి బదులు నిలువచేసి లేదా కొన్ని సంస్కారాలతో బంధించి ఉంచుతారు. ఆ శరీరానికి సంబంధించిన జీవుని ఆకర్షించి, ఆ జీవుని ద్వారా తమ పనులు మాంత్రికులు సాధిస్తారు. అట్లాంటివారి ప్రయోగం వల్లకూడా మనిషిలో మనిషి చేరడం జరగవచ్చు.

స్మశానాల్లో రాత్రిపూట భూతప్రేత పిశాచులు తిరుగుతాయని చెబితే చాలామందికి నమ్మకం వుండదు. స్మశానంలో శవాల జీవులు సూక్ష్మరూపాలు సంచరిస్తుంటాయి. శవం మీద పూలు, వస్త్రాలుకూడా మాంత్రికంగా చాలా ఉపయోగకరమైనవి, అర్థరాత్రి స్మశానంలో ఉపదేశాలకు కారణం యిదే.

శవం ముందు ప్రతిజ్ఞలు మాటలుకూడా శక్తివంతమైనవిగా చనిపోయిన వ్యక్తి అండదండలున్న వారికి ప్రయోజనకారిగా వుంటుంది. చనిపోయిన వారి శక్తి పూర్తిగా ఆత్మీయులకుంటుంది. చనిపోయినవాని బిడ్డలు భార్య తలకు మించిన పనిచేయగలగడము ఈ విధంగానే!

యివి గాక గ్రహాల విషయంకూడా చూద్దాం దేవగ్రహము పట్టుకున్నవాడు నిష్ఠ నియమాలతో శుచిగా ఉంటాడు. భక్తి గౌరవము-హుందా కలిగిఉంటారు.

చెమటలు-పెద్దవారిని దూషించేవాడు యితరుల గొప్పతనాన్ని సహించలేనివాడు

తిండిబోతు-తాగుబోతు దరుబోతు, చెడుమాత్రమే ఆలోచించే స్వభావం రాక్షసగ్రహం పట్టినట్లు గుర్తించాలి.

కళలపట్ల ఆపేక్ష, కామాతురుడు అయితే గంధర్వ గ్రహము పట్టినట్టు చెబుతారు. ఎర్రటి కనులు, పర్వతవాపాన్ని ఆశించేవాడు. పాలు-పూలు-కాటుక పట్ల మోజుచూపే వాడిని నాగగ్రహం పట్టిందంటారు. నాలుక చప్పరిస్తూ కదుపుతూంటారు.

చేపలు, మాంసము-దుష్టస్వభావుడుగా శిధిలాలలో పాడుపడిన కంపల్లా వుండేవాడు సైతానుగ్రహం పట్టినవాడు.

వేదం-పాండిత్యం నిష్ణాతుడు శక్తి అజేయుడుగా గుర్తింపబడిన వాడని బ్రహ్మరాక్షసి గ్రహం చేరినట్టు చెబుతారు.

పసిపిల్లల్లా ప్రవర్తించేవాడిని కుమారగ్రహంగా చెబుతారు. పిల్లలతో ఆడుతూ పాడుతూ గడపడంలో వీరికి సంతోషం-యీ విధంగా గ్రహాలు మనుషులను చేరి తమ కిష్టమైన విధంగా గడుపుతాయి. జాతిలక్షణాలనుబట్టి ఆ గ్రహం పీడ ఏ జాతిదో చెప్పవచ్చును. వీటిని ప్రేతాలని దెయ్యాలని, భూతాలని అంటారు. కార్తీక పురాణాలలో సుశ్రుంలో వీటిని గురించి వివరణ వుంది.

బైబిలు ఖురానులలో గూడా దెయ్యాలు భూతాలున్నట్టు చెబుతారు. దుష్టగ్రహాలు కూడా వుంటాయి. అద్భుతాలు చేయించి అందరూ ఆశ్చర్య పడుతుంటే కాక శక్తి గ్రహాలు కూడా వుంటాయి. అద్భుతాలు చేయించి అందరూ ఆశ్చర్యపడుతుంటే చూచి ఆనందిస్తాయి. కుస్తీలో ఓడిపోయిన వాడు దయ్యామై తనను ఓడించినవాడిని దెబ్బతీయడానికి అవహిస్తాడు.

వీటికి సూక్ష్మరూపం వుంటుంది, శరీరం వుండదు. అనుభూతి వుంటుంది. కాని అనుభవానికి అవకాశం లేనందువల్లనే యితరులతో చేరి గడుపుతారు యక్ష, గంధర్వులు-దేవిలోకంలోవారు శాపగ్రస్తులు కారణ జన్మములుగా భూలోకంచేరి ఆవహిస్తారు. శరీరం దెబ్బతగిలి, ముక్కలై జీవుడు వుండడానికి వీల్లేనప్పుడు ఆ ఆత్మ అటు యిటు తిరిగి అందుబాటులోవున్న వారిలో ప్రవేశిస్తుంది.

నిజానికి మనిషి శరీరంలో శక్తి ఈ భూతప్రేత, పిశాచ గ్రహాలను తరిమివేయడానికి ప్రయత్నిస్తుంది. ఆఘర్షణ ఫలితమే యోనిలో రక్త స్రావం, నోట్లోనించి రక్తం పడడం జరుగుతుంది. పిల్లలు ఉలిక్కిపడడం భయంతో జ్వరం రావడము లాంటివి కూడా చూచేవుంటారు.

బలికాములు, రతికాములు, హంతకాములు ఈ మూడు రకాలు దుష్టగ్రహాలుచేరిన మనుషులలో తిండిబోతుతనం, విపరీతమైన వాంఛ చంపాలన్న కుతూహలముతో వుంటారు. ఏభయములేని ఈ గ్రహాల ప్రవర్తన అతి బాహ్యాముగ కఠోరంగాను వుంటాయి.

హాహూ-అనడం జుత్తుపీక్కోవడం, పొలికేకలు వేస్తేనే ఏదో శరీరంలో ప్రవేశించినట్టు అనుకొంటారు చాలా మంది. గ్రహం ప్రవేశించినట్టు అసలు వ్యక్తికే తెలియదు. ఏమిటి విధంగా మారిపోయాను అని అప్పుడప్పుడు ఆలోచిస్తారు. కాని అంతలో గ్రహపీడల

వల్ల గుర్తింపు పోతుంది దేవ, దైత్య, గంధర్వ, యక్ష, పితృ, నాగ, రాక్షస పిశాచాలు ముఖ్యంగా చెప్పారు.

కొన్నిచోట్ల యిష్టదైవం ఆదేసించడం కూడా కద్దు. ఈ దుష్టశక్తులు విచ్చలవిడిగా తిరుగుతాయి. పాడుపడిన భావి, గుడి, మోదైన చెట్టు స్మశానంలో ఎక్కువగా వుంటాయి. కొంటెపనులు చేసి ఆనందించే దెయ్యాలు కూడా వుంటాయి. అమ్మాయిలపట్ల ఆపేక్షకలవారికి అమ్మాయిలాగా కనిపించి వూరికి దూరంగా తీసుకువెళ్ళి భయం పెట్టి అల్లరిచేసి పంపేదెయ్యాలు-మనిషిని తప్పుదారిని పట్టించే పిశాచాలు వున్నాయి.

మనుషుల్లోకూడా చిత్రవిచిత్రమైన వాళ్ళున్నారు. పక్కవాడి పెళ్ళాం నా దగ్గరికి రావాలి. ఊళ్ళో ఆడపడచులందరూ నా పక్కకిరావాలి అని దేవుళ్ళకు దణ్ణం పెట్టేస్తున్నారు. తమ కోరికలు ఇతరులకు హానికలిగే విధంగా వుండడం మంచిదికాదు. అందులో దేవుణ్ణి ఈవిధంగా ప్రార్థించడం దారుణం.

దేవతలు ఎలాగూ కరుణించరు గనుక ఈ గ్రహాలు వీళ్ళను చేరి వారి కోరికలను తీర్చినట్టుగా తాము అనుభవించి ఆనందిస్తాయి, కళ్ళు తిప్పడంలో ఉచ్ఛ్వాసనిశ్వాసలో మార్పులనుబట్టి మనిషిలో మార్పును గ్రహించవచ్చును కాని బయటి వారికి తెలియదు.

భార్యకు, భర్తకు బరువు, స్పర్శ చైతన్యం. అంతరంగం తెలుసు ఏమిటో ఇలా మారి పోవడం అని బాధ పడుతుంటారేగాని ఏదో గ్రహం పట్టుకొని పీడిస్తున్నదని మాత్రం ఆలోచనరాదు. నిజానికి తద్దినాలలో, తర్పణాలలో, ముత్తయిదువులుగా చనిపోయినవారిని చూస్తూ వాయినాలిచ్చి దండాలు పెడతాం.

తాత నీలోవుండి పనులు పూర్తి చేయించాలని మనవడిని ఆశీర్వదిస్తుంది అవ్వ. అంతేగాక దేవతల్ని కూడా అండదండలుగా వుండమని ప్రార్థిస్తాము. దక్షిణాదిలో ప్రతి ఊరిలో ఊరిదేవత వుంటుంది. కష్టాలలో ఈ దేవత ప్రవేశించి ధైర్యంగా వుంచుతుంది.

కొంతమంది తాము సాధించిన శక్తులను దేవుళ్ళ పేరిట ప్రదర్శిస్తారు. దేవతకాని దెయ్యంకాని మనిషి మనసు పనిచేయకుండా తన ప్రభావంతో తన పలుకు పలికిస్తుంది. పలికినవారికి ఏమి పలుకుతున్నారో తెలియదు. ఆవులింతలు, ఒళ్ళు నొప్పులని కొందరంటూవుంటారు.

చాలావరకు సంభోగ ఫలితమే మనిషితో భూతం సంభోగించడం జరుగుతుంది. కొంతమంది ముక్కో కళ్ళో పైకి పోయి చిత్రమైన మొహంలా వుంటుంది. ఇలా దెయ్యాలకు భూతాలకు పుట్టినవారే కొత్తపోలికలతో వున్న వారిని పరిశీలిస్తే అవయవపొందికలో కూడా మార్పు వుంటుంది. దెయ్యాల బిడ్డ కథగా ఓమెన్ ఇంగ్లీషు చిత్రాలు నిర్మించబడినవి.

శ్మశాన ప్రాముఖ్యత

ఇంతవరకు చదివిన దానినిబట్టి శ్మశానం తాంత్రిక యోగానికి ముఖ్యమని తెలుసుకున్నారు. మనుషులు నడయాడని వీధులు, కొండలు, కోనలు, నదులు, ఇల్లు, చింత చెట్లు, చిలక వృక్షములు, అశ్వత్థ వృక్షములు, ఇంటిచూర్లు, మురికి,

కల్మషమాలిన్యమున్న చోట్ల క్షుద్రజీవులు వుంటాయి. ముఖ్యంగా శ్మశానంలో మనుషులు జీవితము చాలించి ఖననమైన ప్రదేశం శక్తులకు నిలయం.

శవము, శవముపైమాల, కపాళము, అస్థికలు, సగం కాలిన కొరువులు, వెంట్రుకలు అన్నీ దొరుకుతాయి. తిరుత్తణి నగరి మధ్య మహిషాసురమర్దని అలయం వుంది. రెండవ లైను రైలు పట్టాలు వేస్తుంటే విగ్రహం భూమిలో దొరికింది. పూజా పునస్కారం లేకుండా వుంచారు. రోజు ఆ విగ్రహం కనుచూపు మేరలో అగ్ని ప్రమాదం జరిగేది.

కామకోటి పీఠాధిపతి దృష్టికి ఈ విషయం తెస్తే ఆ విగ్రహం ప్రతిస్థాపించవలసిన చోటు నిర్ణయించి సూచించారు. ఆలయం, విగ్రహ ప్రతిష్టాపన జరిగిన రోజు వందలాది భక్తులు వస్తూంటారు. కాని చిత్రమేమిటంటే రాహు కాలము వర్జము యమగండం వేళల్లోనే పూజలు చేయాలని సూచించారు. అంటే క్షుద్రశక్తులకు దుర్ముహూర్తములు కావాలి మరి మహిషాసురమర్ధనికి ఈ విషయం పరిశీలిస్తే అది శ్మశానమని ఆ విగ్రహం కాపాలికులచే నిర్మించబడినదని తెలుస్తున్నది.

శ్మశాన పూజలు సామాన్యంగా పుణ్యఘుడియలుకాక పై చెప్పిన పద్ధతిలోనే వుంటాయి. అష్టమి చతుర్దశి, అమావాస్య, గ్రహణం, ఆదివారం కొందరు మంగళవారం సాధన ప్రారంభిస్తారు. మాంస నైవేద్యంతో ఉపాసన చేయాలి. జంతుబలి ఇచ్చి, ఆ తలమీద దీపపు ప్రమిద వెలిగించడం కాపాలికుల అలవాటు. చిందిన రక్తం చేతులతో తీసుకుని చుట్టూ చల్లుతారు.

తాను చేయలేనిపని చేయడానికి ప్రవేసించే శక్తిలేనప్పుడు, ఆ శక్తి సాధించే ఓపిక లేనప్పుడు మరొక జీవిని శరీరం నుంచి తప్పించి ఆ ఆత్మను తనలో ఇముడ్చుకోవడం బలి ఉద్దేశ్యము, జంతువులను మేక, గొర్రె, దున్నపోతును కూడా బలియిస్తారు.

కొబ్బరి, గుమ్మడిలో జీవశక్తి వుందని అవి అటు క్షుద్రదేవతలకు ఇటు గ్రామ దేవతలకు, దేవతలకు ప్రతీయని, అంచేత పూజకు గుమ్మడి, కొబ్బరికాయలు వాడుతారని అంటారు. గర్భస్రావమయిన పిండము శిశువును కూడా బలి ఇచ్చు ఆచారముండేది. క్రమంగా ఆ పద్ధతి మారి బొమ్మచేసి దానికి ప్రాణప్రతిష్ట చేయడం అలవాటు పట్టారు.

యజ్ఞంలో మేకను మంత్రోచ్ఛారణతో ప్రాణం పోగొట్టి దాన్ని ఆజ్యంలో కలిపి పచనంచేసి ప్రసాదంగా పెట్టేవారు. క్రమంగా ఆ అలవాటుపోయి పిండితో మేకను తయారుచేసి ప్రాణ ప్రతిష్టచేసి దానిని బలియిచ్చి యజ్ఞ ప్రసాదంగా పచనం చేసేవారు. వాటి విషయం తర్వాత తెలుసుకుందాం.

మనం ప్రస్తుత్తం శ్మశానంలో శక్తుల సాధనకు సంబంధించిన అవసరాలు అన్ని దొరుకుతాయని తెలుసుకొన్నాం. శవములమీద కూర్చుని సాధనము చేసేవారు, కాని యీ రోజుల్లో అది సాధ్యంకాదు కనుక శవరూపమును వాడుకోవచ్చును. మారేడు చెట్టు క్రింద యీ సాధన మంచి దంటారు.

తెల్ల జిల్లేడు పూలను తన వీర్యములో అద్దుతూ కాళిని వెయ్యిసార్లు పూజించాలి.

యిక్కడ పరమశివుని స్తోత్రం చేయడం మంచిది. శ్మశాన భూమి రుద్రభూమిగా చెబుతారు కూడా.

పూర్వకాలంలో రాజ గురువులు శ్మశానంలో సాధనచేసేవారు. ఆరు నెలలు సాధనచేస్తే ఏదో ఒక శక్తిని తప్పక సాధించవచ్చని తాంత్రికులు ఖచ్చితంగా చెబుతారు. శ్మశానంలో ప్రేత శక్తులుండడం వాటిని ఉపయోగించుకోవడం ద్వారా క్షుద్రశక్తులు సాధించవచ్చు.

కాని శ్మశాన సాధన అంత తేలికగా సాధ్యంకాదు. వాతావరణం భయంకరంగా వుంటుంది. గాలి-చక్రం చిత్ర శబ్దాలతో ఒడలు గగుర్పాటు చెందే విధంగా వుంటుంది. ఎంతో ధైర్యం వుండాలి. శవంమీద పూలు దగ్గర్నుంచి కాల్చిన బూడిదవరకు శక్తిగలవే వాటిలో చైతన్యం తీసుకురావడం తేలిక.

బూడిదను అభిమంత్రించి ఇంటిమీదవేసినా మనిషి మీద వేసినా ప్రమాదమే! ఎముకలతో పుర్రెలతో హారం ఎందుకు వేసుకుంటారంటే ఆ పుర్రె-ఎముకలు మనిషికి శక్తినిస్తుందని అందుకే ధరిస్తారు. శవంపై కూర్చొని పూజిస్తే త్వరగా సిద్ధినొందవచ్చు. కాని యీనాడు అది ప్రమాదకరం. అందుకే ఏ అడవుల్లోనో నిర్మానుష్య ప్రదేశాల్లోనో శివపూజలు చేస్తుంటారు.

తెలియకుండా ఆదారినపోయే వారిని బలిచ్చి, ఆరక్తంతో దేవిని పూజచేసి ఆ శవంమీద కూర్చుని పూజచేస్తారు. అంచేతనే ఒంటరిగా నిరారణ్యంలోకి పోవడం మంచిదికాదు. అయితే శవాన్ని కాకుండా పుర్రెను కూడా పూజించవచ్చు. సాధనకు పనికివస్తుంది. మాయలమారి దగ్గర్నుంచి విక్రమార్కుడిదాకా సాధనచేసి శక్తిని పొందినవారే.

అష్టలోహములతో కత్తిని చేయించి దానిమీద ఖడ్గమంత్రం వ్రాసి జపంచేస్తూ హెూమం చేయాలి. ఆ ఖడ్గాన్ని శవానికి గుచ్చి ఆ శవాన్ని రావిచెట్టుకొమ్మకు కట్టాలి. శవం పచ్చిదనం పోయి పూర్తిగా జీర్ణావస్థకు వచ్చిన తర్వాత శవ సంస్కారంచేసి ఆ ఖడ్గాన్ని ధరించి వాడుకోవచ్చు.

యిదిగో వాణ్ని చంపిరా అంటే చంపివస్తుందట. యీ విషయం విజయనగరానికి చెందిన శ్రీ జగన్నాథంగారు (బరంపురం) వివరించారు. మంగళవారం మారేడు చెక్కను తెచ్చి శ్మశానంలో పాతి మహిషాసురమర్ధిని హెూమంలో వేయాలి. ఆ చెక్కను పాతి పెట్టిన చోటుకు దగ్గరగా వీలుంటే శవంపైనా లేకపోతే పుర్రెను ఎదురుగా పెట్టుకొని సాధన చేయాలి.

మన దేశంలో పరకాయ ప్రవేశ విద్యసాధించారు. అంటే ప్రస్తుతం వున్న శరీరాన్ని వదిలి మరొక శరీరంలోకి చేరడం, ముందు ముందు తెలుసుకుందాం. శ్వాస నిశ్వాస కార్యక్రమంలో సంబంధం వున్న సూక్ష్మ శరీరం దాని పోకడను గుర్తించదానికి ప్రయత్నం చేయాలి. దానికి మానసికంగా ప్రాణాయామాన్ని తప్ప మరే విషయం జ్ఞాపకం లేకుండా వుండే స్థితికి రావాలి.

ఉచ్ఛ్వాస్వ నిశ్వాసకార్యక్రమం దాని శబ్దం తప్ప మరేదీ వినపడకూడదు. గాలి పీల్చినపుడు

అది పోయేమార్గం గమనించాలి. శరీరం సాగడం, సంతోషించడం కనిపిస్తుంది.

మానసికంగా జరిగే పని అనుభవం కనిపిస్తుంది. శరీరకంగా కాదు విచిత్రంగా వుంది కదూ ఈ మార్పులకు కారణం శరీరంలో వున్న సూక్ష్మశరీరం.

క్రమంగా ఉచ్ఛ్వాస నిశ్వాస కార్యక్రమ గమనిక మరింత అద్భుతం చేస్తూ శరీరం అచేతనంగా వుంచగలుగుతూ సాధనచేస్తే క్రమంగా కొంత కాలానికి పరిమితి చెంది సూక్ష్మశరీరం బిందురూపంలో గోచరిస్తుంది.

హఠాత్తుగా నిద్రపోతున్నవాడ్ని లేపండి, కదపండి లేచి వింతగా అటు ఇటు చూస్తాడు.

కాసేపయిన తర్వాతగాని మామూలు స్థితికి రాడు. నిద్రపోతున్నప్పుడు సూక్ష్మశరీరం శరీరం వేరవడం వల్ల ఈ విధంగా హఠాత్తుగా లేపినపుడు తిరిగి సూక్ష్మశరీరం శరీరంలో ప్రవేశించేవరకు శూన్యంగా చూస్తాడు.

ఒక్కొక్కప్పుడు ఈ సూక్ష్మశరీరం త్వరగా చేరుకోదు. అప్పుడు బలవంతాన లేపినా కూడా మగతగా, శూన్యంగా వుంటారు. ఒక్కొక్కప్పుడు గంటవరకు కూడా మగతగా ఏమీ తెలియకుండా వుండవచ్చు.

ఈ మధ్య కోమా అంటారే ఆవిధంగా ఉండవచ్చును. ఒంకా విచిత్ర మేమిటంటే మామూలుగా లేచి తిరుగుతూ బలహీనంగా వుంటూ మత్తుగా వుంటూ, మానసికంగా అచేతనంగా వుంటారు. అందుకే నిద్రపోతున్న వారిని హఠాత్తుగా లేవకూడదు.

మెల్లగా కదిపి లేపాలి. హఠాత్తుగా లేపి కంగారుపెడితే పై స్థితికి వచ్చే అవకాశం వుంది. పొద్దున లేచేసరికి ఏదో భారంగా, అలసటగా కనిపిస్తుంది. "రాత్రంతా బండలాగా నిద్రపోయి పొద్దున్నే మొహం ఇట్లా వుందేం" అంటూంటారు ఇదే కారణం. సూక్ష్మశరీరం ఎక్కడెక్కడో తిరిగి, ఏమేమిటోచేసి రాత్రంతా నిద్రలేకుండా తిరిగి వస్తుంది.

దాన్ని దాచిన శరీరముపై సహజంగా ఆ ప్రభావం కనపడటం సహజం. యిలాంటి స్థితి వచ్చినప్పుడు కాసేపు ప్రశాంతంగా పడుకోవాలి. అల్లాగే హఠాత్తుగా నిద్రలేచి అయోమయ స్థితిలో వున్నవాడిని నిద్రబుచ్చాలి. లేకపోతే అలాగే మత్తుగా వుండే ప్రమాదముంది.

పసిపిల్లల్ని నిద్రలేపినపుడు ముందుగా చేతులు వేసి స్పృశించి, మెల్లగా వొళ్ళు నిమిరి లేపాలి. అట్లాకాకుండా హఠాత్తుగా లేపితే ఏడుపు లంకించుకొంటారు. ఏడుపు లంకించుకొంటారు పిల్లలు. ఎందుకో తెలుసా! వాళ్ళు ఒక సన్నివేశం నుంచి మరొక సన్నివేశంనుంచి మరొక సన్నివేశంలోకి మారేటప్పుడు చాలి సున్నితంగా చూడాలి. చెదిరిపోయిన కల మనలో ఎంత ఆందోళన రేపుతుందో చెదిరిపోయిన సన్నివేశం పసిపిల్లల్లో అంతటి విచారం కలుగచేస్తుంది.

ఏదో కొట్టుకుపోయినట్టు బాధపడతారు. పిల్లల్ని హఠాత్తుగా లేపినపుడు ఏడవడానికి కారణం సూక్ష్మరూపం దగ్గర్లో లేకపోవడమే స్పర్శలో సంకేతం ఆకర్షణ సూక్ష్మ శరీరాన్ని లాగుతుంది. యిది గాఢ నిద్ర అని సుషుప్తి అని అంటారు.

ఈ గాఢనిద్రా స్థితిలోనే సమస్యలకు పరిష్కారం, విచారం తగ్గడం భవిష్యత్తు కార్యక్రమం నిర్ణయించుకోడం లాంటివి జరుగుతాయి. అంటే మనం కళ్ళు మూసుకొని ప్రశాంతంగా ఆలోచించినట్టుగాని, మనం నిద్రపోయినట్టు అనుభూతి పొందుతాము.

సరిగ్గా ఈ స్థితిలోనే మనకు భవిష్యత్తు గ్రహించగల శక్తి యితరులకు చెప్పగల శక్తి వస్తుంది. తాంత్రిక యోగం ప్రతిమెట్టు మనిషిలో మార్పుతెస్తూ శక్తివంతం చేస్తుంది. ఈ మెట్టులో వున్నప్పుడే సంకేతాలు పంపడం భూగర్భంలోనివి కనిపెట్టడం జరుగుతుంది. మనిషిలో అయస్కాంత శక్తి దాగిఉందని చెప్పాను.

ఈ శక్తికి, గ్రహాలకు, వాతావరణానికి సంబంధం వుంది. మూడు కొమ్మలు త్రిశూలాకారం గల మారేడు జువ్వికొమ్మను చేత్తోపట్టుకొని అడుగుమీద అడుగు వేసుకుంటూ వెళితే నీరున్నచోటు తెలుస్తుంది. అక్కడ నుయ్యితవ్వితే నీరు పడుతుంది. నీరేకాదు-నూనె, లోహములను కూడా ఈ పద్ధతిన గ్రహించగలరు.

దీనిని ఉవుజింజ్ అంటారు. కర్నాటక ప్రభుత్వంలో పనిచేస్తున్న ఒక ఇంజనీరు ఈ శక్తి కలవాడుగా గుర్తించి నూనెవనరులు లోహము మొదలగు వాటిని గుర్తించడానికి ఆయన్ని ఉపయోగిస్తున్నారు.

మరో మెట్టు

మానసిక కేంద్రీకరణ నుంచి సూక్ష్మశరీర పరిశీలన దాకా వచ్చారు. శరీరం ఉచ్వాస నిశ్వాస కార్యక్రమం దాటి కోడిగుడ్డు అకారంలో వెలుగుగా మారుట చూడవచ్చు. కిర్లన్ ఫోటోగ్రఫీలో ఈ గుడ్డు అకారపు వెలుగునే గుర్తించారు.

ఈ గుడ్డు ఆకారంలోవున్న వెలుగు తేజస్సును గమనించండి. ఇది కారణాలను వెదజల్లదు. వెలుగు గోళంగా మాత్రమే కనపడుతుంది. అలాగే గమనించడం అలవాటు చేసుకోండి.

చూస్తూ చూస్తూండగా అది పెద్దదై వ్యాపించినట్టు కనిపిస్తుంది. అలా పెద్దదయిన తర్వాత దాని ఆకారం మీ రూపానికి ప్రతిరూపమని గ్రహిస్తారు. యిప్పుడు మీరు అనుకున్నది చెప్పదలచుకొన్నది చెప్పండి.

దీనినే ఆత్మశక్తి అంటారు. ఈ పని మనం చేయాలి. యిది సాధించాలి అంటే సాధించగలరు. తమ శరీరాన్నే గాక యితరుల శరీరాన్ని కూడా ఈ విధంగా సూక్ష్మ శరీరాన్ని వేరుచేసి మాట్లాడవచ్చును. ఈ భూమ్మిద ఎక్కడికయినా ప్రయాణం సాగించవచ్చు. తమ సూక్ష్మశరీరం కాని యితరుల సూక్ష్మశరీరం కాని ఈ విధంగా శరీరంనుంచి వేరుచేసి పనులు సాధించుకోవచ్చు.

అయితే మనిషికి తెలిసి చేస్తే చీకాకుగలుగుతుంది. తనకు తెలియకుండా జరిగితే ఏ విధమైన అభ్యంతరం చెప్పదు మనిషి. అదే తెలియచేసే మనస్సు అంతరాత్మ పరస్పర విరుద్ధస్థితిలో వుండి గందరగోళం అవుతుంది.

అందుకే హిప్నాటిజం మనిషి యిష్టంమీదనే చేయాలి. లేకపోతే పారవశ్యం కాలేదు అయినా తాగినవాడిలా ఉంటాడు. (హిప్నాటిజం-హిప్నాటిజం ప్రయోగం అంబడిపూడి రెండు పుస్తకాలూ చదవండి)ఎదురుపాటులో వున్నప్పుడుకాని, లేదా ఏదో ఒక వస్తువు అతని దృష్టిలో పడేట్టుచేసి సమ్మోహనం చేయవచ్చు.

అందుకే మన ఇళ్ళముందు బొమ్మ, కుంకుమా, హారతి లాంటివి వున్నా, ఉబ్బు పారేసుకుని వున్నా దృష్టి దానిమీద కేంద్రీకరించకూడదు. దాని రంగు, స్వభావం, ఆలోచించకూడదు. మనసులోకి ఎక్కకూడదు. యిలాంటివి చూచినప్పుడు ఉమ్మేయాలి. తోలు (చర్మం)తో చేసిన చెప్పులు తొడుక్కున్నా వారికి ఈ దోషం అంటదు.

యింటికి వెళ్ళగానే కాళ్ళు కడుక్కోవాలని చెప్పడం అందుకే! హారతి దిగదుడుపు ద్వారా, యితర అనివార్య స్థితులద్వారా దుష్టశక్తి పాదాలమీద చేరి ఇంట్లో ప్రవేశిస్తుంది. పడుకునేటప్పుడు కాళ్ళు శుభ్రంగా కడుక్కుని పడుకుంటే పీడకలలు రావు.

యింటికివచ్చి కాళ్ళు కడుక్కోకుండా పిల్లల్ని, జబ్బుతో వున్న వారిని ముట్టుకుంటే అదరిపాటు, కెవ్వన కేకలేసి నిద్ర మధ్యలో లేవడం లాంటివి చేస్తారు. కాళ్ళు కడుక్కునేటప్పుడు పాదాలు పూర్తిగా తడవాలి. తడవకుండా పిసరంత చోటు వున్నా భూతశక్తులు చేరుతాయి.

ఇంట్లో మనుషులుండి ఎవరిగదుల్లో వారు కూర్చుని పరస్పరం మాట్లాడుకోడంలాంటివి లేకుండావుంటే పావురాళ్ళు, గూడ్లగూబలు, కాకులు పిచ్చుకలు ముందు చేరుతాయి. ఆ తరువాత దెయ్యాలు, భూతాలు, ప్రేతాలు దుష్టగ్రహాలు చేరుతాయి. పెద్దపెద్దయిళ్ళు దెయ్యాల కొంపగా మారడం ఈ విధంగానే!

బూజు-మురికి ఉన్నచోట చేరుతాయి. సున్నంకొట్టి బూజుదులిపి శుభ్రంగా వుంచిన ఇళ్ళకు ఇలాంటి స్థితి పట్టదు. మనుషులు తిరుగుతూ వుండాలి. (పునర్జన్మ అంబడిపూడి పుస్తకంలో భూత ప్రేత సంచారం గురించి వివరించబడింది.)

మనిషి దృష్టిని మరల్చి ఒక వస్తువుపై కేంద్రీకరింపచేసిన తరువాత అతడిని మన ఇష్టంవచ్చినట్టు వాడుకోవచ్చును. మంత్రించబడిన పుల్ల ఈక, కాగితం, కుంకుమ ఏదయినాసరే కంటపడినపుడు చూస్తే జరిగే ప్రమాదం యిది. ఆకర్షణీయమైన బట్టలు-వస్తువులు-నగలు ఖరీదయిన వస్తువులు పెట్టుకొని యితరులకు చూపించడం లేదా చూచేట్టు అమర్చడం ద్వారా అవతల వ్యక్తి దృష్టిని, మనసును ఆకర్షించవచ్చును.

ఆకర్షణ కేంద్రీకరణ తరువాత సమ్మోహనం చేయవచ్చును. యిదంతా చేసే బదులు నిద్రపోతున్న మనిషిని తాంత్రికులు వాడుకుంటారు. శరీరం ఏ మార్పు లేకుండా సూక్ష్మశరీరం బయటికి వస్తుంది.

యిది గారడి కనికట్టు విద్యలు కావు. మేధస్సును ఉపయోగించి శరీరంపై ప్రభావం సంపాదించి చేసే ప్రయోగం. యిదంతా రహస్యంగా ఎవరికి తెలియకుండా మన పూర్వులు ఉంచగలిగారు. నేర్చుకునేవారు పవిత్రంగా ఉదారంగా, ధైర్యంగా ఉన్నంతకాలం వారు

చనిపోతూ మరో తరంవారికి నేర్పారు. క్రమంగా స్వార్థం పెరిగి శక్తులను తమ కామ స్వార్థ సంకుచిత సుఖాలకు వాడుకొని పాపాత్ములై చేయరాని పనులుచేసి ప్రజల దృష్టిలో అసహ్యించుకోబడినారు.

ఆలోచించండి !

ఈజిప్టులో ఒక నమ్మకముంది. నిద్రపోతున్న వాణ్ణి హఠాత్తుగా లేపితే సూక్ష్మశరీరం అసలు శరీరంలో చేరలేక తికమక పడుతుంది. ఒక్కొక్కప్పుడు శరీరంలోకి రాకపోవచ్చు ఆ స్థితిలో మరణం సంభవం. అంచేత సూక్ష్మ శరీరం చేరడానికి వ్యవధి కావాలన్నది నిర్వివాదాంశము. యీ విషయమై మన పూర్వులు అపారమైన జ్ఞానం సంపాదించారు, అది వారితోనే అంతరించడం జరిగింది.

అక్కడక్కడ కొన్ని ముఖ్య మూలసూత్రాలు చెదురుమదురుగా బయటికి పొక్కడం, వాటిని సాధించడానికి ప్రయత్నం జరగటం మనకు తెలిసిన విషయము ఈ పుస్తకం చదివేసి హాంఫట్ అని మంత్రశక్తి ప్రదర్శిద్దామంటే రాదు. ఏమి చేయవచ్చునో, ఎలా చేయవచ్చునో సాధనలు వ్రాశాను.

వీటిని సాధనచేస్తూంటే లోటుపాట్లు తెలుస్తుంది. ఈ పుస్తకం చైతన్యము కలిగించి మీలో జిజ్ఞాన కలిగిస్తే మీరే శక్తిని పుంజుకుంటారు.

సూక్ష్మశరీరం వెలుగురూపమని తెలుసుకున్నారు. నక్షత్రాన్ని పోలిన రేఖానక్షత్రం ఊహించుకొని ఎడమ చేతివేపు కిందమూలనుంచి పైదాకా ఆ రేఖవెంట ప్రయాణంచేసి మొదటికి వచ్చినట్టు ఊహించుకోండి స్వప్నావస్థ వేరు స్రుహవేరు శక్తివేరు.

మనిషి శరీరాన్ని బట్టి వయసు లెక్కించడం మన అలవాటు, కాని నిజమైన వయసు శరీరాన్ని బట్టి కాక ప్రాణినిబట్టి వుంటుంది. అసలు యిప్పటికి జ్యోతిష్కులు భూమ్మీద పడినప్పటినుంచి లెక్క పెట్టాలా లేక కడుపులో పిండం పడినప్పటినుంచి లెక్క పెట్టాలా అన్న మీ మాంసవుండనేవుంది. దానికితోడు యీ వాదన ఎన్నోజన్మ? ఎంతవయస్సు అన్న సమస్య కూడా ఆలోచిస్తే యింకా గందరగోళం.

రెండువంతులు నీటిమధ్యగల భూమి 24902 మైళ్ళు చుట్టూ కొలత 1926 మైళ్ళ వ్యాసముగలిగి తను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతుంది. స్పుత్నిక్కులు, శాటిలైట్లు ప్రయోగించడానికి గొప్పమేధావులు కోట్లకు కోట్లు ఖర్చుపెట్టినా శాశ్వతంగా వుండదు. అలాంటిది. భూమి సూర్యుడు, గ్రహాల గమనం స్థిరంగా ఉండటానికి ఎంత ఖర్చుపెట్టాలో ఏనాడయినా ఊహించారా? ఎంత తెలివివున్నా శాశ్వత ఏర్పాటుసాధ్యమా?

రెండు వేల సంవత్సరాలకు పూర్వంనుంచే రోమనులు భవిష్యత్తులో మెదడు వేరు మనసు వేరు చనిపోయినపుడు శరీరంతోపాటు మెదడు వుండిపోతుంది. మనసు మాత్రం బయటకు ప్రాణంతోపాటు వచ్చేస్తుందని హిందువులు ఏనాడో కనిపెట్టారు.

మేధావుల కలలు

మనం యిక్కడ ఒక చిన్న విషయం తెలుసుకోవాలి. మెట్లుఎక్కడానికి ప్రయత్నిస్తాము మెట్లు కనపడటంలేదు. శిధిలమయిపోయినవా? వున్నవా? లేవా? మాయమైనవా అని ఆలోచిస్తూ కుర్చుంటే మానవజాతి యింతదూరం వచ్చేదికాదు. అడుగు తర్వాత అడుగువేస్తూంటే దానంతట అదే ముందుకుసాగే అవకాశం వుంది.

జీసస్ పుట్టుకను తెలుసుకొనిరమ్మని హెరాడ్‌రాజు మేధావుల్ని పంపించాడు. తిరిగి రాజువద్దకు పోవద్దని కలలో హెచ్చరిక వచ్చింది.

హెరాడ్ జీసస్‌ను అంతం చేయాలని ప్రయత్నిస్తున్నాడు, అంచేత ఈజిప్టుకుపోయి తిరిగి సూచనలందేవరకు అక్కడే వుండండని కలలో హెచ్చరిక చేయబడింది.

హెరాడ్‌రాజు చనిపోయిన తరువాత "యిహ ప్రమాదంలేదు జీసస్‌ను (శిశువు) తల్లిని ఇజ్రాయిల్‌కు పొమ్మని" దేవత సూచించింది. జీసెస్ జుడుపోవడానికి భయపడినపుడు గదిలోకి వెళ్ళమని కలలో సలహా అయింది. ఆ ప్రకారమే జీసెస్ నజెరెల్‌లో నివసించాడు.

యివన్ని కలలననుసరించి జరిగింది. కలలను నమ్మకుండా ఏవో పిచ్చి ఆలోచనలు అనుకొని పై వారు ప్రవర్తించివుంటే జీసస్ వుండేవాడా? కధ ఎలావుండేది? అంతకు మించిన చిత్రమేమిటంటే యిన్ని కలల్లో సూచనలు ననుసరించి జీసస్ జీవితం వుంటే క్రైస్తవులు కలలని, కల్లలని కొట్టిపారేస్తారు. వేళాకోళం కూడా చేస్తారు.

మహమ్మద్, అబ్దుల్ ముతలిబ్, కదీజా కలలను చూద్దాం! ప్రపంచ భవిష్యత్తును కలలద్వారా మహమ్మద్ తెలుసుకోగలిగాడు. మహమద్ ప్రవక్త పుట్టబోతాడని, మహమ్మద్ తాత ముతలిపి కలగన్నాడు. మహమ్మద్ భార్య కదేజా తను మహమ్మదు ప్రవక్తను పెళ్ళిచేసుకోబోతుందని, అతడు తనకన్న పదిహేనేళ్ళు వయసులో చిన్నవాడని కలకన్నది.

మహమ్మద్ హిరా పర్వతంమీద నిద్రపోతుంటే ఎవరో నిద్రలేపి యిది చదువు అని ఆదేశించారు. అది చదవగలిగాడు. అదే ఆదేశము. "భగవంతుడు మనిషికి కావలసిన జ్ఞానం బోధిస్తాడు" అంటూ అశరీరవాణి చెప్పింది. అల్లా చెప్పిన మాటలను పునరుచ్చరిస్తూ ఆకాశంవేపు చూచాడు.

ఎవరో తనని సాదరంగా పిలుస్తున్నట్టు, అల్లా సందేశం చెబుతున్నట్టు అనిపించింది. యిదే పవిత్ర మత గ్రంధమైన ఖురాన్‌కు మూలము.

బుద్ధుని కలసంగతి చూద్దాం! జీవిత సమస్యలపై మనసు తీవ్రంగా లగ్నంచేసి, జంబువృక్షం క్రింద కూర్చుని ఆలోచించడం మొదలుపెట్టాడు. "పో! నీవు సత్యాన్ని గ్రహించి ప్రజలకు బోధించు. ప్రపంచానికి జ్ఞానభిక్ష పెట్టు!" అన్న సందేశం అందింది. శరీరవాణి ఈ మాటలని మాయమయింది. ఈ సందేశం విన్న తరువాతనే బుద్ధుడు రాజ్యాన్ని వదిలేసి సత్యాన్వేషణకు బయలుదేరాడు.

కొన్ని కోట్లమంది అనుచరులను బుద్ధుడుగా సిద్ధార్థుడు సాధించగలిగాడు. ఈ విధంగా అవసరమైనపుడు సందేశాలు భగవంతుడు అందరికీ అందచేస్తాడు. అలాగే సాధన చేసేవారికి కూడా సరియైన మార్గం సూచిస్తూ నడిపిస్తాడు. భగవంతుడు.

శరీరం.....?

దేహం తనంతట తాను వృద్ధి చెందదు కదలదు ఆదేశాలు కావాలి. నడిపించే శక్తి కావాలి. పుట్టక ముందే ఈ ఆదేశాలు, భవిష్యత్తు అంతా నిర్దేశించబడినవని సప్త ఋషినాడే గ్రంథాలు చెబుతాయి. మన తలరాతలు మనకు సూచనలుగా తీసుకోవచ్చును.

పురుషుడు అనేవాడు కేవలం తన శక్తితోనే పిల్లలు పుట్టించలేడు. స్త్రీ-పురుషుడు కలసి ఎంత కష్టపడినా ప్రయత్నించినా పిల్లలు పుట్టించలేరు. స్త్రీ, పురుషులకు డాక్టర్లతోనైా ఎన్ని ఆపరేషన్ చేసినా పిల్లలు పుట్టరు. ప్రతిసారి స్ఖలనమైన వీర్యంలో లక్షలాది జీవకణాలుంటాయి.

అన్నింటికీ గర్భధారణశక్తి వుంటుంది. కాని గర్భాశయం ఒక్క అణువు మాత్రమే చేరుతుంది. ఒక్కడే కానిన కవలలు పుట్టరు. యింత తెలిసి పిల్లల్ని పుట్టించలేకపోతున్నారు. టెస్ట్‌ట్యూబ్ బేబీలు పరిశోధన మరీ విడ్డూరం-హాస్యాస్పదం. అంచేత ఈ భూమీ్మద జరిగే ప్రతిదీ మనం పుట్టకముందే నిర్మయించబడిందని బైబిలుకూడా వొప్పుకుంటుంది.

అట్లాగే చావుకూడా శరీరంనుంచి ప్రాణం వేరుచేయబడే కార్య తప్ప మరేమీకాదు. మనసు చైతన్యం, మెదడు, తెలివి, యిష్టాయిష్టాలు, నిర్ణయం, మనుగడ యివి మన శరీరానికి చావుద్వారా తగిలేదెబ్బ! గుడ్డి, చెవుడు, మూగ యిదంతా ప్రస్తుతమున్న శరీరలోపాలు. ప్రాణానికి అవి వుండవు. ఈ శరీరం వదలి మరోశరీరం అలా భూమీ్మద వుండవలసినంత కాలమూ కొనసాగుతుంది.

అందుకే మనిషి మనిషికి అంతరం, తెలివితేటల్లో మార్పు, వాతావరణానికి భిన్నంగా (పునర్జన్మ-అంబడిపూడి పుస్తకంలో వివరించబడింది.) మేధావులు, మహా ఋషులు, సాధకులు, సత్కర్మ, ఉపాసకులకు దృష్టి శక్తి వుంది. భవిష్యత్తువారికి గోచరిస్తుంది.

యింత నాగరికతకు తిండి, గుడ్డ, ఆహారం, మందు, నోరు మొదలయిన ఏర్పాటు చేయబడిందంటే మహనీయుల దివ్యదృష్టి కారణం. అంతేకాని, ప్రతిది సంవత్సరంపాటు పరిశోధించే సైంటిస్టులు సాయం అని అనలేరు. వున్నదాని గురించి వివరణ యిచ్చేదే సైన్సు.

లేనిదాన్ని సృష్టించదు ప్రకృతిని అదుపులో పెట్టలేదు. సైన్సు అంటే వస్తువుగురించి సామాన్యునికి వివరణగా చెప్పాలే తప్ప దివ్యపురుషులకు మానసిక శక్తులకు సైన్సు స్థాయి పెరగలేదు.

మనకళ్ళు కొన్నింటిని గుర్తించలేవు. దానికి అద్దాలు, సాధనలు ఎన్నో కావాలి. పిల్లి, సింహం, పులి, గుడ్లగూబ కళ్ళు అనేక విషయాల్లో మానవునికి కళ్ళకన్న శక్తివంతమైనది. ఈశక్తి కొంతమంది మనషులకు కూడా వుంటుంది.

భూగర్భ జలం కనుక్కోడం, ఎదుటివాడి మనసులో ఏం వున్నది. గ్రహించడం జరుగుతుంది. వెలుతురులో దెయ్యాలు, భూతాలు, గోచరించవు చీకటిలోనే కనిపిస్తాయి. అంటే అని కలసిపోతాయి. దీన్ని బట్టి మనకు అర్థమయ్యేదేమిటంటే మన దేహంలోనున్న

సూక్ష్మశరీరానికి కవచంగా వుందన్న మాట!

మనం కళ్ళబోడు పెట్టుకొని చూడగలుగుతాము. కళ్ళజోడు కంటికి పెట్టుకొని చూడగలుగుతాము. కాని కళ్ళబోడు మరో అవయవానికి ఉపయోగపడదు.

మన సూక్ష్మశరీరం యొక్క ఉష్ణోగ్రత 98.4 డిగ్రీలు ఫారన్‌హీట్ అన్న మాట.

సూక్ష్మశరీరం అసలు దేహంనుండి తప్పుకున్నప్పుడు సామాన్యంగా వొళ్ళు చల్లబడుతుంది. ఒక్క గుండెమాత్రం కొంచెంసేపు వెచ్చగా వుంటుంది. యిదంతా ఎందుకు చెబుతున్నానంటే దేహంలో కనిపించే ప్రతి మార్పు శరీరానికి చెందినదే అని చెప్పడానికి దేహానికి రుచి, రంగు, వాసన తెలియదు. సూక్ష్మశరీరం కోరికలే ఆహారం వినోదం వగైరా.

అంతరాత్మ ఆలోచించడం మానేయడమే మగతనిద్ర జీవాత్మ సంహరించుకుంటుంది. వినపడదు-కనపడదు. నిద్రపోయినపుడు నుదిటి నుంచి జీవాత్మ గొంతుకనుంచి పనిచేస్తుంది. అదే నిద్రస్థాయి.

జాగ్రదావస్త (మెలకువ) లో వున్నప్పుడు, స్వప్నావస్థలోనూ 35 తత్వాలు అనుభూతిని పొందుతాయి ఆ అవయవాలు...

5 స్థూల జ్ఞానేంద్రియాలు (చర్మము, నాల్రుక, ముక్కు, కన్ను, చెవులు.)

5 స్థూల కర్మేంద్రియాలు (కాళ్ళు, చేతులు, నోరు, గుదము, సెక్సు)

5 సూక్ష్మ జ్ఞానేంద్రియాలు (చర్మము, నాలుక, ముక్కు, చెవులు, స్వప్న శరీరానికి చెందినవి. ఇలాగే స్వప్న శరీరానికి కాళ్ళు, చేతులు, నోరు, గుదము, సెక్సు ఉంటాయి. స్వప్నశరీరానికి దశవాయువులు శక్తి వంతాన్ని చేస్తాయి.

ప్రాణ, అభన, వియన, ఉత్తాన, సమాన, నాగస, కూర్మన, క్రికరణ, దేవదత్తము, దనంజేయ స్వప్న శరీరాన్ని శక్తివంతం చేస్తాయి.

అంతఃకరణాలుగా పేర్కొన్న మనసు, బుద్ధి, సిద్దం, ఆహంకారం శరీరంతో గుర్తించి వాడుకోడానికి అందచేసే సాధనలు, శరీరాన్ని, సూక్ష్మ శరీరాన్ని కూడ నడిపించేది ఆత్మ.

తాంత్రికయోగ సాధకులకు శరీరం గురించి స్పష్టంగా తెలిసివుండాలని వివరంగా వ్రాస్తున్నాను. యివి తెలుసుకోనిదే క్రమంగా సాధన సాగించలేరు.

విద్యా శక్తి

ఏదైనా ఒక విషయాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలన్నప్పుడు కంఠతపెట్టడం మంచిది. భావం మాత్రం గుర్తుంచుకోవాలంటే, సందేహం లేకుండా స్పష్టంగా అర్థం గ్రహించి ఒక్కొసారికాని, రెండుసార్లుకాని నెమరువేసుకొంటే చాలు జ్ఞాపకం వుంటుంది. మన అంతరాత్మలో మనకు తెలియకుండా ఎన్నో విషయాలు పదిలం చేయబడి వుంటాయి.

అటువంటి మనం ప్రత్యేకించి గుర్తుంచుకోదగ్గ అంశంగా ఎన్నుకున్నప్పుడు దానిని ఏకాగ్రతతో గ్రహించి పదిలం చేసుకోవచ్చు. వసతింటే మాటలు త్వరగా వస్తాయని

వినేవుంటారు. మనపూర్వులు పసిబిడ్డలకు పొద్దునా సాయంత్రం కూడా వస, శొంటి, గోరోజనం, జాజికాయ, జాపత్రి మొదలయినవి వయసును బట్టి ఒక చుట్టు రెండు చుట్లు అనిపోసేవారు.

చుట్టు అంటే సాసరాయిమీద పసకొమ్ముగాని, యితరంగాని ఒక సారి పూర్తిగా అరగవ్రాయడం అన్నమాట. రాయికొలత ఒక చుట్టుగా అనుకోవచ్చు. పిల్లలు నిద్రపోవాలనుకున్నపుడు జాజికాయ నాలుగుచుట్లు కాని, అయిదుచుట్లుకాని అరగదీసి పాలలో పడితే నిద్రపోతాడు.

పెద్దలుకూడా సుగంధద్రవ్యాలు (మాచి, జాజి, జాపత్రి, లక్క, లవంగ బాదం వగైరా కలిపి) కలిపినపాలు రాత్రిపూట తాగి పండుకుంటారు. నిద్రపుచ్చడం కోసమే విదేశాలలో హార్లిక్స్ వాడుతారు. మోతాదుకు మించి వాడితే ప్రయోజనానికి బదులు లేనిపోని చికాకులు, మత్తు పిచ్చి పిచ్చిగా మాట్లాడటం జరుగుతుంది.

అందుకే బ్రహ్మి, బోడతరము, పిప్పల, వస, శాంతి చైతన్యాన్ని ఇస్తే జాజికాయ మత్తునిస్తుంది. దొండ బుద్ధిని హరిస్తుందట. మినుముతో చేసినవి చెవుడు, బుద్ధిమాంధ్యాన్ని యిస్తుంది. మనకేదైనా విషయం జ్ఞాపకం రానప్పుడు తల గోక్కుంటాం. ఆ గోక్కునేదానికి బదులు శీర్షాసనం చేస్తే మంచిది.

జ్ఞాపకం రానప్పుడల్లా తలక్రిందులుగా వుండటంకాక నిత్యచర్యలో అది ఒక భాగంగా రోజూ పావుగంట శీర్షాసనం వేస్తే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. యింకా ఏక సంథాగ్రాహి, ద్విసంథాగ్రాహి కావాలనుకునేవారు. ఎక్కువసేపు శీర్షాసనం వేసి సాధించవచ్చును.

మాంసాహారం తినేవాడికి దివ్యశక్తులు అబ్బవు అనేమాట అటుంచి నిత్యజీవితంలో కూడా ఉచ్చారణ సరిగా ఉండదు. స్పష్టమైన ఉచ్చారణ వాక్పటిమి వున్నవారి జీవితంలో విజయం తథ్యం. మన రాజకీయ నాయకులు చాలామందికి బుద్ధికంటే వాక్చాతుర్యంకంటే వాక్పటిమి ఎక్కువగా వుంటుంది. శాఖాహారం బుద్ధి బలాన్ని పెంచుతుంది.

నాలుకను మొద్దుబారనివ్వదు. మాంసాహారం నాలుకనేకాక మెదడుకు కూడా అశక్తత కలుగచేస్తుంది. అమ్మా అని గాని ధ్వన్యాక్షరం గాని ఓం అని గాని జపిస్తూంటే దైవప్రసన్నం చేసుకోవచ్చును.

శరజ్యోత్స్నా శుద్ధాం శశియుత జటాజూటమకుటాం
పరత్రాసత్రాణ స్ఫటికఘటికాపుస్తకకరామ్
సకృన్న త్వా సత్వా కథమివ సతాం సన్ని దధతే
మధుక్షీర ద్రాక్షామధున మధురీణిం: ఫణితమః

అని ఆదిశంకరులు సరస్వతిని ప్రార్థించి. సరస్వతీ కటాక్షం పొందారు. శక్తిరూపిణిని ప్రసన్నం చేసుకోడానికి పాండిత్య ప్రకర్ష అక్కర్లేదు. నిశ్చలమైన మనసుంటే సాధించవచ్చును. లేదా పెద్దలుచూపించిన మార్గం, ఆరాధ్య అనుసరించవచ్చు.

కాశ్మీర్, బెంగాల్‌లలో తారాపూజ శక్తులు ఉపాసన ఎక్కువగా అలవాటుంది. విద్యోపదేశం స్త్రీద్వారా జరగాలి. అది నేర్చుకున్నవాడు తాను పండితుడే కాదు తాను పసిపిల్లల నెత్తిన చేయిపెట్టి వారిచేత కూడా పాండిత్య ప్రతిభలను ప్రదర్శింపచేయవచ్చును. కాళీమాత సకల విద్యలను సకల సిద్ధులను ప్రసాదించగలదు.

విద్యకోసం గణపతి, కుమారస్వామి, దక్షిణామూర్తులను కూడా ఆరాధించవచ్చును. భైరవుని అరాధన కూడా విద్యాపటమును ప్రసాదిస్తుంది. తాంత్రిక సాధన చేసేవారు. ఎన్నుకున్న శాఖనుబట్టి పూజా పునస్కారాలు, జపతపాలు చేయాలి.

ఘోరమైన రుద్రభూమిలో అర్ధరాత్రి కాళిని ధ్యానించి ప్రసన్నం చేసుకోవచ్చని అని పెద్దలు వెల్లడించారు.

శివ చింతామణి

(పై పేరుతో ప్రసాదరాయ కులపతి ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురించిన భాగాన్ని పాఠకులకు అందచేస్తున్నాము. తాంత్రిక శక్తులమీద కొన్ని వ్యాసాలు వారు వ్రాశారు వారికి కృతజ్ఞతతో ఈ భాగాన్ని చదవండి.

సంస్కృతంలో నైషదీయ చరితమనే మహాగ్రంధాన్ని రచించిన శ్రీహర్షుడు తండ్రి మంత్రసిద్ధుడని ఒక ప్రసిద్ధ కథ ప్రచారంలో వుంది. శ్రీహర్షుని తండ్రి శ్రీహీరుడు. తల్లి మామల్లదేవి. శ్రీహిరుడు ఒక విద్యాంసుని చేతిలో శాస్త్రవాదంలో ఓడిపోయి వాదశపధ ఫలితంగా ప్రత్యర్ధి పండితుని పాదుకలను జీవితాంతమూ పూజించవలసి వచ్చిందట! ఆ అవమానాన్ని భరించలేక అనతికాలంలోనే శారీరకంగా, మానసికంగా కృశించి అతడు మరణించాడు.

అప్పటికి శ్రీహర్షుడు పసివాడు. అతనికి ఏమీ తెలుసుకునే వయస్సు కాదు. అతడు కాస్త పెరిగిన వెంటనే అదని తన బిడ్డను మహాపండితునిచేసి తన భర్తను అవమానం కలిగించి, ఆయన అకాలమృతికి కారకుడయిన శత్రు విద్వాంసుడిని పరాజితుణ్ని చేయాలనే పట్టుదల ఏర్పడింది. ఆ దీక్షలోనే ఆమె యింతకాలమూ ప్రాణాలుగ్గబట్టుకుని వుంది. కాని బిడ్డ శ్రీహర్షుడెప్పటికి విద్య పూర్తి చేసుకుని విద్వాంసుడై పరాభవం చేర్చగలడు? మామూలు పద్ధతిలో వేదాలు, శాస్త్రములు చదువుకొని నిష్ణాతుడు కావటానికి చాలా ఏండ్లు పడుతుంది.

అప్పటికి విరోధి జీవించి ఉంటాడో, ఉండడో? ఒకవేళవున్నా తన కుమారుడే గెలిచి తీరుతాడని నమ్మకమేమిటి? జయాపజయాలు దైవాధీనాలు. విద్యావంతుడై పరాభవం తీర్చగలడా?

కనుక మల్లమదేవి ఆలోచించి దైవాన్ని వశం చేసుకొంటే తప్ప, చిన్న వయస్సులోనే తన కుమారునికి పగతీర్చే శక్తిరాదని నిశ్చయించుకొన్నది.

తపస్సువల్ల మాత్రమే దేవతలు అను గ్రహిస్తారు. కాని శరీరాన్ని కృశింప చేసుకుని కఠోర నియమాలతో ఎంతకాలమో జపిస్తేనేగాని దేవతలు ప్రసన్నులు కారు. కనుక

సామాన్యమైన వైదికమార్గంలోకాక తీవ్రవామాచార మార్గంలో ఆత్మబలిదానం ద్వార సిద్ధి సాధించాలని ఆమె నిర్ణయించుకున్నది. ఇంకా శ్రీహర్షుడు తానెత్తుకునే వయస్సులోనే ఉన్నాడు.

ఆమెకు శవచింతామణి విద్య తెలుసు. సరస్వతి అది దేవతగా గల చింతామణి మంత్రాన్ని శవంపై కూర్చుని జపిస్తే వెంటనే దేవతా సాక్షాత్కారం కలుగుతుందని ఆమె విశ్వాసం.

ఆ పెద్ద శక్తితో అతడు ప్రత్యర్థులను జయించి, తండ్రి అవమానానికి ప్రతిక్రియచేసి తల్లి ఆత్మకు శాంతి కలిగించాడట!

ఏది ఏమయినా నైషధంలో చింతామణి మంత్రం మహాద్భుతంగా వర్ణించబడింది. ఆ మంత్రి స్వరూపాన్ని వివరించే చిత్రమైన శ్లోకమిది.

శ్లో॥ అవామావామార్థే సకల ముభయాకార ఘటదా

ద్విధాభీతం రేపం భగవదభి దేయం భవతియత్

తదంతర్మం త్రంమేస్మర హరమయం సేందురుమలం

నిరాకారం

శశ్వజ్జపనరపతే సిద్ద్యతుపతే.

ఈ శ్లోకంలో మంచి మంత్రోచ్చారణ చేయటానికి వ్యాఖ్యాతలంతా ప్రయత్నించారు. ప్రణవ సంపుటితమైన మాయబీజం మంత్రం రూపాల నందులోనుంచి చూపించారు. మరి శ్రీహర్షుడేం చేశాడో!

మంత్రం నైషదాన్ని అనువదించిన కవి సార్వభౌముడు శ్రీనాధుడు ఒక మత్తేభ విక్రీడితనంలో దీన్ని ఇమిడ్చి గుప్ప పద్దతిలో పలికాడు.

సకలంబై హిమరుక్కశాభరణమై సవ్యాప సవ్యార్ధ

యుగ్మక రూపంబయి శైవమై గత కళంకంబై

శింబై యుపాసక చింతామణియై ప్రసిద్ధ

నగనచ్ఛబ్దాభిధైయార్ధమై ఒక మంత్రంబు మదీయ మెప్పునది నీకుర్వీశయే! నిచ్చితిన్.

నలదమయంతుల వివాహ సందర్భంలో సరస్వతీదేవి నలునకు స్వయంగా ఈ మంత్రోపదేశం చేసింది. నిజానికి నలోపాఖ్యానంలో ఈ ప్రస్తావనే లేదు. అ మంత్రాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పదలుచుకుని శ్రీహర్షుడు దానికొక ఘట్టం కల్పించాడు. ఆ మంత్ర మహత్యాన్ని ఎంతో అభినివేశంతో వర్ణించారు.

ఆ చింతామణి మంత్రసిద్ధి పొందినవారు సర్వాంగికారమృత స్థిమిత వాచావీచి వాచాస్పతుల్యై గర్వోన్నద్ధ విరోధి రాడుదది వాగ్గా భీర్యకుం బోధ్భవులై, సర్వామాన దృశాంగనాజన మనస్సంచార పచాస్తుటై లోకములో ఎదురులేక విహరిస్తారట!

కం..... ఎంత జడుడయినగానీ చింతామణి మంత్రరాజ సేవాపరుడు.

ధ్వాంతంబున కవితాసిద్ధాంత రహస్యోన విషదుపాధ్యాయుడగున్

ఎంత మొద్దయినా సరే ఒక సంవత్సరంపాటు ఈ మంత్రాన్ని నిష్ఠతో సేవిస్తే, మహా పండితుడై, కవితాచార్యుడై వర్ధిల్లుతాడట!

కం.... ఆచార పరతవేకు
లేచి పఠింపుము కుమారలేఖర్ష భయా
శ్రీ చింతామణి మంత్రము
ప్రాచికి నఖిముఖడవై
శుభం బొనగూడున్

రోజూ తెల్లవారుజామున లేచి తూర్పువైపుకు తిరిగి చింతామణి మహామంత్రాన్ని శ్రద్ధతో జపించేవారికి సర్వ శుభములూ జరుగుతాయని సరస్వతీదేవి నలునకు సిద్ధ సారస్వత సంసిద్ధదయకమయిన ఆ మహావిద్యను కరుణతో అనుగ్రహించిందట! బహుశా, శ్రీనాథుడు కూడా బ్రాహ్మీదత్త వరప్రసాదుడనని చెప్పుకోవటంవల్ల ఈ విద్యనే ఉపాసించాడేమో అని ఊహించడానికి అవకాశం లేకపోలేదు.

ఈ విధంగా చింతామణి స్మరణం చేసినవాళ్ళు అక్కడక్కడ మనకు కనిపిస్తారు. శ్రీకృష్ణ కర్ణామృతకర్త మొదటి శ్లోకం చూడండి.

శ్లో. చింతామణిర్జయతు సోమగిరిర్గు రుర్మే
శిక్షా గుణశ్చ భగవాన్ శిఖిపింఛమౌళి
యత్సా దకల్పతరు ఎల్లపశేఖి రేషు
లీలా స్వయంవర రసం అభయ తేజయశ్రీ

లీలాశకుని ఈ చింతామణి ఎవరో నిర్ణయించటం కష్టం. అతని జీవితంలో మార్పుకు కారణమయిన చింతామణి ఒక వేశ్య అని కొందరంటారు. లేదా అతడు చింతామణి మంత్రోపాసకుడు అయి ఉండవచ్చు. తాను శైవణ్నునని పంచాక్షరీజపపరుణ్నని చెప్పుకోవటం వల్ల శిరచింతామణి చేసి ఉంటాడేమో అని కూడా అనుకోవచ్చు.

మొత్తంమీద సరస్వతాది బహు సిద్ధి ప్రదాయకమయిన ఛింతామణి విద్య ఎన్ని రకాలుగానో మంత్రశాస్త్రాలలో మనకు దర్శనమిస్తుంది. దీనిన దక్షిణాచారంలో వామాచారంలో రెండింటిలోనూ చేయవచ్చు. శవచింతామణి సాధన తారా పద్ధతిలో చేయవచ్చు.

శ్లో. శ్మశానే శూన్యపడనే దేవగారేధ నిర్జనే
పర్వతే తని మద్యేవా శపమారుహ్యా మంత్రవిత్
పమరే శత్రునిహత యద్వాషాణ్మాసికం శిశుం
విద్వాంసంసాధమేత్ శ్రీఘ్రుం సాధితైవం ప్రసిద్ధ్యతి.

శ్మశానంలో ఎవరూ నివసించని ఇంట్లో దేవాగారమున, నిర్జలమైన పర్వతమున,

అడవిలో శవముపై ఎక్కి జపం చేయవలెను. యుద్ధంలో శత్రువులచేత శత్రువులచేత మరణించినవాని శవమయినా సరే అలా చేస్తే విప్యతతగా సిద్ధిస్తుందని నమ్మకం.

కేవలం పరిజ్ఞానం కలిగించాలనే దృష్టితో శవ సాధనలు వివరింపబడుతున్నవే గాని, ఆయా సాధనవల్ల ఆయా ఫలితాలు తీరుతాయని కాదు.

కలలు

కలలు-నిద్రావస్థ గురించి ఇంతకుముంది కొంత తెలుసుకొని వున్నారు. గొప్ప గొప్పవారికి భవిష్యత్తు, సమస్య పరిష్కారం మొదలయినవి దృశ్యాలుగా గోచరిస్తాయి. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆ దృశ్యాలను చిత్రించుకోగలరు. మనకు కూడా కలలు వస్తాయిగాని జ్ఞాపకముండవు.

అవేవో ఊహలు అని కొట్టిపారేయకూడదు. కలలో కూడా మనం నిజజీవితంలో అనుభవించిన విధంగా అనుభూతి కలుగుతుంది. ఆలోచనలను అదుపులో పెట్టగలముకాని, కలలను పెట్టగలమా? మనం మన పెద్దల్ని, మిత్రుల్ని తలుచుకొని పడుకున్నప్పుడు వారు వచ్చినట్టు, వారితో సంభాషించినట్టు అనూభూతి నిద్రలో పొందుతాము.


గత స్మృతులుగా కొన్ని దృశ్యాలు కనిపిస్తాయి. అయితే ఎక్కడో ఎవరో కొత్తవారు ఎందుకు కనిపిస్తారంటే వారందరూ తెలిసినవారే! గత జన్మలో ఏదో విధంగా సంబంధం వున్నవారు గావచ్చు. భవిష్యత్తులో పొత్తు, లావాదేవీలు పెట్టుకునేవారు కావచ్చు. కేవలం కోరికలే కలలుగా వస్తాయనుకోకూడదు.

మన దేహం పొందని అనుభూతి నిద్రావస్థలో పొంది ఆనందించే వారు కూడా వున్నారు. కొత్త విషయాలు తెలుసుకోవడము, దివ్యదృష్టి, సందేశాలు కూడా కలల నుంచి పొందవచ్చు. ఆ స్థితికి మానసికంగా సాధన చేయాలి. (సంకల్పబలం - 1, 2 భాగాలు అంబడపూడి పుస్తకం చదవండి)

మనం సందేశం పొందడమే కాక ఇతరులకు కూడా సందేశం పంపవచ్చు. వార్త అందించవచ్చు. భర్తను గురించి, ప్రేయసిని గురించి కలలుగనేవారికి పరస్పరానుభూతి కలల ద్వారా కలుగుతుందన్న విషయం అందరికీ తెలుసు. రేడియో ద్వారా ప్రసారమవుతుంది, వింటాము కాని మనం చెప్పదల్చుకుంది రేడియో అధికారులకు అందదు.

ఇద్దరు వ్యక్తుల మధ్య సందేశాలు పంపడానికి సాధన చేయవచ్చును. తాంత్రిక యోగంలో సప్నేశ్వరీ దేవతను గొల్చి హెూమము చేస్తే ఈ శక్తి వస్తుంది. ఈ శక్తి సాధించినవారు తామితరులకు ఏమి చెప్పదలచుకుంది. ఎంత దూరముయినా అందచేయగలరు. ఇక్కడ అతడిపేరు తలచుకొని గుద్దితే అక్కడ అతనికి ఎవరో గుద్దినట్టు అనిపిస్తుంది.

మంత్రం రత్నాకరంలో వారాకి గురించి వివరించారు. అప్పుడే తెచ్చి చేయబోతున్న



కుమ్మరి ఆకములులోని మట్టికుండ మనము ప్రయోగించదలచిన వారిబొమ్మ చేయాలి. దానికి మంత్రశక్తితో ప్రాణప్రతిష్ట చేసి, శవం మీద కప్పిన గుడ్డతో కప్పాలి. శవదహనం చేయబడిన బొగ్గుతో ఆ వస్త్రంమీద యంత్రరేఖలను చిత్రించి జపించాలి. కొంచెం మార్పుతో చిల్వప్రమిదలతో హెూమంచేసి స్వప్నేశ్వరిని ప్రసన్నం చేసుకోవచ్చు.

లక్షసార్లు జపించి శక్తిని పొందవచ్చని అనుభవజ్ఞులు చెబుతున్నారు. మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి గుడిలోను, కసాపురం (గుంటకల్లుకు రెండుమైళ్ళు) అంజనేయస్వామి

గుడిలోను రాత్రి నిద్రపోతే భవిష్యత్తు కలగా వస్తుందని రాత్రి నిద్రలు చేస్తుంటారు.

గొప్ప గొప్పవాళ్ళ చరిత్రలు పరిశీలిస్తే కలలద్వారా కొన్ని సంఘటనలు కొంతమందికి తెలుస్తాయి. సీజరు భార్యకు రాబోయే ప్రమాదం గురించి కలవచ్చి భర్తను హెచ్చరిస్తుంది అంటూ నియోకు వివరిస్తుంది. తమ ఇష్టదైవాలను ప్రార్థించి పండుకోవాలి. తెల్లవారే లోపున వచ్చిన కలలను పరిశీలించాలి.

కొంతమందికి చిత్రంగా ఎక్కడెక్కడి విషయాలో కలలుగా వస్తాయి. అందులో నాయకుల మరణం, యుద్ధం హత్య మొదలయినవి కూడా వస్తాయి. శభా, అశుభాలు నిర్ణయించుకోడానికి సులువైన మార్గం మనసుకు నచ్చిన విధంగా వచ్చింది అని చూడాలి. రావడం జరిగితే విద్య అభ్యసించవచ్చును. మిగతా మాంత్రిక విద్యల విషయంలో కూడా యిలాంటి పరీక్ష చేసుకోవడం మంచిది.

ప్రేతాత్మలు

గంగాపూర్ (కర్ణాటక) దేవాలయంలో రోజూ కొన్నివేల మంది భూతప్రేత పిశాచాలు ఆవహించనవాడు వస్తుంటారు. వెంట్రుకలు విరియబోసుకొని, పిచ్చి పిచ్చి నవ్వులు నవ్వుతూ, చిత్ర విచిత్రమయిన పాటలు గోల చిలిపిచేష్టలు చేస్తూ ఆడా మగా కనిపిస్తారు. హిస్టిరియా అని పేరు పెట్టి డాక్టర్లు డబ్బు తీసుకోగలిగినంత తీసుకొని, మాత్రలు మింగించి కాలయాపన చేయగలిగినంత కాలం చేసి వదిలేస్తారు. అలాంటివారు గంగాపూర్ వస్తారు.

అక్కడ దత్తగురు అని వున్నాడు, అతడు పూజచేసి ప్రసాదం యిస్తాడు. ఆరతి యిస్తూ ఆవహించినదేమిటో చెప్పగలడట దత్తగురు. అతడిని శ్రీ నరసింహ సరస్వతి అనికూడా అంటారు. అతడు ఆవహించిన భూత ప్రేతాలతో మాట్లాడి వాటిని వదిలించగలడని చాలామంది అక్కడికి పోతుంటారు.

"నీదేవూరు?" నాది బెనగనహళ్ళి నీకెం కావాలి? లడ్డు కావాలి ఇలాంటి ప్రశ్నలు. సమాధానాలు వింటే నవ్వొస్తుంది. కాని యిలాంటి మాటలతో ఆ ప్రేతాన్ని వివరాలతో సహా గుర్తించి బయటకు పంపిచగలడట దత్తాగురు.

చాలామందికి ఈ దెయ్యాలు, ప్రేతాలు, భూతాలు పట్టడం గురించి వినడమేకాక స్వయంగా చూడటం తటస్థించదు. దీనికి కారణం ఆవహించిన తర్వాత కూడా బయటపడకుండా వుండగల స్వభావం కొన్నింటికి వుంది. భూతం అనడంకన్న పిచ్చి మాటలు, కలవరింతలు అని చెప్పేస్తారు తేలికగా.

డాక్టర్లు కూడా ఏదో పేరు పెట్టి రెండు నిద్రమాత్రలిచ్చేస్తారు. మనిషి చనిపోయిన తర్వాత అంతవరకు ఆ శరీరములో వుండి ఆకలి దప్పులు తీర్చుకొన్న జీవికి అటు ఇటు ఆశ్రయం కోసం తిరుగుతుంటుంది. మనమంత్రలో శ్రాద్ధ కర్మలు నిర్ణయించారు. అవి చనిపోయినవారి ఆకలిదీర్చుకోడానికే! మనం శ్రాద్ధ ఖర్మలు చేయకపోతే చనిపోయినవారి ఆత్మలు ఆకలితో తిరుగుతుంటాయట.

ఎప్పుడు తిండి పెడతారా అని ఎదురుచుస్తూంటాయట! మనిషి చనిపోయిన తరువాత మరలా మరొక జన్మ ఎత్తేముందు పాపానికి శిక్షలు అనుభవించడం జరుగుంతుంది! ఏది ఏమయినా మనిషి చనిపోయిన చోట కొన్నాళ్ళవరకు ఆత్మ అనండి-ప్రేతాత్మ అనండి తిరుగుతూంటుంది.

అర్ధాంతరంగా చనిపోయినవారు వారి కాలం దాకా దెయ్యాలుగా వుంటారని ఇదివరకే చెప్పాను. స్మశానాల్లో జనసంచారం లేనిచోట దీపం వెలిగించనిచోట ఇవి చేరుతాయి. అందుకే కాపురం వున్న ఇళ్ళల్లో దీపం రోజూ వెలగాలి, తాళము వేసుకొని నెలకోసారి వచ్చేవారికి ఇల్లు ఇవ్వవద్దని అంటారు.

తాళం వేసి గోడవునులాగా నెలకో, రెండు నెలలకో తలుపు తీసి మరలా తాళం వేస్తే గుడ్లగూబలు, గబ్బిలాలు, సాలిగూళ్ళు ఇలాంటి కోవకు చెందిన ప్రాణులే గాక దెయ్యాలు, భూతాలు, ప్రేతాలు కూడా చేరుతాయి. ఇళ్ళు కొత్తగా కట్టినప్పుడు ఇవన్నీ పరిశీలించాలి.

కింద స్మశానమయి ఎవరి శవమయినా పాతిపెట్టబడి వుంటే, ఆ ఇంట్లో వున్నవారు నానా బాధలు పడతారు. ఆయుష్షు తీరకుండా చచ్చినవారు, కోరికలు తీరకుండా చచ్చినవారు ఈ బాపతు ప్రేతాత్మలన్ని మన చుట్టూ తిరుగుతూనే వుంటాయి. ఏమాత్రం వున్నా, మనుషుల్లో దూరి తాము సుఖపడటానికి ప్రయత్నిస్తాయి. ఇలాంటివాటిని కనిపెట్టడం కష్టం. మాంత్రికులు, క్షుద్రశక్తులు తెలిసినవారు తేలికగా పసికట్టి మచ్చిక చేసుకొని వశం చేసుకుంటారు.

మనుషుల్లాగే వాటికి కోరికలుంటాయి. వాటిని తీర్చి తమ వశం చేసుకోవడం మరొకరిమీదకు తోలడం చేస్తారు. మాంత్రికులు, నిజానికి ఈ ప్రేతాత్మలు ఎక్కడో చింతచెట్లమీద, అడవుల్లో వుంటాయనుకోకూడదు. మన నిత్య జీవితంలో మనచుట్టూరా వుంటాయి.

ఆడపిల్లలను మోహించి సంపర్కం చేసేవి మగవాణ్ని రెచ్చగొట్టి కోర్కె తీర్చుకునే ఆడదెయ్యాలు రకరకాలున్నాయి. ఈ మధ్య స్టౌ ద్వారా దేవతను ప్రసన్నం చేసుకోవడం, ప్రశ్నకు సమాధానం చెప్పించుకోవడం అలవాటు చేశారు.

ఒక స్టవ్‌ను ముందు పెట్టుకొని, చుట్టూ నలుగురు కూర్చుని ఇష్టదేవతా ప్రార్థన చేస్తూ తమ తలలను నలుగురూ స్టవ్‌మీద వుంచుతారు. అప్పుడు స్టవ్ కదులుతుంది. నీ కోరిక తీరతుందా అంటే కదులుతుంది.

మా చిన్నతనంలో అవును కాదు అవును కాదు అని చీటీలు వ్రాసి పడేసి చిన్నపిల్లల్ని అంటుకొమ్మనేవారు. పసిబిడ్డ ఎత్తిన చీటీని బట్టి అవుతుంది లేదని సమ్మేవారు. కాగితంమీద పాస్, ఫెయిల్ అని వ్రాసి కళ్ళు మూసుకొని వేలితో ఆ కాగితంపై ఇటు అటు కదుపుతూ ఎక్కడో ఆపి ఆ చీటీ కళ్ళు తెరచి చూచి పాస్ అంటే పాస్ అయినట్టు ఫెయిల్ అంటే ఫెయిల్ అయినట్టు ఊహించుకొంటారు.

ఈ విధంగా రకరకాల సాధన భవిష్యత్తును గురించి తెలుసుకోడానికి ఏర్పాటు చేసుకొన్నారు. అయితే దేవతలు అనుగ్రహించినా, అనుగ్రహించకపోయినా ప్రేతాత్మలు అనుగ్రహించడం లేదా ఆటపట్టించడం జరుగుతూంటుంది.

కలం చేతితో పట్టుకొని చనిపోయినవారిని తలుచుకొని ఏదో ప్రశ్నవ్రాస్తారు. దానికి సమాధానం ఏమివస్తే అది వారి సమాధానంగా భావిస్తారు. దీన్ని ఆటూ రైటింగ్ అంటారు. చేతిలో కలం పెట్టుకుని తేలికగా కదిలేవిధంగా ఏర్పాటు చేస్తారు. కొన్నాళ్ళు ప్రయత్నిస్తే సాధన దానంతట అదే కదలడం, లేదా ఏదో అనుకొని వ్రాతలు వ్రాయగలగడం జరుగుతుంది.

రోజూ పావుగంట చొప్పున నెలరోజులు సాధనచేస్తూ ఈ ఆటూ రైటింగ్ అలవాటవుతుందని అంటారు. నాకు తెలిసిన పెద్దమనిషి ఒకరు ఆటూ రైటింగ్ వ్రాసి చిత్ర విచిత్రమయిన విషయాలు చెబుతాడు.

"అసలు దేవుడు మరణించాడు – అందరం కలసి ఒక దేవుణ్ని నామకంవుంచి అధిపత్యం వహిస్తున్నట్టు దేవేంద్రుడు చెప్పాడు" అని అంటాడాయన.

"గాంధీ వెళ్ళాక అక్కడ క్యూబా మీటింగులు, సమావేశాలు జరుగుతున్నట్టు సంజయ్‌గాంధీతో మాట్లాడినట్టు" ఆయన చెప్పాడు నిజము దేవుడికెరుక.

ఆటూ రైటింగ్‌మీద బోలెడంత పరిశోధన జరుగుతూంది. కొండరాజులు ఈ ఆటూ రైటింగ్‌లాంటి చిత్ర విచిత్రాలు చాలా చేసి చూపిస్తారు. ఒక కాగితం వ్రాసి ఎగురు అంటే ఎగురుతుంది. గుడ్డను దూరంగా వుంచి నడిచి రమ్మంటే నడిచి వస్తుంది. మన్యము ప్రాంతములో కొండ రాజులు ఇలాంటి గమ్మత్తులు చేయడం నేను చూశాను.

శవాలను పూజించి వాటి ఆత్మలను పట్టుకుని తిరుగుతూ ప్రయోగించి డబ్బు చేసుకునే అలవాటు పూర్వం వుండేది. ఏ యిల్లాలి మీదకో ప్రయోగించి వారిదగ్గర కొంత డబ్బు తీసుకొని తాము తెచ్చిన దెయ్యాన్ని తాము తీసుకు వెళ్ళేవారు. పాములవాళ్ళు ఆఫీసు మధ్యలో పామునువదిలి పామును పడతామని వందా, యాభై తీసుకోవడం ఇప్పటికి బస్తీలలో జరిగేపని.

మనిషికున్న లక్షణాలన్ని ప్రేతాత్మలకు వుంటాయి. శరీరం లేకున్నా అలసట కొంచెం తక్కువగాని అని యితరులకు కనిపించవు. వాటి మాటలు వినిపించవు, మాట్లాడాలంటే ఏ మనిషినో ఆవహించితే తప్ప, ఆ మాట బయటకు వినపడదు. నీతి, నియమం, చట్టం అన్న భయంలేదు గనుక యిష్టారాజ్యంగా ప్రవర్తిస్తాయి.

ఫ్యాక్టరీ స్థాపించిన యాజమాని చనిపోయినప్పుడు కొన్నాళ్ళదాకా ఆ యజమాని ప్రేతాత్మ ఫ్యాక్టరీలో తిరుగుతూనే వుంటుంది.

ఎముకల పొడితో, శవం కాల్చిన బొగ్గుతో, పసుపు కుంకుమతో యంత్రం గీచి పూజించి, బలిగా కోడిని, గొడ్డుని ఇచ్చి ఆ రక్తం చిలుకరిస్తూ ఆహ్వానిస్తే ప్రేతాత్మలు పరుగెత్తుకుంటూ వస్తాయి. అలా యంత్రం గీచి ప్రేతాత్మ ఆవహించినవాడిని కూర్చోబెట్టి

నిమ్మకాయ కోసి రక్తహారతినిచ్చి దెయ్యాలను ఆ మనిషి నుంచి వేరు చేయడానికి ప్రయత్నిస్తారు.

స్మశానంలోనే గాక అక్కడక్కడ యిష్టమయిన సమాధులను, యిళ్ళను అంటిపెట్టుకొని వుంటాయి. పాకిస్తాన్‌లో అమెరికా రాయబారి కార్యాలయంవారు కట్టిన భవనంలో ఒక మాల్వి వుండేవాడు. రోజూ రాత్రి పన్నెండు గంటలయ్యేసరికి ఆ మాల్వి ప్రేతాత్మ చుట్టూ తిరిగేసేది చూచిన ప్రతివారు భయపడి పారిపోయేవారు.

విజయనగరం కోట ముందు ఒక ముస్లింమౌలీ సమాధి వుంది. కోట గుమ్మం ముందు అశుభం అని ఆ సమాధిని తరలించడానికి చాలా సార్లు ప్రయత్నించారు. సమాధిని తవ్వి దూరంగావేసి గోడకట్టించేసిన మరుసటి రోజు ఉదయంకి మొదటవున్న చోటుకి వచ్చేసేది ఆ ఘూరి.

పదిమంది మనుషులు తవ్వి ఎత్తుకుపోయి కట్టిన ఘోరి తిరిగి యధాస్థానానికి ఎలా వచ్చింది. అందరికీ ఆశ్చర్యంగానే వుండేది. చనిపోయిన తల్లిదండ్రి పిల్లల కండదండగా రావడం అనేక సందర్భాలలో వినే వుంటారు. ఇంతమంది డాక్టర్లు శాస్త్రవేత్తలుండగా ఇలాంటివెన్నో నమ్మకాలు వున్నాయంటే సైన్సు ఏమయిందన్న సందేహం కలుగకమానదు.

భూతం ఆవహించి ఆకలి దప్పులు కోరికలు యెక్కువ చేస్తాయి. కళ్ళు చిత్రంగా వుంటాయి. కళ్ళు తిప్పడం, కోరచూపులు చూడ్డం, ఆవలించడం యివన్నీ ప్రేతాత్మ లక్షణాలని చెప్పి వున్నాను.

క్షుద్రశక్తులు ఎక్కువగా ప్రేతాత్మలమీద ఆధారపడి వుంటాయి.

అందుకే స్మశానపూజలు ఎక్కువగా నిర్ణయించారు. దెయ్యాలు, భూతాలు, ప్రేతాత్మలు మనుషుల్లాగే భక్తి కలిగినవి కూడా వుంటాయి. గుళ్ళో గంట ఎవరూ లేకపోయినా మోగడం, కొన్ని తలుపులు తెరుచుకోవడం లాంటివి అప్పుడప్పుడు మనం వింటూనే వుంటాం!

దెయ్యాలకు కొంటెతనం జాస్తి. చేతిలోవి లాక్కొని కిందపడేసి కొంగులాగి యిట్లాంటి చిలిపి చేష్టలు చేస్తాయి. ఏ మాత్రం భయపడినా అవి మనలో ప్రవేశిస్తాయి. చెప్పు చూపించి "పో!" అని మనిషిని కసిరినట్లు కసిరితే పోతాయి.

సూక్ష్మశరీరం గురించి యింతకుముందే తెలుసుకున్నారు. ఇహదాని ప్రయోగంకూడా చాలావరకు మీకు అవగాహన అయ్యేవుంటుంది. ఆజ్ఞా మానసికశక్తి కేంద్రీకరణ మార్గంలో మన సూక్ష్మశరీరం మనం చూడగలుగుతాము. దానిచేత పనిచేయించుకోగలము.

ఈ విధంగా యితరుల సూక్ష్మ శరీరాలపై ప్రయోగం చేయవచ్చును. ఎంత తీవ్రమయిన ఆలోచన కేంద్రీకరణగా వుంటే, అంత తీవ్రమయిన ఆలోచన కేంద్రీకరణగా వుంటే, అంత త్రీవమయిన బలమయిన మానసిక శక్తితరంగాలు విడుదల చేయబడుతాయి. మనం వెళ్ళదలచుకొన్నచోటు, కలుసుకోవలసిన మనిషి దగ్గరకు పోవడానికి సూక్ష్మశరీరముతో ప్రయత్నించాలి.

"వెళ్ళు చూచిరా!" అని చెప్పి పంపాలి. ఎక్కువసేపు సూక్ష్మశరీరాన్ని ఎక్కుడా

వుంచకూడదు ఎందుకంటే అనాథలుగా వున్నవాటికి అండదండ గలవాటిని చూస్తే అసూయా, ద్వేషము.

సూక్ష్మ శరీరం కూడా శక్తివంతమయినది. సందేశాలలో, తగదాలలో, ముఖ్యమయిన విషయాలలో పనిచేయలేక ఆగిపోయినా సూక్ష్మ శరీరం ముందుకు సాగిస్తుంది. ఎలా వచ్చాను నాకే తెలియదు అంటూంటారు కొందరు. సూక్ష్మ శరీరం మన మాట నెగ్గించిందన్నమాట దానికి కారణం మన దృఢ నిశ్చయం.

అట్లాగే ఇతరులతో పోరాడుతున్నప్పుడు మన శక్తి చాలకపోయినా, మనకంటే బలిష్టుడయినా చావుదెబ్బ తీయగలుగుతాము. దానికి కారణము సూక్ష్మ శరీరమే! బద్రీనాథ్, ఋషీకేశ్ మఠన్ తాంత్రిక యోగులు ఎందరో కనిపిస్తారు. వారి ద్వారా సిద్ధి పొందడానికి గురుపదేశం పొందడానికి ప్రయత్నించవచ్చును.

సాధనతో మన సూక్ష్మ శరీరంగాని, ఇతరుల శరీరాన్ని గాని పంపడం అలవాటు చేసుకుంటే ఎన్నో చిత్ర విచిత్రాలు సాధించవచ్చును. మానసిక కేంద్రీకరణ ఒక్కటే మార్గం, ధ్యానసమాధి స్థితికి రావాలి. సమాధి అంటే నిద్రకాదు.

ఓం అక్షరంగాని, పచ్చని ఆకుగాని-ఏదయినా ఒక గుర్తును పెట్టుకొని కేంద్రీకరించడం ద్వారా దాన్ని చూస్తున్నంతసేపు నిద్రావస్థ రాదు. నిద్రావస్థలోకి వెళితే ప్రయోజనం వుండదు. అందుచేత మరలా ప్రయత్నించవచ్చు.

ఇడ, పింగళ, సుషుమనాడులు శక్తివంతం అయ్యేట్టు చూడాలి. ఏ ఇతర అభ్యంతరాలు రానిచోట, శరీరాన్ని పద్ధతిలో పెట్టుకుని సాధన చేయాలి. ఇంతవరకు మాకు ఆరుక్రియలు (సాధనలు) వివరించాను. ఇది సాధన చేసిన తర్వాత చక్రపూజలాంటి వాటిని ఆచరించవచ్చు.

దివ్యదృష్టి

తన సూక్ష్మ శరీరాన్ని తాను చూడగలిగిన స్థితికి చేరిన తర్వాత ఇష్టదేవత లే ఉపాసనాదేవతా ప్రసన్నానికి జపాలు చేయాలి. ఇక్కడ క్షుద్రశక్తి-దేవశక్తి ఏదయినా ఎన్నుకోవచ్చు. తేలికగా క్షుద్రశక్తి వస్తుంది. కనుక చాలామంది ఈ సాధనలకే ఎక్కువ మొగ్గు చూపిస్తారు.

చూడగలిగిన శక్తి వచ్చిన తర్వాత (మూడవ కన్ను అని చెప్పుకోవచ్చు). దూర ప్రాంతాలు, రహస్య స్థానాలు పరిశీలించవచ్చును. సాధకులకు ముందేం జరుగుతుందో గోచరమవుతుంది. ఈ భవిష్య దృష్టి కలగడంవల్లనే రామకృష్ణ, అరవింద, రమణమూర్తి లాంటివారు మారిపోయారు.

రెండురోజులు మడిబట్ట గట్టుకుని ఓం అంటే చాలదు. కళ్ళు మూసుకుని చూడగలగాలి. కళ్ళు తెరచి వుంచికూడా ఎదుటిదృశ్యాన్ని గమనించకుండా వుండగలిగాడు. అదీ సాధన అంటే!

జ్యోతిష్యశాస్త్రం కానివ్వండి మరేదయినా కానివ్వండి. సాధన చేస్తున్నకొద్దీ త్వరత్వరగా గ్రహించగల స్థితికి వస్తారు, జ్యోతిష్యం, కబలా, హస్తసాముద్రికం లాంటి విద్యలు తేలికగా అబ్బుతాయి. మనం బజారులో ఒక వ్యక్తికి ముసుగుపెట్టి, రెండోవ్యక్తి దూరంగా జనందగ్గర నిల్చుని జనంలో ఎవరిచేతనో కాగితంమీద వ్రాయిస్తాడు. వీరు ఏమి వ్రాశారు అంటే ఫలానా వ్రాశారు అంటారు.

వీరు ఏం కోరుకున్నారు? అంటే రెండోపెళ్ళి ఎప్పుడవుతుందని? అని దుప్పటి కప్పుకున్నవాడు అనేస్తాడు. ఈ విధంగా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెపుతాడు. ఏం అన్నాడు చెబుతాడు, ఏమనుకుంటాడు చెబుతాడు. ఏమిటో గమ్మత్తు అని ఆశ్చర్యంగా వుంటుంది. కాని యిది కర్ణపిశాచి విద్య.

స్మశానంలో క్షుద్రదేవతలను సంతృప్తిపరచి జపము ద్వారా వాటిని కూడగట్టుకొంటారు. నక్షత్రం జాతకం ఏమీ అక్కరలేదు. ఈయన ఎవరు? ఏమనుకుంటున్నారు. అని అడిగితే మొత్తం అది వివరంగా చెవిలో చెబుతుంది. ఎముకలు కపాలాలు, వెన్నెముక పూసలు హారంగా వేసుకొని స్మశానంలో జపం చేయాలి.

శవంమీద కూర్చుని జపించితే త్వరగా వస్తుంది. 21 రోజులపాటు పిశాచాలను తృప్తిపరుస్తూ పూజ చేయాలి.

తాంత్రిక శక్తిలో సూచించిన త్రిశూల ప్రాణియైన శక్తి పురుషుని గురివింద గింజల దండ ధరించి పూజించాలి. మంత్రం రావాలని కాక మీ కోరికను మరల మరల జపించాలి. ఇరవై ఒక్క రోజులు పగలంతా జపించి, తన ఆహారము పిండిగా చేసి పిశాచికి పెట్టాలి. వీలున్నంత ఎక్కువకాలం చేయడం మంచిది.

మర్రి, రావి, బదరీ చెట్లక్రింద జపం చేయడం శ్రేష్టం.

1981 మేనెల 7వ తారీఖు యోగ ప్రదర్శన జరిగింది. అందులో వారణాశికి చెందిన ప్రొఫెసర్ లాల్ మేకులు అమర్చిన పడకపై పండుకొన్నాడు. మేకుల మొనలు పైకి వుండే విధంగా అమర్చిన పలక. (అంటే క్రిందివేపు తలలు, మొనలు పైకి వుంటాయి).

అలాగే మేకుల చెప్పులు తొడుక్కుని నడిచారు. (విజయనగరంలో నాగుమళ్ళ పైడిరాజు శ్రీ కోడిరామమూర్తి శిష్యుడిని గురించి వినేవుంటారు. మేకులబల్లపై పడుకుని మీద ఏనుగును ఎక్కించుకొంటారు. చాతీమీద (కింద మేకుల బల్ల) రాయిని పెట్టుకొని పగుల గొట్టించుకొంటారు.

ప్రొఫెసర్ లాల్‌గారు మేకుల బల్లమీద బోర్లా పడుకొని తనమీద యిద్దరు యువకులను కూర్చో పెట్టుకున్నారు.

ఇటుకను పైన పెట్టుకొని విరగొట్టించుకున్నారు. కత్తులతో నిచ్చెన తయారుచేసి, ఆ నిచ్చెనమీద పైకెక్కాడు. కత్తిని నిల్చోబెట్టి మొనమీద తన పొట్టను ఆనించి కాళ్ళు, చేతులు భూమికి తగలకుండా పైకి ఎత్తగలిగారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన అశోకయింద్ర బ్లేడ్లను కరకర నమిలారు. ముక్కులో నాలుగంగుళాల మేకును కొట్టుకున్నారు. శ్రీ కె. ఎస్. శర్మ తన కనురెప్పలతో సగం నీరు నిండిన బకెట్టును ఎత్తగలిగారు. మిస్. సింతారా వెనుకకు వంగి (పాదములు చేతులు ఆధారంగా) మిగతా శరీరం ధనుస్సులా వంచి వంచిన తలను నేలమీదవున్న సూదులను కళ్ళతో ఎత్తిలేచి నిల్చుని చేతిలోకి తీసుకొని చూపించారు.

శ్రీ చాంద్‌పాషా హిందీ సినిమా పాటను వాద్య సంగీతంతో సహా తన గొంతుకతో పాడారు. అంటే వాద్యాలు కూడా గొంతు సర్దుబాటుతో పాటు నాదాన్ని సృష్టించారన్నమాట! నోరు తెరవకుండా పాడటం చాలా గొప్ప విషయం కాదూ!

రవి ఆనంద్ ఎర్రగా కాలిన ఇనుపకడ్డీని చేత్తో పట్టుకోగలిగాడు. మిస్ పూనానాథ్ త్రిశూలాకారంలో వున్న లోహం ముక్కను గొంతుమీద ఉంచుకొని రెండవ చివర నేలమీద పెట్టి నొక్కి వంచారు. యిదంతా యోగసాధనవల్ల సాధ్యమని వారు చెప్పారు.

జూ జూ

ఆఫ్రికాలో అలవాటున్న మాంత్రిక విద్యపేరు జూజూ. భవిష్యత్తును గుర్తించి జూజూ విద్యను ప్రయోగించి సాధిస్తారు. ఫుట్‌బాల్ పోటీలు నైజీరియా, ఘనాకేమరోన్, గినియా, సిరాలియోన్, ఉగండా, ఖైరీలలో జరిగేటప్పుడు ఆటగాళ్ళు గెలవకుండా ప్రయోగిస్తారు.

ఒక ఆటగాడు జూజూ నేర్చుకుంటాడు. అతడి ఆజ్ఞ ప్రకారము బంతి కదులుతుంది. ఎదుటివాడు ఏం చేసినా బంతి అక్కడే పడుతుంది. జూజూ "పోసిల్‌లో పడు" అంటే మెల్లగా తన్నినా, తన్నకపోయినా పడుతుంది. 1974 హలెండ్ పోటీలు, 1977 సాసర్ పోటీలు జూజూ ప్రభావానికి గురి అయినాయి. ప్రముఖ ఆటగాడు అబలూయా గోరేమియాలో నిలబడలేకపోయాడు.

ఒక చచ్చిన పిల్లిని తెచ్చి క్రీడాకారులు ప్రవేశించే గుమ్మానికి తగిలిస్తారు. అది ఎదురిపక్షం ఆటగాళ్ళందరిమీద ప్రభావం వుంటుంది. వారిని ఆడకుండా చేస్తాయి. కెన్యాలో మెలండిన్ అనే మంత్రవిద్య వుంది. ఈ మంత్రం నేర్చుకుంటే లక్షలు సంపాధించవచ్చును. పోటీలలో నిలబడి మెలండిన్ మంత్రాన్ని పఠించి గెలవాలో, ఎవరు ఓడాలో నిర్ణయిస్తారు.

ఈ మంత్రం పఠిస్తే అవతల వాడేం చేస్తున్నాడో తెలియదు. అంతా గందరగోళం అయిపోతుంది. అందుకే ఆఫ్రికాలో పోటీ అంటే భయపడతారు.

వశీకరణ యోగం

సింధూర వర్ణముగల పువ్వుల రసముతోగాని, ఇంగిలీకములోగాని చేయి ముంచి, ఆ చేతులు తడి ఆరకముందే ఏ పురుషుని లేదా స్త్రీని కావలించుకుంటే ఆ పురుషుడు యిరవై నాలుగు గంటలలో వశమవుతాడు. పసుపు, చందనం చల్లగా ఒంటికి పూస్తే పురుషుడు ప్రసన్నడవుతాడు.

ఏ మగవాడిదయినా (లేక కోరుకున్న మగాడిదయినా) చెప్పులు సంగ్రహించి వారం

రోజులు తొడుక్కుంటే ఆ మగవాడు పశుడవుతాడు. మగవాడి పంచె, బనీను, చొక్కా చేతిగుడ్డ సంగ్రహించి ప్రాతఃకాలమే ఎవరూ చూడకుండా నూతి దగ్గరకు కాని, నది దగ్గరకుగాని తీసుకువెళ్ళి చేతులు, కాళ్ళు కడుక్కోవాలి. చేతులు తుడుచుకోకుండా ఆ బట్టమీద ఆరేదాకా వుంచాలి. ఈ విధంగా చేస్తే ఆ మగవాడిని లోబరుచుకోవచ్చును.

ఇష్టమయినవారి ఫోటో తెచ్చుకుని తదేక దీక్షతో చూస్తూ మనసు కేంద్రీకరించి మధ్య మధ్య ముద్దుపెట్టుకోవాలి. రావా.....రా....రా....రా...అంటూ పిలవాలి. ఆ పిలుపు ఆ ఫోటోలోని వ్యక్తికి అందుతుంది. ఇది రాజకుమార్తెలు, కన్నెపిల్లలు, బ్రహ్మచారులు అనుసరించవచ్చు.

చైనా నమ్మకం

481-221 క్రీ.పూ చైనాలో ఇఫాంగ్ భూ రాజు పాలించేవాడు. ఆ రోజులలో కలల ఫలాలు ప్రత్యేకంగా పరిశీలించువారు. ఒక రోజు ఒక దేవతతో సంభోగించినట్టు కలగన్నారు. ఆ మరుసటి రోజు బ్రహ్మాండమయిన వర్షం వచ్చింది. అప్పటినుంచి చైనాలో మేఘం, వర్షం, ప్రేమ చిహ్నాలుగా చెప్పుకుంటారు.

మంచు చుక్కలు పైనపడితే ప్రేమించిన వ్యక్తి కనిపిస్తారని సువాసన వస్తువులు దొంగిలించినట్టు, సంగ్రహించినట్టు కలవస్తే అక్రమసంబంధం కలిగివున్నట్టు లెక్క. తెరలు గాలికి కొట్టుకుపోతూంటే భార్య ప్రవర్తన శంకించ దగ్గదని, అమె పచ్చ తలపాగా కట్టుకున్నట్టువస్తే భార్య వ్యభిచారిణి అని అర్థం.

పువ్వు, వున్నమి కనిపిస్తే అనుకూల దాంపత్యమని నమ్మకము. పెళ్ళిరోజు పిల్లి కనిపిస్తే దాన్ని పట్టుకొని దాని ముక్కు దగ్గర మిరియాలు గాని, సొంఠిగాని (పొడిచేసి) వాసన చూపించాలి. ఆ ఘాటుకు పిల్లి తమ్మితే ఇంట్లోవున్న దెయ్యాలు, భూతాలు, దుష్టగ్రహాలు పారిపోతాయి. గ్రహణం రోజు వెల్లకిలా పడుకోవాలి.

నోరు తెరుచుకొని నిద్రపోవడం చేస్తే, దుష్టశక్తులు నోటి ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. అందుకని నోరు మూసుకుని పండుకోవాలి. ఒకవేళ అలా పండుకొని వున్నప్పుడు మెలకువ వస్తే వెంటనే అరికాలు వేలితో గోక్కుని ఆ ధూళిని నుదుటికి వ్రాయాలి. పసిపిల్లలు భయపడి, ఉలిక్కిపడి లేచినప్పుడు కూడా అరికాలు వ్రాసి నుదుటిమీద ఆ వేలు పెట్టుకోవాలి.

దుష్టజంతువులు కలలోకి వచ్చినా కూడా అరిష్టమే! జాగ్రత్తగా వుండాలి. సర్పము వస్తే సుబ్రహ్మణ్యస్వామిగా పరిగణించాలని మన వాళ్ళంటారు. దైవ ప్రసన్నతకు, దుష్ట స్వభావానికి తేడా తెలుస్తుంది. దాన్నిబట్టి దైవమా, దుష్టజంతువా గమనించాలి.

పాము కలలోకి వచ్చినా చూచినా కూడా మంచిదికాదు. వెంటనే ఇష్టదేవతా నామాన్ని స్మరించాలి. పాము నడిచిన చోట దాటటం, కొంత దూరం అది పాకిన జాడల్లో నడవడం తప్పు.

పాము మంత్రం నేర్చుకున్నవారి సంతానం చాలావరకు చిన్న తనంలోనే పోతారు. పాము మంత్రం మాత్రమే వేయడంవల్ల వచ్చిన చిక్కు అది. మా నాన్నగారు పాము మంత్రం వేసినవాళ్ళు జబ్బులు, ఇబ్బందులు, పిల్లలు చనిపోవడం లాంటివి అనేక ఇబ్బందులు యెదర్కొన్నారు.

ఆ మంత్రము మానేశాక మిగిలిన పిల్లలమే మేము. (మేము తండ్రికి దూరంగా వుండటం మా అమ్మ చనిపోయేముందు యింటికి రావడం జరిగింది.) దీనికి ఉపశమనంగా నాగారాధన కూడా చేయాలి.

చర్మవ్యాధులు మొదలైనవాటికి కూడా మానాన్నగారు మంత్రం వేసేవారు. పాముకరిచిందని ఫోనులో వార్త రాగానే, లేదా ఎవరయినా వార్త తేగానే మా నాన్నగారు (గుంతకలు స్టేషనుమాష్టరు) గుడ్డచించి మంత్రించి వచ్చిన మనిషి చేతికి, లేదా చెట్టుకు కట్టేసేవారు. కాసేపు అయ్యేసరికి పాముకాటు వేయబడిన వ్యక్తి తెప్పరిల్లేవాడు.

సర్ప దోషంవల్ల మగపిల్లలు పుట్టకపోవచ్చు. అందరూ ఆడపిల్లలే పుడతారు. ఒక్కొక్కప్పుడు సంతానమే లేకపోవచ్చు. అందుకే నాగపూజ చేస్తారు. నాగపూజవల్ల చెవిలో నొప్పులు రాకుండా వుంటాయని మనవారి నమ్మకం. కడలిపొంగులు కదలివస్తే అనభయం లేకుండా ఏదోశాపంవల్ల సముద్రం కట్టలు తెంచుకొని తీరాలమీద పడవు.

ఎప్పుడో జరగడమంటే అది ప్రళయంలో భాగంగా అనుకోవాలి. అలాగే కొన్ని శాశ్వతంగా వుంటాయని నమ్మకం. శ్రీకన్యకాపరమేశ్వరి శాపంవల్లనే ఆ కులంలో అందంగా వుండేవారు కరువైనారని అంటారు. అలాగే పాములు మంచంమీదకు చేరవని విశ్వాసం.

అయితే, మంచానికి భూమికి తగులుతూ దుప్పటి కాని, మరేదైనా దారంవుంటే (అదిఎంత చిన్నదయినా) చాలు ఆ శాపం వర్తించదు. పాము మంచంమీదవున్న వారిని కరుస్తుందట! అలా కాకుండా అవసరమయితే పాము తన తోక ఆధారంగా నిలబడి కాటు వేయగలదు.

పాము ఎగరగలదు. కాని ఈ శాపంవల్లనే మంచంమీద పండుకొన్నవారు ధైర్యంగా నిద్రపోతారు.

పాము కరచినవారు నులకమంచంమీద పండుకోకూడదు. మంత్రం మందూ పారదు. సావిత్రి సత్యవంతుడితోపాటు మరణించి దేహత్యాగం చేయకుండా యముని వెంటపడి భర్తప్రాణాలు తప్ప అన్నీ మరొక రకంగా అని తాపత్రయపడిందే కాని ప్రాణాలు ఎందుకు వదలలేదు. అన్న సందేహం కలుగకమానదు.

సావిత్రి కార్యశూరురాలు. కార్యం సాధించడానికి ధైర్యంతో ముందుకు వెళ్ళిందే కాని, ఆత్మత్యాగం చేయలేదు. అలాగే నమ్మకాలతో కాదు పని ఫలితాలను దృష్టిలో పెట్టుకోవాలి.

కొందరు సన్యాసులు, ఆశ్రమవాసులూ భోజనం పెట్టడం వినేవుంటారు. కడుపునిండా భోజనం పెట్టిందని జిల్లెళ్ళమూడి. అమ్మని గురించి చెబుతారు!

మన పూర్వులు మశూచి, మహమారి మొదలైనవి వచ్చినప్పుడు పిలిచి ఉపాహారాలు పెట్టటం పూజించి నైవేద్యం పెట్టి, ఆ ఆహారం ఇతరులకివ్వడం మీకు తెలిసేవుంటుంది.

నైవేద్యం వేరు దిగదుడుపు వేరు. నైవేద్యం ప్రసాదంగా తినవచ్చు. దిగదుడుపు పిండ ప్రదానం లాంటిది. అది తింటే, ఆ తాకిడి తిన్న వాడికి తగలవచ్చును. అది తొక్కిన, చూచినవారికి రావచ్చును. సామాన్యంగా వాటిని నూతిలోనూ, కాలువలోనో పారేయడం మంచిది.

కొందరు నాలుగురోడ్ల కూడలిలో నలుగురూ తిరిగేచోట పడేస్తారు. అభిమంత్రించిన వాటికయితే యితరులకు అంటుకొంటుందిగాని మామూలుగా అయితే ఎవరు వేశారో వాళ్ళ యింటికే తిరిగి అమ్మవారు చేరుతారు.

యిట్లాగే దిగదుడుపులు గాక నైవేద్యాలుగా ప్రాసాదాలుగా యితరుల కడుపునింపి వారి సూక్ష్మశరీరంలో శక్తిని కొంత గ్రహించే ఉపాసనలు కొందరు చేస్తారు. ఏదో విధంగా యింటికి పిలిచి తిండిపెట్టేవారు. కొందరున్నారు.

తినడంవల్ల వశులైవుంటారని కావచ్చు. లేక అది ఒక ఉపాసన కావచ్చును. దుష్టతలంపుతో చేస్తే, అది ఫలించదు.

విగ్రహారాధనలో మంత్రము, తంత్రము కలిసి ఉంటాయి. క్రీస్తు తరువాత 7వ శతాబ్దంలో తాంత్రిక శ్లోకాలుగా అరవంలో దేవరం అని భజనలలో పాడేవారు. 3,9 శతాబ్దాల మధ్య పల్లవుల కాలంలో శక్తి ఆరాధన ఉండేది. వనదుర్గ, కొక్రవాయి, దేవతలను పూజిస్తే విజయం తథ్యమని విశ్వసించేవారు.

సంగం కాలంనుంచి శివపార్వతులను శక్తిదేవతలుగా కొలిచేవారు. అర్ధనారీశ్వరుడు అయిన శివునిలో సగ భాగం శివుడు, సగ భాగం శక్తి ఉంటుంది. ఆ శక్తినే పార్వతి అని పిలుస్తారు. ఉత్తరాదిలో పార్వతిని శక్తి అని పిలుస్తారు. అరవంలో కాన్వార్‌చెల్వీ, వలయోల్,, మళయ్‌మగల్ అనని శక్తిని పిలుస్తారు. అరణ్యంలో అరణ్య దేవతగా కాళీ దేవతని చెబుతారు. అరవంలో కాదుక్కిలర్ అంటారు. యుద్ధంలో భర్తలు దేశాంతరం పోయినపుడు, భార్యలు తమ చేతి చుట్టూ ఎర్రనితాడుగాని, పసుపు తాడుగాని కట్టుకుంటారు. దీనిని కురుటోగళ్ అంటారు. ఇది సంగంకాలం నుంచి అలవాటులో ఉంది.

ఈ విధంగా కట్టుకోవడం వల్ల యుద్ధానికి వెళ్ళిన భర్తలు క్షేమంగా తిరిగివస్తారని ఆనాటి భార్యలు దుర్గా పూజ చేసి కట్టుకునే వారు.

దుర్గాదేవి విజృంభించిన రూపమే కాళి. గుహలలో, కొండలలో రక్షకురాలుగా పూజిస్తారు. శూలి అవి కూడా కాళికాదేవిని కొందరు పిలుస్తారు. జంతుబలి ఇవ్వడం, తమ చేతిని కోసి రక్తం తిలకం దిద్దడం పూజలో ఒక భాగం, క్రీస్తు తర్వాత 1,2

శతాబ్దాలలో తోల్కప్పియం అనే తమిళ తాంత్రిక శక్తి గ్రంథంలో దుర్గాదేవికి పూజచేయడం ద్వారా యుద్ధాలలో పోట్లాటలలో తగాదాలలో విజయం సాధించవచ్చు.

కాళి భుజం మీద దుప్పి బొమ్మ మోస్తూ ఉంటుంది. శిల్పాధికారం అనే అరవ గ్రంథంలో శక్తిని నగరదేవతగా చిత్రించారు. అందుకే తమిళనాడులో మరికొన్ని ప్రాంతాలలో ఊరి బయట కాళికాదేవి గుడి ఉంటుంది. పాము, ఏనుగు చర్మం, పులితల, మూడవకన్ను రాక్షసుడు, మనిషి శరీరంపై నిలబడినట్టు, కూర్చున్నట్టు దేవత ఉంటుంది. సింహము, జింక, శివుడు కాకళికాదేవి శరీరంలో అంతర్భాగం.

మామళ్ళపురంలో, కంచిలో, దుర్గ పైచెప్పిన విధంగా ఉంటుంది. మధరైలో అర్ధనారి రూపంలో ఉంటుంది. దేవీ మహత్మ్యం, మార్కండేయ పురాణం అరవంలో శిల్పాధికారం పురాణ గ్రంథం వెలువడిన కాలంలోనే వెలువడింది. అందులో దుర్గా, లక్ష్మి, సరస్వతి ఉన్నట్టు చెప్పబడింది.

శకటాలు దేవిని ప్రార్థించేటప్పుడు తమ శిరస్సునే ఖండించుకొని దేవికి కానుకగా యిస్తారు. శిరస్సును ఖండించుకొని ఆ రక్తం విగ్రహంపై జల్లితే కోరిక తీరుతుందని కొందరి నమ్మకం.

మనిషి చనిపోయేటప్పుడు ఏమి కోరుకుంటాడో దేవి గురించి ఆలోచిస్తాడో ఆ జన్మ పొందుతాడని భాగవతంలో కూడా చెప్పారు. భరతుడు శ్రీరామునికి రాజ్యం అప్పగించి దైవచింతనలో నిమగ్నమయాడు. సరయూ నది ఒడ్డున కూచుని ఓం ఓం అని స్తుతిస్తున్నాడు. నీళ్ళు తాగడానికి ఒక జింక అక్కడికి వచ్చింది. అదే సమయానికి సింహం అక్కడికి వచ్చింది. సింహగర్జనకు లేడి భయపడి మలమూత్రాదులను విసర్జించింది. భరతుడు జాలిపడి ఆ జింకను దగ్గరకు తీసుకుని రక్షించాడు. చనిపోయేవరకు ఆ జింకను తన దగ్గర పెట్టుకుని ఏ ఆపద లేకుండా చూడడమేకాక చనిపోయేటప్పుడు ఆ జింకను మనసులో తలచుకున్నాడు.

చనిపోయేటప్పుడు జింకను తలచుకోడం వలన జింకగా పుట్టాడు. ఆ జింక అవతారంలో ఎప్పుడూ రామపాదుకలనే అంటి పెట్టుకుని వుండడంవలన ఒక ఉన్నత కుటుంబంలో నలుగురు అన్నదమ్ములలో ఒకడిగా జన్మించాడు. ఒక జన్మ వృత్తాంతం తెలుసుకున్న తరువాత ఆ కుటుంబం నుంచి దూరమై తిరిగి దైవచింతనలో పడ్డాడు. ఈ విధంగా భరతునికి పూర్వ జన్మ జ్ఞానం కలగడం, పునరజన్మ పొందడం జరిగిందది. అందుచేత శకటాలు తమ శిరస్సును బలి యిచ్చేటప్పుడు మనసులో కోరికలు దేవిముందు వెల్లడించి శిరస్సును అర్పించేవారు.

తారకాసురుడుని, మహిషాసురుడుని సంహరించిన వైనాన్ని శివుడు నాట్యరూపంలో ప్రదర్శిస్తూంటే, కాళి సంతోషంతో చూస్తూంటాడట. అందుకే శక్తి ముందు ఈ నృత్యం చేస్తారు. తమిళనాడులో చంపాపతి, కదుకళ్, వింధ్య విలాసిని, చింతాదేవి, అన్న రూపాలలో కూడా వెలిసిందని తమిళనాడులో నమ్ముతారు.

మేరు పర్వతం నుంచి చంపాపతి దిగి వచ్చిందని, మేరు చక్రం ఆమె ధాన్యం చేసేదని అందుకే మేరు చక్రాన్ని పూజిస్తే శక్తిని పూజించినట్టే లెక్క, ఈ విషయం కళింగతుప్పరిణి అనే గ్రంథంలో వివరించబడింది. ఈ గ్రంథం క్రీస్తు తర్వాత 11,12 శతాబ్దం కాలంనాటిది.

శివశక్తి కలయికను ఆరాధించడమే శక్తి సాంప్రదాయం శివశక్తి పూజలో నెమలిని, షసిపిల్లలను, వీరులను, బలియిచ్చేవారట. సప్తమాత పూజరూడా తమిళనాడులో ఉంది. ఏడుగురు తల్లులు వారి వారి వాహనాల మీద వున్నట్టు చిత్రిస్తారు.

బ్రహ్మదేవత హంసమీద, మహేశ్వరి ఎద్దుమీద, కౌమారి నెమలి మీద, ఇంద్రాణి ఏనుగుమీద, వరాహి ఎద్దుమీద, చాముండి పులిమీద ఉంటుంది. దుర్గకి వాసుకి, ఆదిశేషసర్పరాజములు కడియాలుగా ఉంటాయి. చంద్రుడు మొహంమీద, సూర్యుడు తిలకంగా, పక్షములు అమృతంతో నిండి నాట్యం చేస్తున్నట్లుగా దుర్గ ఉంటుంది. దుర్గ శరీరం మీద ఏనుగు చర్మం కప్పుకుని ఉంటుంది.

ఈ ఏనుగు చర్మం శివుడు శక్తికి బహుకరించాడు, శక్తి శివుడు ఆనందంతో నాట్యం చేసి సంభోగిస్తారు. ఆ విధంగా బ్రహ్మ, విష్ణువు, గణేష్, సుబ్రహ్మణ్యస్వాముల జననాన్ని యిస్తుంది. దీనిని పంచ మకరాలుగా నాగ సాంప్రదాయంలో వివరించబడిది. తిరుమంద్రం అనే పుస్తకంలో ఈ వివరణ వుంది.

ఆనందయోగం పుస్తకంలో యోగ వివరణవుంది. పెళ్ళికావలసిన ఆడపిల్లలు ఈ పూజ చెయ్యడం ద్వారా త్వరగా పెళ్ళి జరుగుతుంది. తాంత్రిక శక్తి సాధనలో హిందువులు, బౌద్ధులు, అనేక చిత్ర విచిత్ర శక్తులను సాధించారు. మండలాలు, యంత్రాలు, ముద్రలు, ద్వారా పూజచేసేవారు.

మండలం అంటే ఒక చక్రం. ఈ చక్రం ఇంద్రజాల శక్తికలది. ఆత్మలను, భూతములను, ప్రేతములను పిలవడానికి ఈ పూజ చేస్తారు. ఈ హద్దులనుంచి, పూజచేసేవారి దారినుంచి ఇవి తప్పించుకోలేక పూజ చేసేవారికి బానిసలుగా పడివుంటారు.

యంత్రాలు కోణాలున్న చక్రంలో శక్తి ప్రయోగింపబడి, శక్తివంతం చేయబడుతుంది. ఈ చిత్రంలో దేవి శరీరంలో భాగాన్ని చిత్రీకరించి శక్తివంతం చేస్తుంది.

మూల మంత్రముతో దేనిని పూజించడానికి పద్మములు, ముక్కోణములు, చత్రములు, చదరములు చిత్రించి మంత్రంతో వాటిని శక్తివంతం చేస్తారు. వాటినే యంత్రాలుగా ధరించడం ద్వారా ఫలసిద్ధి కలుగుతుంది. మంత్రాలు, దేవతలకు సంకేత శబ్దాలు ఈ మంత్రాలతో దేవిని పూజించి, మరణాన్ని, చెడుని, రోగాన్ని, ఎదిరించవచ్చు. మంత్రంతో ముద్రను కలిపి పూజించడం ద్వారా శక్తి వస్తుంది.

ముద్రలంటే దేవితో సంకేతములను ప్రదర్శించుట. క్షుద్రశక్తులను భూత ప్రేత పిశాచాలను మచ్చిక చేసుకోడానికి, వెళ్ళగొట్టడానికి ఈ ముద్రలు పనిచేస్తాయి.

1) అంకుశ ముద్ర- మనిషిని ఆకర్షించడానికి పనికి వస్తుంది.

2) జ్ఞానముద్ర - రోగాలు నయం చేయడానికి పనికి వస్తుంది.

3) పల్లవముద్ర - స్నేహితులను విడదీసి విరోధులను చేయడానికి పనికివస్తుంది.

4) వజ్రముద్ర - శత్రునాశనం చేస్తుంది.

న్యాసా అనే మరో పద్ధతి వుంది. ఈ పద్ధతి ప్రకారం ఆరాధ్యదేవతను శరీరంమీద వివిధ భాగాలులోవుంచి వేలితో ముట్టుకుంటారు. దీనిని న్యాసా అంటారు. మూలమంత్రం ఉచ్చరిస్తూ న్యాసా చెయ్యడం ద్వారా క్షుద్రశక్తులను భూత ప్రేత పిశాచాలను వశపరచుకోవచ్చు. ఈ పూజలో కల్లు, సారాయి, భంగు మొదలైనవి వాడతారు. తంత్రలో వీటిని జ్వలినీకల్ప, భైరవీ పద్మావతీ కల్ప అంటారు.

ఏ మనిషి మీద అయినా ఈ విధంగా న్యాసా మూలమంత్రంతో భాధపెట్టవచ్చు, మనసులో కలత, భయము రేపవచ్చు. మనిషికి సంతోషము లేకుండా చేయవచ్చు.

8 వ శతాబ్దంలో జైన్‌మంత్ర పుస్తకంలో సామరతో ఈ పూజవివరణతోబాటు హిప్నటిజం మాయశక్తిని గురించి వివరించబడింది. దీని ద్వారా ఒక మనిషి మనసును విరచి మన యిష్టం వచ్చినట్టు నడిపించవచ్చు. ఈ విపరీత శక్తులు పొడిరూపంలో తయారుచేయవచ్చు. దీనిని జ్వలకల్ప అంటారు. ఈ పొడిని కోణములుగల వలయంలో పెట్టి వశీకరణ క్రియలుచేస్తే స్త్రీ పురుషులు వశీకరణ సాధించవచ్చు.

హిప్నటిజం ద్వారా దుష్టశక్తులును తరిమి వేయడం, శక్తులను తగ్గించడం చేయవచ్చు. జైనుల తాంత్రిక గ్రంధంలో మూలికలు ద్వారా గాయాలను నయంచేయడం రోగాలకు చికిత్సచేయడం, గొడ్రాలుగా చేయడం, గొడ్రాలుకు పిల్లలు పుట్టేటట్టుచేయడం సాధ్యమవుతుంది.

ఆవు పేడ, గోమూత్రము, వెన్న, అరటిపళ్ళు, కలిపి మంత్రోచ్ఛారణ ద్వారా శక్తివంతం చేయవచ్చు, భైరవ పద్మావతీకల్ప గ్రంధంలో శత్రువును నిద్రపోయేటట్లు, మందబుద్ధిగా వుండేటట్లు, చొంగకార్చేటట్టు వ్రాయబడింది. సామర గ్రంధంలో మంత్రవస్త్రం ధరించి ఎవరికీ కనబడకుండా తిరగొచ్చు. మంత్రించిన వస్త్రము లేక దారము శరీరంపైన పెట్టుకుని ఎక్కడికయినా పోతే చూచేవాళ్ళకి మనిషి కనబడకుండా వుండవచ్చు.

ఇది ధరించిన మనిషికి మామూలు కళ్ళతో చూడలేరు. దీనికి యంత్రం కూడా వుంది. నోట్లో పెట్టుకున్నవాడిని యితరులు చూడలేరు.

మూలికలను మంత్రించి పొడిచేసి ప్రయోగించడం ద్వారా స్త్రీలను పురుషులను వశం చేసుకోవచ్చు.

జైనుల తాంత్రిక శక్తి గ్రంథంలో మనిషిని పిచ్చివాడిగా చెయ్యడానికి, స్త్రీలను వెంటపడేట్టు చేసుకోడానికి, సంతృప్తికరంగా రతి చేయడానికి, సంతానవతిగా చెయ్యడానికి, గర్భనిరోధానికి, శత్రుమరణానికి, పొడి తయారుచేయవచ్చు.

జ్వాలనీ కల్ప గ్రంథంలో స్త్రీలను ఆకర్షించడానికి ఈ సాధన వివరించారు. లవంగాలు, పచ్చకర్పూరం, కుంకుమ, ఏలకులు, తెల్లతామర మూలికలు వేళ్ళ, పసుపురంగు చర్మము, ఎర్రపాషాణము, ఒక కన్నెపిల్లచేత తెప్పించి, మంత్రోచ్చారణచేసి నూరి, తిలకంగా నుదుటిమీద పెట్టుకోవాలి. ఈ తిలకం ధరించి యిష్టమైన వారిని చూస్తే వెంటబడతారు. శత్రువులు మిత్రులవుతారు. కోర్టులో గెలుపొందుతారు.

దీనినే కొంత మార్చి విషపదార్ధములను తీసేసి సేవించడం ద్వారా అందగాళ్ళవుతారు. వక్షములు పెద్దవవుతాయి. ఇతరులకిస్తే వశంవుతారు.

సంభోగ సమయంలో వీర్యమును ఎక్కువ సేపు స్కలనము కాకుండా వుంచవచ్చు. అట్లాగే త్వరగా స్త్రీకి సంతృప్తి కలిగే విధంగా చేయవచ్చు. పెళ్ళయిన వారు, పెళ్ళి కానివారు తాంత్రిక శక్తులను సాధించి వాటి ద్వారా అనుకూలమైన మనుషులను పొందవచ్చు. ఆ విషయాలు జైన గ్రంథంలో వ్రాయబడింది.

ఉత్తర సాధిక అనే పేరుతో స్త్రీలకు ఈ ప్రయోగం చేయవచ్చు. కాని ప్రయోగం చేసిన వాడు ఆ స్త్రీలను పొందకూడదు. ఆ విధంగా చేస్తే ఆయనకు శక్తి వుండదు. యితరులచేత చేయిస్తే వారికి ఫలితం పొందేటట్టు చేయడమేకాని సాధనకు తనకు ఫలితాన్ని ఆశించకూడదు.

భోగ్యశక్తి పేరుతో ఒకసాధన వుంది. ఈ సాధన సమయంలో ప్రయోగం చేసేవాడు స్త్రీని సంభోగించంచ్చు. ఆ వీర్యముతో తయారైన తిలకము వశుడవుతాడు. స్త్రీ వశీకరణ కూడా ఇలాంటిదే. ఈ సాధన సమయంలో మధ్యము, మాంసము, నైవేద్యం తింటారు. తీర్థంకరులు దైవశక్తిని ప్రదర్శిస్తారు. ఈ ఇంద్రజాలమహేంద్రజాలమును జైనుల ద్వారా తాంత్రిక శక్తి పేరుతో ప్రచారమయింది.

సూఫిజింలో, హిందువులతాంత్రిక సాధన, మంత్రశక్తులు వాడుకున్నారు. ముస్లిములు, హిందువుల మంత్ర తంత్రశక్తులను వాడుకున్నారు. దేవుడికి జీవితం అంకితంచేయడం అనే హిందు సిద్ధాంతాన్ని కూడా ముస్లిములు నమ్ముతారు.

ఖలీపా హరోన్ రషీద్ ఒక హిందువుతాంత్రికుణ్ణినపుండైన ఒక వ్యక్తిని తిరిగి పొందడానికి, చికిత్సచేయమని పంపించాడు. ఈశక్తిని సంస్కృత మంత్రముల ద్వారా పొందవచ్చని ముస్లిమ్ పాలకులు ప్రయత్నించారు. జహంగీర్, షాజహాన్, ఔరంగజేబు కాలంలో సంస్కృత భాషలో వున్న పుస్తకాలను, ఉర్దులో అనువాదం చేయించుకున్నారు. 1683లో భగవద్గీతకు, ఉర్దులో మీరత్ అల్ హకీక అనేపేరుతో రహమాన్ చిష్టీ అనే ఉ

ర్థా పండితుడు వ్రాశాడు. 1683లో ఈ పుస్తకం వెలువడింది. దారాషికో, షాజహాన్ పెద్దకొడుకు ఉపషత్‌ను దైప శక్తి శబ్దంగా ఉర్దులో అనువదించాడు.

ఈ విధంగా ఈ మంత్రతంత్ర శక్తులను మొదట చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్, పాహియాన్‌లు చైనాలో ప్రచారముచేశారు ఈ యాత్రికులు భారతదేశం నుంచి అతిశక్తివంతమైన మంత్రతంత్ర పుస్తకాలను చైనాకు చేరవేశారు.

సంస్కృత భాషనుంచి జర్మనీ చైనా భాషలలోకి అనువదించారు. ఈనాడు స్వాములు, సాధువులు, గురువులు, సూఫీలు, తాంత్రిక శక్తి ఎంతో కొంతనేర్చుకొని వారే ఈ శక్తులవల్ల వాక్‌శుద్ధి భవిష్యత్తు చెప్పుట ముఖంచూసి చెప్పుట, అన్నమాట కార్యరూపం దాల్చడం జరుగుతుంది.

తాంత్రిక శక్తి తరువాత ఆనందయోగం పుస్తకంలో వివరించబడింది. కుండలి యోగలో యోగవిద్యను గురించి వివరించబడింది. మోహినీ శక్తి, వశీకరణం, క్షుద్రశక్తి పుస్తకాలలో క్షుద్రశక్తి సాధన వివరించబడింది.

గ్రహించండి! సాధించండి!

తెలివి సంపాదించాలంటే ముందు తెలివి తక్కువ తనాన్ని గ్రహించాలి. ఎందుకంటే మనకు తెలిసింది తప్పు ఇతరులునమ్మింది మూఢవిశ్వాసమని తమ తెలివి తక్కువ తనాన్ని సమర్థించుకోడానికి హేళన చేస్తారు. తెలివి సంపాదించడమంటే దివ్యత్వం సంపాదించడం. నమ్మకంలేనిదే ప్రయత్నం వుండదు. మూర్ఖుడు, అవివేకి, విమర్శనములు; హేళనతో అల్లరిచేసి తమ తెలివి తక్కువతనాన్ని ప్రదర్శిస్తారు.

తెలివి గలవాడికి అవగాహన ముఖ్యం, అవివేకికి అనుమానం ముఖ్యం. తెలివి గలవాడు నమ్ముతాడు, గ్రహిస్తాడు. మూర్ఖుడు అనుమానిస్తాడు. తెలివి గలవాడు నమ్రతగా ప్రతి మాటను శ్రద్ధగా విని పరిశీలిస్తాడు. మూర్ఖుడు మాటకు అడ్డువస్తాడు. తనకు ఎట్లాగో సందేహం, ఆత్మవిశ్వాసం లేకుండా వుంటుంది. యితరులకు లేకుండా చేస్తాడు. వాళ్ళకు నమస్కారం పెట్టి పాఠకులు దేవుని మీద నమ్మకం ఆత్మ విశ్వాసం శాస్త్రపరిజ్ఞానం పెంచుకోండి.

డాక్టర్లు యిచ్చే మందులు అన్ని జబ్బులకు మందులు యివ్వలేరు. యిచ్చినా పనిచెయ్యవు. ప్రతి జబ్బు శారీరక స్థితి బట్టి వచ్చినవి కావు. మానసికస్థితిని బట్టి జబ్బువస్తే ఆలోచనలు బట్టి బాధవుంటుంది. బాధని తగ్గించడం వేరు, రోగాన్ని నయం చేయడం వేరు, నమ్మకాన్ని బట్టి జబ్బు హెచ్చు తగ్గులాంటాయి. ముఖ్యంగా గ్రహించవలసిన ధర్మ సూక్ష్మం ఒకటుంది.

ప్రతిమనిషి గత జన్మలో తాను చేసిన మంచి చెడ్డా పాప పుణ్యములు అనుసరించి ఈ జన్మ వుంటుంది.

మల మూత్రములకు దగ్గిరగా తల్లి కడుపులో రొచ్చు వాసనల మధ్య ప్రతి మనిషి ఈ భూమ్మీదపడేవరకు వుంటాడు. భూమ్మీదపడిన తర్వాత భూతలలోవున్న గాలి వెలుతురు వాతావరణం ఆ బిడ్డపై ప్రభావము కలిగి వుంటుంది.

నాలుగేళ్ళవరకు తన అభిప్రాయం మాటలలో చెప్పలేక తన బాధ ఏడుపు, సైగ, అపార్థములతో తనకు కావలసినప్పుడు పొందలేక పక్కనున్న తల్లిమీద దగ్గరున్నవారి మీద ఆధారపడతారు. ఐదేళ్ళనుంచి 20 యేళ్ళవరకు ఈ ప్రపంచ పరిస్థితి తెలుసుకోడానికి పరిశీలన చేస్తారు. యీ కాలములో కూడా అవసరాలకు తల్లిదండ్రులమీద ఆధారపడవలసిందే.

అందరికీ తల్లిదండ్రులు తెలివైనవారు దొరకరు. శిష్యుడి పురోభివృద్ధి ఆశించే గురువు ఉండడు. గురుసాక్షాత్ పరబ్రహ్మగా వుండాలి. విద్య గ్రహించడానికి కుతూహలంగా వుండాలి. నమ్రత వుండాలి. ఈ కాలపు విద్యావిధానంలో అవి లోపించడంవల్ల విద్య, విజ్ఞానము కరువై పొట్టకూటికి కూడా ప్రాధేయపడడం కూలి చేసుకోవడం కేవలం తాను బ్రతకడం, తన సుఖం చూడడం మనిషి అలవాటు పడుతున్నారు. ఇది దారుణమయిన స్థితి.

శక్తివంచన లేకుండా ప్రతి మనిషి చేయాలి. ఆ కృషి ఫలితం ఆ మనిషి అనుభవిస్తాడు. కొంతకాలం తర్వాత ఆ మనిషి మరణించి మరో శరీరంలోకి పోవడం జరుగుతుంది. చావు పుట్టుక మధ్యకాలం మనిషి తీవ్రకృషిచేసి తాను సంతోషించి ఇతరులను సంతోషపెట్టాలి.

మనిషికి ఈ ప్రపంచాన్నిచ్చి బుద్ధి, ఆలోచనాశక్తి యిచ్చారు. కాని మనిషి సుఖించలేకపోయాడు. చుట్టూ గిరిగీచుకున్నాడు. ఉన్నది తినక తన సోదరులను తిననీయక అఘోరించాడు.

చెట్లు, చీమలు, పక్షులు, మృగాలు వీటికి అయిదు చైతన్యవంతమైన శక్తులు ఏర్పాటు చేశాడు దేవుడు. ఇవి శబ్దం వినగలదు. వాసనచూడగలదు. గుర్తించగలదు. నడవగలదు. కాని మనిషికి విచక్షణాజ్ఞానంకూడా భగవంతుడిచ్చాడు. దానిని ఉపయోగించి మంచిచేసిన సందర్భాలు తక్కువ డబ్బు సంపాదించాలన్న ప్రకృతిగల వాడికి అందరూ వ్యతిరేకంగా కనుపిస్తారు.

దరిద్రుడికి అందరూ మోసంచేసి ధనవంతులయినట్టు కనిపిస్తారు. జ్ఞానం సంపాదించాలనుకున్నవాడికి అందరూ అనుకూలంగా వున్నట్టు అనిపిస్తుంది. ఈనాడు మంచిదే అనిపించినది కొన్నాళ్ళ తర్వాత చెడ్డదనిపించవచ్చు. మంచీ చెడ్డా విచక్షణా జ్ఞానం కలిగినా వాడికి పోకడ పదిమందికి ఉపయోగకరంగానే వుంటుంది.

ఒక మనిషి ఇలా అన్నాడు, “నీ బడిపంతులుకు లాభం. నీవు తెలుసుకున్న విషయాలు

నీకు లాభం. కాని ఆచరణలో పెడుతున్న తెలివి అందరికీ లాభం. మనిషిగా తెలివిని పదిమందికి పంచిపెట్టు. మనిషి గొప్పతనం అదే. దీని తర్వాత పుస్తకంలో సాధన రహస్యాలు ఆనందయోగంలో వివరించబడింది.

శ్లో॥ తస్యా మధ్యాన్తరాశే శివపద మమలవ శాశ్వతం యోగిగమ్యం

నిత్యానందాభిధానం సకలసుఖమయం శుద్ధబోధ స్వరూపమ్,

కేచి ద్బ్రహ్మాభిధానం పద మితి సుధియో వైష్ణవం తల్లపన్తి

కేచి ద్ధంసాఖ్య మేత త్కిమపి సుకృతినో మోక్షమాత్మ ప్రబోధమ్,

తా॥ నిర్మాణ శక్తి యొక్క మధ్యనున్న శూన్యమందు నిర్మలము, శాశ్వతము, యోగులకు జ్ఞానమాత్రగమ్యము నగు శివ పదమున్నదని తత్త్వజ్ఞులు చెప్పుదురు. అది నిత్యానందమను పేరుగలది. శుద్ధమయిన జ్ఞానమే స్వరూపముగా గలది. ఆ పదమును కొందరు విద్వాంసులు బ్రహ్మ పదమునుగాను, కొందరు బుద్ధిమంతులు వైష్ణవపదమునుగాను, మరి కొందరు హంసమను పేరుగల మోక్ష స్వరూపమునుగాను, కొందరు అనిర్వచనీయమైన ఆత్మసాక్షాత్కార స్థానమునుగాను చెప్పుదురు.

శ్లో॥ యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తిసంయమీ,

మస్యాం జాగ్రతి భూతాని పా నిశా పశ్యతో మునేః

ఏకమును, పరిపూర్ణము, జ్యోతిర్మయమును, నిర్గుణమును, సర్వ వ్యాపకమునునైన చిచ్ఛక్తి సృష్టి పరిణామమునందు ఖండమును, పరిమితమును, జ్యోతిర్విహీనమును, సుగుణమును, కూటస్థమును నగుచు పదాత్మకమున కసంత్కలనను గలుగజేయుచున్నది అఖండమైన శక్తి సవావరణములందు నిక్షేపావరణ కల్పితములైన ఖండరూపములను గనుపడుచున్నది. చరాచరాత్మక ప్రపంచం అవ్యక్తము, పురుషుడు, చంద్రుడు, సూర్యుడు, ఆకాశము, వాయువు, తేజస్సు, జలము, పృథివ్యాది నవారణంలందు భాసిల్లుచున్నది. శ్రీవిద్య నవావరణములందును సూక్ష్మాతి సూక్ష్మమైన పరాశక్తి స్థూల స్వరూపములందు పరిణామము నొందుచున్న విధమును స్ఫుటము చేయుచున్నది. శ్రీచక్ర మీ భావమును రేఖా బీజాక్షర రూపమునకు వ్యక్తము చేయుచున్నది. అవ్యక్తమైన శక్తికి నాదమాదిమ వ్యక్త స్వరూపము, బ్రహ్మాండమయమైన నాదశక్తి రేఖాబీజాక్షరరూపములను పిండాండములందు గోచర మగుచున్న విధమును శాస్త్రములు విచక్షన చేయుచున్నవి. ఆకాశ తత్త్వమునంద నపరిమితముగ నున్న నాదశక్తి పృధ్వీతత్త్వమునందు పరిమిత మగుచున్నది. పరిమితమైన శక్తి ఆత్మసాక్షాత్కరమును దుర్లభం చేయుచున్నది. పరిమితమయిన శక్తి నపరిమితము చేసి సర్వాత్మత్వమును పరిస్ఫుటము చేయుట సకల యోగులకును పరమార్ధం. సకలసాధనములను నీ పరమార్ధమునకు వినియోగపడుచున్నవి శక్తి సృష్టి పరిణామమునందు క్షేత్రధర్మముల కనురూపముగ పరిమితవికాసములను

బొందుచున్నది. ఆకాశతత్త్వమునం దనంతకాంతులను కలిగియున్న పరాశక్తి సహస్రారమునందు సహస్ర రేఖాకాంతులను, పృథ్వీతత్త్వమునందు పరిమితములైన రేఖాకాంతులను కలిగి పరిమితమైన శక్తిని గలిగియున్నది. పరిమితమైన శక్తిని స్వతసిద్ధముగను ప్రక్షిప్తంగ నున్నయపరిమితమైన శక్తినిగ పరిణమింపజేయుట సకలయోగ సాధనములకును ప్రయోజనము. ఊర్ధ్వముఖములై వికసితములైన శక్తులు సృష్టి పరిణామమునం దధోముఖములై ముకుళితములగుచున్న విధమును కుండలినీశక్తి విశదం చేయుచున్నది. అధో ముఖములును ముకుళితములును నైన శక్తి కమలస్థానం బూర్ధ్వముఖములను వికసితములును నగునపు దనంతమైన శక్తికి సర్వవ్యాపకత్వం గలిగి సకలాభీష్టములును సిద్ధించుచున్నవి. పృథివ్యస్తేజో వాయ్వాకాశ తన్మాత్ర లంతర్లయమును బొందునపు డఖండమైన కుండలినీ శక్తి ఆకాశతత్త్వస్థానమైన సహస్రారంనందువలె పృథ్వీతత్త్వ స్థానమైన మూలాధారస్థానంనందు సమముగను ప్రజ్వలనమును గలిగియుండి, పృథ్వీబీజమైన లంకార మాకాశబీజమైన ఓంకారంనందు లయమును బొందును. హృదయమైన జీవాత్మ విషయేంద్రియపరమైన అధోగమనమును విడిచి ఆత్మజ్ఞానపరమైన ఊర్ధ్వగమనము చేయుచున్నది. సూక్ష్మమైన ఆకాశతన్మాత్ర సర్వగతమై ఇతర భూతములను లయం చేయగల విధం కూటాన్నృతములైన స్థూలభూత తన్మాత్రలు సర్వగతమైన ఆకాశ తన్మాత్రను లయం చేయజాలవు. నాదస్వరూపమయిన ఓక్కారం సప్తకమలసంస్థితమయిన చిచ్ఛక్తిని విశ్వవ్యాప్తమైన చిచ్ఛక్తిని నేకశ్రుతి యందు వేళగించే ఆత్మజ్ఞానమును సమకూర్చుచున్నది. సకలమంత్రములకును, తంత్రములకును, శాస్త్రములకును, యోగములకును మూలమైన ఓంకార కుండలినీ యోగసిద్ధికి సాధన భూతముగ నున్నది.

శ్లో. యదా భూతస్పధగ్భావ మేకస్థ మనుపశ్యతి,

తత ఏవచ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా.

పృథగ్భావమున బాహ్యాభ్యంతరములందు వ్యాప్తమైయున్న పరాశక్తిని నేకరూపమునఁ గనుఁగొనినపుడు బ్రహ్మసంపద ప్రాప్తమగుచున్నది. సకలయోగములకును పరమార్ధ మాత్మజ్ఞానం. ఆత్మజ్ఞానమునకు సకలజనులకును ప్రత్యేకయోగములు సాధనములుగ నున్ననుసకలజనులకును సులభసాధ్యమైన రాజయోగం సమాదరణీయముంగ నున్నది. సమస్త విజ్ఞానమునందును నఖండ పాండిత్యానుభవములను గలిగిన శ్రీశంకరాచార్యు లపరోక్షానుభూత యందు తెలిపిన ఆత్మజ్ఞానానుభవభావము ప్రాజ్ఞులకు సమాదరణీయం.

ఒక కాలం నందు వ్యాస, శంకరాదుల యాదరణమును బడిసిన యోగం వర్తమాన కాలమునం దపార్ధములకును, దుర్ణయములకును పాలైనది. దీనంతు లీ యోగ రహస్యములను, గుణదోషములను వర్తమాన పరిస్థితుల కనురూపముగ పరిశీలించి నిర్ణయించుట విజ్ఞాన సంరక్షణ వ్యాసములకు ప్రయోజనకరము.